# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
మంగళవారం
13-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 133
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యేష్ఠ మాసం, మంగళవారం, తిథి : దశమి ఉ.09.29 వరకు, నక్షత్రం: రేవతి , మ : 01.32 వరకు, వర్జ్యం: ఉ.09.39-11.15 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.21-09.13 వరకు, రాహుకాలం: మ.03.31-05.09 వరకు


సభ పెడితే ప్రళయ గర్జనలాగా వచ్చారు



# ధరణిపై దళారీ మాటలు

గట్టు ఎత్తిపోతలతో గద్వాల బంగారు తునక

ధరణితోనే రైతుబంధు జమ అవుతోంది

ఆర్టీసీను తన్నుకుపోతే ఇక్కడే ఉద్యమించా

నాటికీ నేటికీ తేడాను ప్రజలు గమనించాలి

ఒకప్పుడు కరువుతో వలసలు పోయిన పాలమూరు జిల్లా..

ఇప్పుడు పచ్చటి పంటలతో కళకళలాడుతున్నది

గద్వాల సభలో సీఎం కేసీఆర్

**జోగులాంబ గద్వాల, జూన్ 12 (మనం న్యూస్):** రైతుల సమస్యలు పరిష్కరిస్తూ.. వారికి రైతుబంధును సకాలంలో అందచేస్తున్న ధరణిని రద్దు చేయాలని కొందరు దళారీ మాటలు మాట్లాడుతున్నారని సిఎం కేసీఆర్ మండిపడ్డారు. ధరణిని ఉంచుదామా తీసేద్దామా అంటూ గద్వాల సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఇలాంటి వారి మాటలను నమ్మవద్దన్నారు. ధరణిని బంగాళాఖాతంలో విసిరేయాలన్న వారికి గట్టిగా బుద్ది చెప్పాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో నూతన కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం మరియు బీఆర్ఎస్ పార్టీ ఆఫీసును ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన జోగులాంబ గద్వాల జిల్లా ప్రగతి నివేదన సభలో పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. గద్వాల జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్రావతరణ ..మిగతా 2లో



## ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి

ప్రధాని మోడీ హైలెవల్ మీటింగ్..

బిపర్జోయ్ తుఫాన్‌ను ఎదుర్కొనే దానిపై సమీక్ష

2

## బైక్‌టాక్సీ సంస్థలకు సుప్రీం షాక్

సర్వీసుల అనుమతిని రద్దు చేసిన సుప్రీం

నాన్ ట్రాన్స్‌పోర్ట్ టాక్సీలను నడపరాదంటూ ఆదేశాలు జారీ




వివరాలు.. 2లో



## చైనా ఇది తగునా..

భారత్ విషయంలో మరో చెత్త నిర్ణయం!



## బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదు

పెద్ద పెద్ద హామీలివ్వడం, వాటిని గాలికి వదిలేయడం పరిపాటైంది

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

నర్మదా పూజలో పాల్గొన్న ప్రియాంకా వాద్రా

2



## మోగిన బడిగంటలు

ముగిసిన వేసవి సెలవులు

తెరుచుకున్న స్కూళ్లు

2

**మంచిమాట**

మనం జరిగిపోయిన దాన్ని వెనక్కి వెళ్లి మార్చలేకపోవొచ్చు కానీ జరగబోయేదాన్ని కచ్చితంగా మార్చవచ్చు.

**శుభోదయం**

## ఉత్సాహంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

### రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ 2కే రన్



హైదరాబాద్, జూన్ 12 (మనం న్యూస్): తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పుర‌స్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ 2కే రన్‌ను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉత్సాహంగా రన్ కొనసాగింది. పోలీస్ వాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రన్‌లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ..మిగతా 2లో

## 15 నుంచి 17 వరకు జి20 సమావేశాలు

హైదరాబాద్ వేదికగా జి-20 అగ్రికల్చర్ సమావేశం..

జి20 దేశాల వ్యవసాయ మంత్రుల రాక: కిషన్ రెడ్డి



హైదరాబాద్, జూన్ 12 (మనం న్యూస్): భారత్‌లో జరుగుతున్న జీ20 సమావేశాలకు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 15 నుంచి 17 వరకు హైదరాబాద్ వేదికగా జీ20 దేశాల వ్యవసాయ శాఖ మంత్రులు పాల్గొంటారని అన్నారు. హైటెక్స్‌లో ఈ సమావేశాలు జరుగుతాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఆహార భద్రత, పౌష్టికాహారం ..మిగతా 2లో



## ధరణి ముసుగులో దళారీ పనులు

కిషన్ రెడ్డి స్వగ్రామంలో భూదాన్ భూములు మాయం

వేయికోట్ల విలువైన భూములకు రెక్కలు

మరోమారు ధరణిపై రేవంత్ విమర్శలు

హైదరాబాద్, జూన్ 12 (మనం న్యూస్): ధరణి ముసుగులో తండ్రీ కొడుకులు భారీ భూస్కాములకు పాల్పడుతున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మరోమారు ఘాటు విమర్శించారు. ధరణిని రద్దు చేయాలంటే రద్దు వద్దని అంటున్నారని అన్నారు. స్వయంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్వగ్రామంలోనే వేయికోట్ల విలువైన భూదన్ భూములు కెటిఆర్ అనుచరుల పేరున రిజిస్టర్ అయ్యాయని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్‌లో భారీ భూస్కామ్ జరిగిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. భూస్కామ్‌లో ..మిగతా 2లో

## కాంగ్రెస్ హయాంలో..

## చేసింది తక్కువ చేతివాటం ఎక్కువ



ప్రజా సంగ్రామ యాత్రతో తెలంగాణలో మార్పు

మోడీ పాలనలో అన్ని వర్గాల్లో సంతోషం

బండి సంజయ్ కృషితోనే జాతీయ రహదారి

తెలంగాణలో కుటుంబ పాలన

మోడీ పథకాలు లబ్ది పొందినోళ్లు సెల్ఫీ వీడియోలు పెట్టాలి

మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యుడు ప్రకాశ్ కేశవ్ జవదేకర్

**765 డిఎల్ జాతీయ రహదారికి రూ.578 కోట్లు**

వివరాలు.. 11లో



## కేంద్రం కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చింది

వందల కోట్ల నిధులతో నగరాన్ని అభివృద్ధి చేస్తోంది

కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జవదేకర్

కరీంనగర్ బ్యూరో, జూన్ 12 (మనం న్యూస్): కరీంనగర్ నగర చరిత్రలో జరగని అభివృద్ధి పనులు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ హయాంలో జరుగుతున్నాయని, మోడీ ప్రభుత్వం కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ హోదా కల్పించడంతో వందల కోట్ల నిధులతో నగరంలో విస్తృత అభివృద్ధి పనులు చేపడుతోందని కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు ప్రకాష్ జవదేకర్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్, ..మిగతా 2లో

## ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి

న్యూఢిల్లీ, జూన్ 12 : తూర్పు మధ్య అరేబియా సముద్రంలో బిపర్జోయ్ తుఫాను తీవ్ర తుఫానుగా మారింది. గంటకు ఐదు కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా కదులుతున్న ఈ తుఫాను గుజరాత్‌లోని పోర్ బందర్‌కు నైరుతి దిశగా 340 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. జూన్ 15న కచ్ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఈ క్రమంలో తుఫాన్ ఎదుర్కొనేందుకు ప్రభుత్వ సన్నద్ధతను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తుఫాను పరిస్థితి, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రధానికి వివరించారు. ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం సురక్షితంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ప్రధాని ఆదేశించారు. విద్యుత్, టెలికమ్యూనికేషన్స్, ఆరోగ్యం, తాగునీరు వంటి అన్ని అత్యవసర సేవల నిర్వహణ ఉండేలా చూడాలని కోరారు. ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ప్రధాన మంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ పీకే మిశ్రా, కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబా, ఎర్త్ సైన్సెస్ సెక్రటరీ ఎం రవిచంద్రన్, నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సభ్య కార్యదర్శి కమల్ కిషోర్, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) డైరెక్టర్ జనరల్ హాజరయ్యారు. తుఫాను తీవ్రత పెరిగితే ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజా భద్రతకు భరోసా కల్పించాలని ప్రధాని మోడీ ఆదేశించారు. తుఫాను దృష్ట్యా అధికారులు సముద్ర తీరాల జిల్లాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అంతేకాకుండా గుజరాత్ దక్షిణ, ఉత్తర తీరాల్లో చేపల వేట కార్యకలాపాలను నిలిపివేశారు.

ఇప్పటివరకు 1,300 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తీరప్రాంత ద్వారకా అధికారులు తెలిపారు. సౌరాష్ట్ర-కచ్ ప్రాంతాల్లో సముద్రానికి దగ్గరగా ఉన్న ప్రాంతాల నుంచి ప్రజలను తరలించేందుకు స్థానిక యంత్రాంగం కృషి చేస్తుండటంతో కచ్ జిల్లాలోని తీర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. మత్స్యకారులు ఈ నెల 15 వరకు సముద్రంలో వేటకు వెళ్లొద్దని తీరప్రాంతాల్లో హెచ్చరికలు పంపారు. మరోవైపు సముద్రంలో ఉన్న మత్స్యకారులు తీరానికి తిరిగి రావాలని సూచించారు. ఆన్షోర్, ఆఫ్షోర్ కార్యకలాపాలను క్రమబద్ధీకరించాలనీ, కచ్, దేవభూమి ద్వారకా, పోరుబందరు, జామ్ నగర్, రాజ్ కోట్, జునాగఢ్, మోర్బి జిల్లాలతో సహా సౌరాష్ట్ర, కచ్ తీర ప్రాంతాల నుండి తరలింపును సమీకరించాలని కేంద్రం గుజరాత్ ప్రభుత్వాన్ని కోరింది.

## చైనా ఇది తగునా..

బీజింగ్: డ్రాగన్ దేశం చైనా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. చైనాలో ఉన్న ఏకైక భారతీయ జర్నలిస్టు తమ దేశం నుంచి వెళ్లిపోవాలని తాజాగా చైనా ఆదేశాలు జారీ చేసింది. దీని కోసం ఈ నెల చివరి వరకు గడువు ఇచ్చినట్లు సమాచారం. దీంతో చైనాలో ఇప్పటివరకు ఉన్న ఒకే ఒక్క భారత మీడియా ప్రతినిధి కూడా అక్కడ నుంచి రావాల్సి ఉంటుంది. వివరాల ప్రకారం.. ప్రస్తుతం పీటీఐ రిపోర్టర్ ఒకరు చైనాలో ఉన్నారు. అయితే, భారత జర్నలిస్టుల వీసా రెన్యూవల్ చేసేందుకు చైనా ప్రభుత్వం నిరాకరించింది. చైనాలో ఈ ఏడాది మొదటివరకు పలు భారత మీడియా సంస్థల నుంచి నలుగురు జర్నలిస్టులు విధులు నిర్వహించారు. హిందుస్థాన్ టైమ్స్కు చెందిన ఓ రిపోర్టర్ గత ఆదివారమే చైనా వదిలి వచ్చేశారు. దూరదర్శన్, ద హిందూకు చెందిన రిపోర్టర్లను ఏప్రిల్లోనే పంపించేశారు. ఇక, మిగిలిన పీటీఐ రిపోర్టర్ను కూడా చైనా ఇంటికి పంపించనుంది. కాగా, దీనిపై ఇరుదేశాల విదేశాంగ శాఖల నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటన రాలేదు. మరోవైపు.. విదేశీ మీడియా ప్రతినిధులకు సంబంధించి చైనా కండిషన్స్ పెడుతోంది. అయితే, జర్నలిస్టుల వీసాకు సంబంధించి భారత ప్రభుత్వం గత నెలలో ఓ ప్రకటన చేసింది. భారత్లో పనిచేసే చైనా జర్నలిస్టులకు ఎటువంటి ఆటంకాలు లేనప్పటికీ.. చైనాలో భారత జర్నలిస్టులకు మాత్రం ఇలాంటి వెసులుబాటు లేదని పేర్కొంది. ఇక, లడాఖ్, సిక్కిం వద్ద జరిగిన ఘర్షణలతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. సరిహద్దు విషయంలో కొంతకాలంగా ప్రతిష్టంభన కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జర్నలిస్టులకు వీసా రెన్యువల్ చేయలేదని వాదనలు వినిపిస్తున్నాయి.

## బైక్‌టాక్సీ సంస్థలకు సుప్రీం షాక్

న్యూఢిల్లీ, జూన్ 12 (మనం న్యూస్): బైక్‌టాక్సీ సంస్థలకు సుప్రీంకోర్టు సోమవారం భారీ షాక్ ఇచ్చింది. ఢిల్లీలో బైక్ టాక్సీ సర్వీసులను అనుమతిస్తూ హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ఆదేశాలను అత్యున్నత న్యాయస్థానం రద్దు చేసింది. ఢిల్లీ ప్రభుత్వం కొత్త పాలసీని రూపొందించేంత వరకూ ఢిల్లీలో టూవీలర్ నాన్ ట్రాన్స్‌పోర్ట్ టాక్సీలను నడపరాదంటూ ఆదేశాలు జారీ చేసింది. జూన్ 30వ తేదీ నాటికి బైక్‌టాక్సీల అనుమతిపై నూతన విధానాన్ని తీసుకువస్తామని ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు విన్నవించింది. దీంతో అప్పటి వరకూ ఢిల్లీలో టాక్సీ సేవలకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్టయింది. ఢిల్లీ ప్రభుత్వం గత ఫిబ్రవరిలో రైడ్ షేరింగ్ సంస్థల బైక్ టాక్సీ సర్వేసులపై నిషేధం విధించింది. వాణిజ్య అవసరాల కోసం ద్విచక్ర వాహనాలను ఉపయోగించడం మోటారు వాహనాల చట్టం1988ని ఉల్లంఘించడలీజీనంటూ నోటీసులు ఇచ్చింది. దీనిపై రాపిడో, ఉబర్ ఇండియా సిస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టును అశ్రయించాయి. ఢిల్లీ ప్రభుత్వ ఇచ్చిన షోకాజ్ నోటీసును రాపిడో సవాలు చేస్తూ, ఇది ప్రాథమిక, రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని పేర్కొంది. దీనిపై హైకోర్టు మే 16న ఆదేశాలు జారీ చేసింది. బైక్‌టాక్సీల అనుమతిపై ఫైనల్ పాలసీని నోట్గి చేసేంత వరకూ ఎలాంటి ప్రతీకార చర్యలు తీసుకోరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఆదేశాన్ని ఆప్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై జస్టిస్ అనురుద్ధ బోస్, జస్టిస్ రాజేష్ బిందాల్‌తో కూడిన సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ సోమవారం విచారణ జరిపి, ఢిల్లీ ప్రభుత్వం కొత్త పాలసీని రూపొందించేంత వరకూ ఢిల్లీలో బైక్ టాక్సీలను నడపకూడదంటూ ఆదేశాలు జారీ చేసింది.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం: జీవన్ రెడ్డి

కరీంనగర్, జూన్ 12 (మనం న్యూస్) :పెన్ గంగ లేకపోతే కాళేశ్వరం లేదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. తుమ్మడి హట్టి వద్ద నిర్మాణం చేస్తే.. మేడిగడ్డ అన్నారం అవసరం లేకుండేనని పేర్కొన్నారు. కాళేశ్వరం కమీషన్లకే పనికి వచ్చిందని విమర్శించారు. పోతిరెడ్డి పాడు నీటిని ఆంధ్ర నేతలు తరలిస్తే.. కేసీఆర్ ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. జగన్‌తో కుమ్మక్కు అయ్యావా కేసీఆర్ అని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు నీటి తరలింపు కేసీఆర్ వైఫల్యమేనన్నారు. దశాబ్ది ఉత్సవాలకు ఎవరూ రావడం లేదని విందులు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు.

# ధరణిపై దళారీ మాటలు



(మొదటిపేజీ తరువాయి)

దశాబ్ది శుభాకాంక్షలు తెలిపారు సీఎం కేసీఆర్. తెలంగాణ ఉద్యమం నాటి పరిస్థితులు గుర్తు చేసుకుంటే ఒకనాడు చాలా కష్టాల్లో మునిగిపోయి పాలమూరు జిల్లా గంజి కేంద్రాలకు నిలయంగా ఉండేదన్నారు. మనకున్న ఆర్డీఎస్ కాల్వను మనకు కాకుండా జేసి గద్దల్లా తన్నుకుపోతే ఉద్యమంలో మొట్టమొదటి పాదయాత్ర చేపట్టింది నేనే. జోగులాంబ తల్లికి దండం పెట్టి గద్వాల వరకు పాదయాత్ర చేపట్టాను అని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక చోట్ల అలంపూర్, గద్వాల్, నడిగడ్డలో పర్యటించాను అని కేసీఆర్ గుర్తు చేశారు. నాడు హృదయవిదరాక దృశ్యాలు కనబడ్డాయి. కన్నీళ్లు పెట్టుకున్నాం. ఇక్కడ సభ పెడితే ప్రళయ గర్జనలాగా వచ్చారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత పరిపాలన సంస్కరణలు చేసుకున్నాం. సంస్కరణల్లో భాగంగా గద్వాల జిల్లా ఏర్పడింది. రాజభవనాలను తలపించే కలెక్టరేట్, పోలీసు భవనాలు ప్రారంభించుకున్నాం. జిల్లా ప్రజలు బాగుండాలని జోగులాంబ గద్వాల జిల్లా అని ఈ జిల్లాకు పేరు పెట్టుకున్నామని కేసీఆర్ తెలిపారు. నెట్టెంపాడు, బీమా ద్వారా సాగునీరు అందుతుందని కేసీఆర్ తెలిపారు. గట్టు పునాదిరాయి వేసుకున్నాం. ఆ పనులు కూడా త్వరలోనే పూర్తవుతాయన్నారు. ప్రజల సంక్షేమానికి పుట్టిన నుంచి చనిపోయే వరకు ప్రతి ఒక్కరికి సహాయం అందేలా ఆదుకుంటున్నాం. గురుకుల పాఠశాలలల్లో గిరిజన, దళిత, బీసీ బిడ్డలు బ్రహ్మాండంగా చదువుకుంటున్నారు. అన్నింటిని కూడా జూనియర్ కాలేజీలుగా మార్చుకున్నాం. పిల్లలు మంచిగా చదవుకుంటున్నారు అని కేసీఆర్ తెలిపారు. ఈ ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి మంత్రులుగా ఉన్న ఇద్దరికి ఇద్దరు కూడా తెలంగాణ ఉద్యమకారులే అని కేసీఆర్ తెలిపారు. నిరంజన్ రెడ్డి ఫీల్ మీద, శ్రీనివాస్ గౌడ్ టీజీవో అధ్యక్షుడిగా ఉంటూ ఉద్యోగాన్ని లెక్క చేయకుండా ఉద్యమం చేశారు. లక్ష్మా రెడ్డి కూడా ఉద్యమంలో పని చేశారు. పాత పాలమూరు జిల్లా ఐదు జిల్లాలుగా మారింది. ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయి. కల్వకుర్తి ఎత్తిపోతల, నెట్టెంపాడు, కోయిల్సాగర్, బీమా అన్నింటిని పూర్తి చేసుకుని 15 నుంచి 24 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చుకుంటున్నాం. ఉచిత కరెంట్ ఇస్తున్నాం, రైతు బంధు ఇస్తున్నాం అని కేసీఆర్ వివరించారు. కేసీఆర్ కన్నా దొడ్డుగా, ఎత్తుగా ఉన్నోళ్లు ఈ జిల్లా నుంచి మంత్రులు అయ్యారని కేసీఆర్ తెలిపారు. వారి కాలంలో ఏం జరిగిందంటే ఏం లేదు. గద్వాలలో ఉన్నవారు ప్రాజెక్టులు పూర్తి చేయించలేదు. భయంకరమైన బాధ.. 14 రోజులకు ఒకనాడు మహబూబ్నగర్లో నీళ్లు దొరికేవి. ఇవాళ మిషన్ భగీరథ ద్వారా నీళ్లు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, అమ్మ ఒడి వంటి కార్యక్రమాలు చేసుకున్నాం. గతంలో బతుకు లేక మనం వలసపోయాం. ఇవాళ కర్నూల్, రాయిచూర్ నుంచి మన వద్దకు వలస వస్తున్నారు. పాలమూరు జిల్లాలో అభివృద్ధి వేగంగా జరుగుతోంది. తెలంగాణ ఏర్పడితే కరెంట్ రాదు అని మాట్లాడారు. తుంగభద్ర బ్రిడ్జి దాటితే 24 గంటల కరెంట్ లేదు. ఆ విధంగా చాలా బ్రహ్మాండమైన పనులు చేసుకున్నాం అని కేసీఆర్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాపై ముఖ్యమంత్రి కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. జిల్లాలోని గ్రామ పంచాయతీలకు, మండల కేంద్రాలకు, మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. గద్వాల జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం అయిజ రోడ్డులో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. గద్వాల జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు.. 12 మండలాలు.. నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాయని కేసీఆర్ తెలిపారు. ఇది వరకు ఇక్కడకు రాలేదు.. తొలిసారి వచ్చిన కాబట్టి..



ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి రూ. 10 లక్షల చొప్పున ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేస్తున్నాం. దాంతో బాగా చేసుకోవాలని కోరుతున్నాను. మండల కేంద్రాలను అభివృద్ధి చేయడానికి ప్రతి మండల కేంద్రానికి రూ.15 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నాను. గద్వాల మున్సిపాలిటీ చాలా పెద్ద మున్సిపాలిటీ. గద్వాల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.50 కోట్లు, మిగిలిన మూడు మున్సిపాలిటీలకు రూ.25 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నాను. ఈ నిధులతో మున్సిపాలిటీలు బాగుపడాలి. అద్భుతమైన పనులు జరగాలి. ఇంకా మనం ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. వాటన్నింటిని మనం సాధించుకుందాం. గట్టు ఎత్తిపోతల పథకాన్ని, అలంపూర్లో ఆర్డీఎస్కు కొనసాగింపుగా ఉన్న మల్లమ్మ కుంట పథకాన్ని వీలైనంత తొందరలో పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను. బాగుపడ్డామని చెప్పి రిలాక్స్ అయిపోతే మనం దెబ్బతినే ప్రమాదం ఉందని కేసీఆర్ అన్నారు. వరి ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్‌ను అధిగమించి మనం నంబర్ వన్ స్థానంలో ఉన్నాం. ఈ రకంగా బ్రహ్మాండంగా చేసుకుంటున్నాం. గద్వాలకు మెడికల్ కాలేజీ రాబోతుంది. పాత పాలమూరు జిల్లాకు ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయి. సంపద పెరుగుతుంది కాబట్టి.. ఇది సాధ్యమైంది. పట్టు వీడకుండా ఇదే పట్టుదలతో ముందుకు పోతే అనేక విజయాలు సాధిస్తాం. ఐటీ రంగంలో కూడా ముందు వరుసలో ఉన్నం. పరిశ్రమలు, పెట్టుబడులు దండిగా వస్తున్నాయని కేసీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీనివాసగౌడ్,నిరంజన్ రెడ్డి, మహ్మూద్ అలీ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## కేంద్రం కరీంనగర్‌కు స్మార్ట్ సిటీహోదా ఇచ్చింది

(మొదటిపేజీ తరువాయి)

వికాస్ తీర్థ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్మార్ట్ సిటీ పనుల కింద కరీంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అన్ని రంగాల వికాసానికి తొమ్మిదేళ్లలో అనేక బాటలు వేసిందన్నారు. ముఖ్యంగా వికాస్ తీర్థ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను పరిశీలన చేయడం జరిగిందన్నారు. స్మార్ట్ సిటీ పనులతో కరీంనగర్ అభివృద్ధి, వికాసానికి మోడీ ప్రభుత్వం కొత్త బాటలు వేసిందన్నారు. కార్యక్రమానంతరం ఆయన, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్‌తో కలిసి కోహెడ మండలం సముద్రాలకు వెళ్లారు. వికాస్ తీర్థ్ కార్యక్రమంలో భాగంగా 578 కోట్లతో జరుగుతున్న ఎల్కతుర్తి, సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తొమ్మిదేళ్లలో రహదారులను అభివృద్ధి చేస్తున్న ఘనత మోడీ ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. నేషనల్ హైవేస్, రెండు వరుసల రహదారులు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా గతంలో ఎప్పుడూ లేనివిధంగా రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. రహదారులు అభివృద్ధికి మార్గాలుగా నిలుస్తాయనే సంకల్పంతో మోడీ ప్రభుత్వం ఆదిశగా కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే నేడు సిద్దిపేట ఎల్కతుర్తి పనులు జరుగుతున్నాయన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ రహదారి విషయాన్ని ఎంపీ బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి, నిర్మాణ పనులు చేయించడం, ఇక్కడి ప్రాంత వికాసానికి దోహదం చేస్తుందన్నారు. అనంతరం చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని భారతీయ జనతా పార్టీ మోర్చాల సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి వివిధ మోర్చ లు మూల స్తంభాలాంటివన్నారు. పార్టీ మోర్చా బాధ్యులందరూ 9 ఏళ్ల మోడీ ప్రభుత్వ విజయాలు, కీర్తిని, ప్రగతిని దేశానికి చేసిన మంచిని ప్రతి ఒక్కరి దృష్టికి తీసుకవెళ్లడానికి నిరంతరం కృషి చేయాలన్నారు.. మోర్చలు సంఘటితశక్తిగా తయారు కావాలని, రాబోయే రోజుల్లో మోర్చాల శక్తి చాటి చెప్పాలని, పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మోగిన బడిగంటలు

హైదరాబాద్, జూన్ 12 (మనం న్యూస్): బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు సోమవారం తెరుచుకొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరంలో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు. వాటిని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణకు సమర్పించి ఆమోదం తీసుకున్నారు. నిరుడు 18 తరగతుల్లో ఆంగ్ల మాధ్యమ బోధనను ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. ఈసారి దాన్ని 9వ తరగతికి విస్తరించనున్నది.

## రాగల రెండు రోజుల్లో వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

హైదరాబాద్, జూన్ 12 (మనం న్యూ స్): తెలంగాణలో రాగల రెండు రోజుల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మ ల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 3040 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశాలున్నాయని పేర్కొంది. మిగతా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. లాగే కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని హెచ్చరించింది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల ఉరుములు, మెరుపులు, గంటకు 3040 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఈ మేరకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## ఉత్సాహంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని నెలకెస్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి మహమూద్ అలీ 2కే రన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, క్రీడాకారులు నిఖత్ జరీన్, ఈషా సింగ్, గాయకులు మంగ్లీ, రామ్ మిర్యాల, సినీ నటి శ్రీలీల పాల్గొన్నారు. నాలుగు వేలకుపైగా రన్నర్లు ఈ రన్‌లో పార్టిసిపేట్ చేశారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రన్‌ను ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి మంత్రి జగదీశ్ రెడ్డి ప్రారంభించారు. మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలో మంత్రి మల్లా రెడ్డి, ఎంపీ సంతోష్ కుమార్ తెలంగాణ రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కలెక్టర్ అమయ్ కుమార్, రాచకొండ సీపీ చౌహాన్ పాల్గొన్నారు. ఇక వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రన్‌ను మంత్రి నిరంజన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లాలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జగిత్యాల జిల్లా ధర్మపురిలో మంత్రి కొప్పుల ఈశ్వర్, నల్లగొండ పట్టణంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నిర్మల్ జిల్లా కేంద్రంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, కామారెడ్డిలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి ఖిల్లాపై తిరంగా యాత్ర నిర్వహించారు. కోట వద్ద జాతీయ జెండా ఎగురవేశారు.

## గ్రూప్3, గ్రూప్4 పరీక్షలపై స్టేకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్, జూన్ 12 (మనం న్యూస్): టీఎస్‌పీఎస్సీ నిర్వహించే గ్రూప్3, గ్రూప్4 పరీక్షలపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. ప్రభుత్వ ఉద్యోగాల నియామక పక్రియ నిలిపివేయలేమని కోర్టు స్పష్టం చేసింది. గ్రూప్3, గ్రూప్4లో టైపిస్ట్ కమ్ అసిస్టెంట్ పోస్టులను తొలగించారని పిటిషన్‌లో పిటిషనర్ పేర్కొన్నారు. జీవో 55, 136 కొట్టివేయాలన్న పిటిషన్లపై చీఫ్ జస్టిస్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి, టీఎస్‌పీఎస్సీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 13కు వాయిదా వేసింది కోర్టు. గ్రూప్ 3, 4లో టైపిస్ట్ కమ్ అసిస్టెంట్ పోస్టులు తొలగించారని హైకోర్టులో 101 మంది పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో వాదనలు కొనసాగాయి. ఇరువార్గాల వాదనలు విన్న న్యాయస్థానం ఉద్యోగ నియామక పక్రియను నిలిపివేయలేమని స్పష్టం చేసింది. అలాగే ప్రభుత్వం, టీఎస్‌పీఎస్సీ కి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ జులై 13కి వాయిదా పడింది.

## బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదు

భోపాల్, జూన్ 12 (మనం న్యూస్): కర్ణాటక ఎన్నికల్లో సాధించిన విజయంతో ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టుంది. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా సోమవారంనాడు మధ్యప్రదేశ్‌లో పర్యటించి గ్వారీఘాట్ వద్ద నర్మదా పూజలో పాల్గొన్నారు. ప్రియాంక వెంట కాంగ్రెస్ నేత, మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్, పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి జేపీ అగర్వాల్, రాజ్యసభ ఎంపీ వివేక్ తన్ఖా ఉన్నారు. మధ్యప్రదేశ్ జీవనాడిగా భావించే నర్మదా నదికి పూజలు చేసిన అనంతరం జబల్‌పూర్ నుంచి పార్టీ ప్రచారాన్ని ప్రియాంక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి మహిళకు రూ.1,500 నెలవారీ సాయం అందిస్తామని, గ్యాస్ సిలెండర్ ధరను రూ.1000 నుంచి రూ.500కు తగ్గిస్తామని, రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల బకాయిలను రద్దు చేస్తామని, 1000 యూనిట్ల వరకూ విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని, 200 యూనిట్ల లోపు వినియోగిస్తే సగానికి ఛార్జీలు తగ్గిస్తామని ప్రియాంక హామీ ఇచ్చారు. మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం గత మూడేళ్లలో కేవలం 21 ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని, 18 ఏళ్లుగా బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదని, పెద్ద పెద్ద హామీలివ్వడం, వాటిని గాలికి వదిలేయడం పరిపాటైందని అన్నారు. డబుల్ ఇంజన్, ట్రిపుల్ ఇంజన్ ప్రభుత్వాలను తాను చాలా చూశానని, అలాంటి వారికి హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని ప్రియాంక అన్నారు. మహాకేళేశ్వర్ ఆలయంలో సప్తర్షుల విగ్రహాలు కుప్పకూలడంపై మాట్లాడుతూ, దేవుళ్లను కూడా బీజేపీ లూటీ చేయడం మానడం లేదన్నారు. బీజేపీ లూటీకి మహాకాళ్ కూడా మినహాయింపు కాదన్నారు.

## ధరణి ముసుగులో దళారీ పనులు

(మొదటిపేజీ తరువాయి)

బిఆర్ఎస్ నేతలు, పార్టీ ఫిరాయించిన నేతలున్నారని ఆరోపిం చారు. భూదాన్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయన్నారు. రంగారెడ్డి జిల్లా నేతలతో కలిసి తిమ్మాపూర్ భూములను కేటీఆర్ దోచుకుంటున్నారని రేవంత్ ఆరోపించారు. తన గ్రామంలోని భూములు అన్యాక్రాంతమవుతుంటే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎందు కు మాట్లాడట్లేదని ఆయన ప్రశ్నించారు. తిమ్మాపూర్ భూదాన్ భూములపై దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కు ధరణి బంగారు గుడ్డుపెట్టే బాతులా మారిందన్నారు. 30శాతం కమీషన్ ఇస్తేనే కలెక్టర్లు ధరణి సమస్యలు పరిష్కరిస్తున్నారని చెప్పారు. కలెక్టర్లను కేటీఆర్ కీలు బొమ్మలుగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి రద్దు చేసి ప్రజలకు ఇబ్బందుల్లేని పాలసీ తెస్తామంటే కేసీఆర్‌కు ఎందుకంత ఏడుపు అని ప్రశ్నించారు. ధరణి విషయంలో కేసీఆరే పెద్ద దళారీ అన్నారు. దళారీ వ్యవస్థను రద్దు చేస్తామంటూ కేసీఆర్, కెటిఆర్‌లు పెద్ద దళారీ అవతారం ఎత్తారని అన్నారు.

## 15 నుంచి 17 వరకు జి20 సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

కోసం సుస్థిర వ్యవసాయం, వాతావరణం మార్పు తట్టుకునేలా పంటలు పండించడంపై చర్చిస్తారు. ఆహారం కోసం ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడంపై కూడా చర్చిస్తారు. టూరిజం చివరి సమావేశాలు జూన్ 19, 20, 21, 22 తేదీల్లో గోవాలో జరుగుతాయి. గోవా రోడ్ మ్యాప్ పేరుతో డ్రాఫ్ట్‌ను జీ20 మంత్రుల సమావేశంలో తీర్మానంపై చర్చించి నిర్ణయం తీసుకుంటాం. సాంస్కృతిక శాఖ ఫైనల్ మీటింగ్‌లు వారణాసిలో జరుగుతాయి. ప్రగతి మైదాన్‌లో సెప్టెంబర్ 9, 10వ తేదీల్లో 18వ జీ20 చివరి సమావేశాలు జరుగుతాయని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## దివ్యాంగుల సంక్షేమానికి పెన్షన్ పెంచడం హర్షనీయం

- దివ్యాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు నర్సాగౌడ్



మిరుదొడ్డి, జూన్ 12, మనం న్యూస్‌: దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం హర్షించదగ్గ విషయమని దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షులు నర్సాగౌడ్ అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో వికలాంగులతో రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు రూ. 4,016 పెన్షన్ ప్రకటించడం చాలా సంతోషకరమన్నారు. వికలాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రూ. 3 వేల ఉన్న పెన్షన్‌ను మరో రూ.1000 పెంచి వికలాంగుల గుండెల్లో సీఎం కేసీఆర్ తండ్రిగా నిలబడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వికలాంగులు రాజేశ్వర్, రాజు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం



సిద్దిపేట, జూన్ 12, మనం న్యూస్‌: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం అన్నారు. సోమవారం రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటీ రైతు ఉపాధ్యక్షులతో కలిసి నంగునూరు మండలంలోని గట్లమల్యాల పెద్ద చెరువులో మత్స్యకారుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన మత్స్యకార్మికులకు వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. మండలంలో నీటి విస్తీర్ణం పెరగడంతో 18 సవత్సరాలు నిండిన ప్రతి మత్స్యకార్మికునికి సభ్యత్వం కల్పించాలనే ఉద్దేశ్యంతో వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కర్ణకంటి రేణుక వేణుగోపాల్, గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్, మత్స్యశాఖ సిబ్బంది గ్రామశాఖ మత్స్య శాఖ అధ్యక్షులు ద్యాగల శ్రీనివాస్, అశోక్, ప్రవీణ కిష్టయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



నంగునూరు, జూన్ 12, మనం న్యూస్‌: ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని ఎంఈఓ దేశిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన నంగునూరులో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బుక్స్‌తోపాటు మధ్యాహ్న బోజనం అందింస్తుందన్నారు. కావున ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మనీష్‌కుమార్, ఉపాధ్యాయులు శనిగరం కనకయ్య, సిఆర్‌పి పెంటయ్య, మోహన్‌బాబు, అశోక్, రేణుకతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ ఢీకొని వ్యక్తి మృతి



తిరుమలగిరి జూన్ 12 మనం న్యూస్‌: స్కూల్ బస్ డీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణ కేంద్రంలో సోమవారం చోటు చేసు కుంది. పోలీసులు, ప్రత్యేక సాక్షుల కథనం ప్రకారం..... పట్టణానికి చెందిన ఎండి యాకూబ్(55) తెలంగాణ చౌరస్తా నుండి బైక్ పై పాత గ్రామంలో ఉన్న తన నివాసానికి వస్తున్న క్రమంలో వినాయకుని గుడి సమీపంలో స్కూల్ బస్ ఒక్కసారిగా బైక్‌ను డీ కొనటంతో యాకూబ్ ఎగిరి డివైడర్ పై పడటంతో తలకు బలమైన గాయం తగలటంతో అక్కడిక్కడే మృతిచెందాడు. ఈ సంఘటనకు సంబం . దించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## భవననిర్మాణ కార్మికులకు ఉచిత ఆరోగ్యపరీక్షలు



గరిడేపల్లి,జూన్12, మనంన్యూస్‌: భవననిర్మాణ రంగంలో పనిచే స్తున్న కార్మికు లకు కార్మిక సంక్షేమ మండలి ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఉచిత హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఎస్‌సీ హెల్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. అర్హులైన కార్మికు లందరూ గుర్తింపు కార్డు పొంది ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని తె లిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్‌కేర్ జిల్లా కోర్డినేటర్ రమావత్ శ్రావన్‌కుమార్, నజీర్కన్, పంచాయితీ కార్యదర్శి రేణుక, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# రన్ కాదు.. పదేండ్లు సాధించిన ప్రగతి పరుగు

- అభివృద్ధిలో ''హుస్నాబాద్'' అగ్రస్థానం
- పోలీసుల ఆధ్వర్యంలో 3 కె రన్
- జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్





హుస్నాబాద్,జూన్ 12, మనం న్యూస్‌: గతంలో అనేక రన్స్ నిర్వహించాం కానీ ఇదీ మాత్రం రన్ కాదు తెలంగాణ పదేండ్లలో సాధించిన తెలంగాణ ప్రగతి పరుగు అని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నుండి 3 కె రన్‌ను నిర్వహించారు. ఈ రన్‌ను హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ పోలీస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్‌లో గతంలో కూడా పరుగు పందాలు నిర్వహించడం జరిగిందన్నారు. కానీ ఇవాళ నిర్వహించింది మాత్రం ప్రగతి పరుగు అన్నారు. హుస్నాబాద్‌లో ప్రగతి అభివృద్ధి పరుగులు పెడుతుందని ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు నుండి అనభేరి చౌరస్తా వరకు, మళ్లీ వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు 3 కె రన్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరుగు పందేంలో ఎవరైనా నెంబర్.1 అని తెలియజేసే విధంగా పరుగు సాగిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక రంగాల్లో తెలంగాణ నెం.1గా నిలిచిందని ఆయన కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షిగా తెలంగాణ ఆత్మగౌరవ పతాక పరిపాలన సౌదం ప్రతీకగా అమరవీరుల స్థూపం వెలుగగా సాగే ఈ పరుగు నలుదిక్కులు పిక్కటిల్లేలా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల రన్‌ను కొనసాగిందన్నారు. ఈ పరుగులో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వొడితల ఇంద్రనీల్ సైతం పాల్గొని యువతన ఉత్సాహపరిచాడు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీశ్, హుస్నాబాద్ సి.ఐ.ఎర్రల కిరణ్, హుస్నాబాద్ ఎస్.ఐ.తోట మహేశ్, హుస్నాబాద్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిని, కౌన్సిలర్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, తదితరులున్నారు.

# ప్రజాహితమే మా అభిమతం

- విజయవంతమైన నియోజకవర్గస్థాయి వాలీబాల్ టోర్నమెంట్
- ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్‌రెడ్డి





మిరుదొడ్డి, జూన్ 12, మనం న్యూస్‌: ప్రజాహితమే మా అభిమతమని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు ఆదివారం రాత్రి మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకుల్లోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకే నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రజాహిత ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆయా గ్రామాల్లో కుట్టుశిక్షణ కేంద్రాలు, దుబ్బాక నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ, మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం కార్యక్రమాలతోపాటు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మిరుదొడ్డి మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకునేలా యువకులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. క్రీ డల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిపోయిన వారు కుంగిపోకూడద న్నారు. నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో వడియారంగ్రామానికి మొదటి బహుమతి రూ. 14 వేలు , మిరుదొడ్డికి రెండవ బహుమతి రూ. 10 వేలు, ఇబ్రహీంపూర్ గ్రామానికి మూడవ బహుమతి, రూ. 5 వేలు, కాన్గల్ గ్రామానికి నాల్గవ బహుమతి రూ. 2500లతోపాటు బహుమతుఉ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు, ఎంపిటిసిలు, లక్ష్మి మల్లయ్య, నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, తెరాస జిల్లా నాయకులు లింగం , మంజీర యూత్ క్లబ్ ప్రెసిడెంట్ తోట వెంకట్‌రెడ్డి, మండల తెరాస నాయకులు , ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వర్కర్లను వెంటనే నియమించాలి

- టిపియుఎస్ రాష్ట్ర కార్యదర్శి పబ్బతి శ్రీనాకర్‌రెడ్డి



తొగుట, జూన్ 12, మనం న్యూస్‌: రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా మౌలిక వసతులు కల్పిస్తున్న ప్రభుత్వం పాఠశాలలకు ఒక వర్కర్‌ను గానీ, స్వీపర్‌నుగానీ నియ మించకపోవడం శోచనీయమని టిపియుఎస్ రాష్ట్ర కార్యద ర్శి పబ్బతి శ్రీనాక ర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ కరోనాకు ముందు స్కావెంజర్ అనే పేరుతో అనేక పాఠశాలలకు ఒక వర్కర్‌ను నియమించారని, కరోనా సమయంలో తొలగించినా నేటి వరకు ఇంకా నియమించలేదని, దీంతో పాఠశాల ల నిర్వహణ ప్రధానోపా . ద్యాయులకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలతో పాఠశాలను, తరగతి గదులను శుభ్రం చేయించకూడదన్న నిబంధన ఉందని, పని చేస్తే ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ఇటీవల గ్రామ పంచాయతీలకు ఈ పనిని అప్పగించినప్పటికీ ఎన్నిసార్లు పిలిచినా వారు రావడం లేదన్నారు. చిన్న పిల్లలకు వారి వ్యక్తిగత పనులు సైతం సరిగా చేసుకోరాదని, వారి సమస్యలను తీర్చడానికైనా సిబ్బంది లేరన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగానైనా ప్రభుత్వం ఆలోచించాలని, ఓ వైపు విద్యార్థుల తల్లిదండ్రులు మరుగుదొడ్లు శుభ్రం చేసే వారు లేరని, తాము పిల్లలను ఇక్కడికి ఎలా పంపించాలని నిలదీస్తున్నారన్నారు. కావున అధికారులు వెంటనే చర్యలు తీసుకొని పాఠశాలలకు వర్కర్లను నియమించాలని కోరారు.

## బిసీలకు రూ.10 లక్షలు ఇవ్వాలి



తిరుమలగిరి జూన్ 12 మనం న్యూస్‌: రాష్ట్ర ప్రభుత్వం 14 కుల వృత్తుల బీసీలకు రూ. 10లక్షలను సంక్షేమానికి అందించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీసీలలో 14 కులాలే కాకుండా 134 కులాలకు సంబంధించి అందరికి సంక్షేమం వర్తింప జేయాలని డిమాం డ్ చేశారు. అదేవిధంగా జూన్ 20 ధరఖాస్తు చివరి తేదిని జూలై పదివరకు పెంచాలన్నారు. రాష్ట్ర సాధన కోసం అనేక రకాల ఉద్యమాలు, పోరాటాలు, ఆత్మబలిధానాలు, త్యాగాలు చేసినది బడుగుబలహీన వర్గాలేనని, అలాంటి బీసీలను ఒక లక్ష రూపాయాలు బిక్షగాళ్లకు ఇచ్చినట్లు ఇవ్వటమేంటని ప్రశ్నించారు. బీసీ కార్పోరేషన్ ఇప్పటివరకు ఒక్కరూపాయికూడా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు వంగరి బ్రహ్మం, అంబాదాస్, శేఖర్, రవి, సోమకృష్ణ, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# అమర్‌నాథ్ యాత్ర ఎంతో పవిత్రమైనది

- అమర్నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు ఉప్పల భూపతి



సిద్దిపేట అర్బన్, జూన్ 12, మనం న్యూస్‌: అత్యంత మహిమాన్వితమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తీర్థయాత్రలో అమర్నాథ్ యాత్ర ఎంతో పవిత్రమైందని అమర్నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు ఉప్పల భూపతి అన్నారు. అత్యంత క్లిష్టమైన అమర్నాథ్ యాత్ర నిర్వహించే భక్తులకు భోజన వసతి కల్పించడం తాము చేసుకున్న పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో అమర్నాథ్ అన్నదాన సేవా సమితి కరపత్రికను ఆవిష్కరించిన అనంతరం ట్రస్టు సభ్యులు మాట్లాడారు. అమర్నాథ్ అన్నదాన సేవా సమతి ఆధ్వర్యంలో అమర్నాథ్ యాత్రకు వెళ్లే భక్తుల కోసం అమర్నాథ్ సేవా మండలి అమృత్‌సర్ సహకారంతో బాల్తాల్ వద్ద, భోలే బండారి చారిటబుల్ ట్రస్టు సహకారంతో పంచతరని వద్ద ప్రత్యేక లంగర్లు ఏర్పాటు చేసి ఓజన వసతి కల్పిస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన సరుకులు ఈనెల 13వ తేదీన మంగళ వారం సిద్దిపేట శరభేశ్వర ఆలయం నుండి లారీల ద్వారా బయల్దేరుతున్నాయని తెలిపారు. ఈ సరుకుల లారీని మంత్రి హరీష్‌రావు జెండా ఊపి ప్రారంభిస్తారన్నారు. అదేరోజు ఉదయం 8 గంటలకు శరభేశ్వ రాలయంలో శివ కళ్యాణోత్సవం, 11 గంటలకు వాహనపూజ కార్యక్రమం తోపాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అలాగే అమర్నాథ్ వెళ్లే భక్తులందరూ బాల్తాల్ వద్ద గల 8వ నెంబర్ లంగర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కైలాసం, మధుసూదన్, పరమేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవియంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- 15 రోజులపాటు కొనసాగనున్న ఫస్ట్ లెవల్ చెకింగ్



కొండపాక, జూన్ 12, మనం న్యూస్‌: కొండపాక మండల కేంద్రంలో గల ఈవిఎం గోదాంలో జరుగుతున్న ఈవియం - వివి ప్యాడ్ మిషన్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్ పనులను క్షేత్ర స్థాయిలో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ పరిశీలించారు. సోమవారం కొండపాక మండల కేంద్రంలోని ఈవియం గోదాంలో మిషన్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్ పనులను రెవెన్యూ, పోలీస్, రాజకీయా పార్టీలకు సంబంధించిన ప్రజాప్రతినిధుల సమక్షంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా జనరల్ ఎలక్షన్ టు టిఎస్ఎల్ఎ- 2023 అధికారులు ఈవిఎం , వివి ప్యాడ్ మిషన్‌లు ప్రతి ఒక్కటి అత్యంత జాగ్రత్తగా అందరి సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా పై అధికారులకు పంపిచాలని తెలిపారు. ఫస్ట్ లెవల్ చెకింగ్ ప్రోగ్రాం 15 రోజుల పాటు కొనసాగుతుందని, మండల స్థాయిలో తహసీల్దార్ ఆర్ఐ సిబ్బంది, ఈ అధికారులకు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. 15 రోజుల పాటు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. సిసి కెమెరాల పనితీరులో ఎలాంటి సమస్యలు రాకుండా నెట్‌వర్క్ సంబంధించి సమస్యలు రాకుండా చూసుకోవాలని ఈడిఎం ఆనంద్ తెలిపారు. ఎండాకాలం దృష్ట్యా అగ్నిప్రమాదాలు జరగకుండా ఎల్లప్పుడూ చూసుకోవాలని ఫైర్ సిబ్బంది సూచించారు. కలెక్టర్ వెంట ఎలక్షన్ కమీషన్ సిబ్బంది, రెవెన్యూ, పోలీస్, ఆయా రాజకీయా పార్టీల ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం జిల్లా కన్వీనర్‌గా బొడ్డు గోవిందరావు

హుజూర్‌నగర్, జూన్ 12, మనం న్యూస్‌: హుజూర్ నగర్ పట్టణానికి చెందిన జాతీయ చేనేత ఐక్య వేధిక సంఘం జిల్లా అధ్యక్షులు బొడ్డు గోవిందరావును సూర్యపేట జిల్లా పద్మశాలి సంఘం కన్వీనర్‌గా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చా ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మురళి సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా కన్వీనర్ బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ.... పద్మశాలిల సంక్షేమం హక్కుల పరిరక్షణకై నిరంతరం అంకిత భావంతో పనిచేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించి పద్మశాలి రాష్ట్ర, జిల్లా, హుజూర్‌నగర్ నియోజకవర్గ బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రతి పేదవారికి అండగ ఉంటా... డా.అంజి యాదవ్



అనంతగిరి, జూన్ 12 (మనం న్యూస్) : ప్రతి పేదవారికి అండగా ఉంటానని డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ట్రాక్టర్ ప్రమాదంలో నడుము విరిగి మంచానికే పరిమితం అయిన సూరేపల్లి కిరణ్ కి పది వేల రూపాయలు,గత కొద్ది రోజులుగా చెయ్యి విరిగి బాధపడుతున్న సూరేపల్లి రవికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయము అందించినారు.ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ రెండు కుటుంబాలు కడు పేదరి కంలో కడుపుతు న్నారని రెక్కాడితే కానీ డొక్కాడని కుటుం బాలనీ ఇంట్లో కుటుంబ పెద్ద అనారోగ్యం భారిన పడితే ఆ కుటుంబం ఎన్ని ఇబ్బందులు పడుతుందో నాకు తెలుసు అని అన్నారు.నియోజకవర్గంలో ఎంతో మంది పేదవారికి అండగా ఉంటూ వారికి సేవ చేసుకుంటూ చెదోడువాదోడుగా ఉంటానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు నన్ను ఆదరించాలని అన్నారు. డా అంజి యాదవ్ సహాయం చేయ డం పట్ల వారు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో నకరకంటి సుందర్ రావు, కొంద్రు బాబు,చిన్నం ఇర్మియ,నకిరికంటి సత్యానంధం, కొత్తపల్లి శ్రీను, రాజశేఖర్ నాయుడు దేశినేని, కత్తిమాల వెంకన్న, బండి గోపి ,గుంజ నవీన్,చిన్నం బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తాం

- ఈ నెల 20 వ తేదీ వరకు నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి
- భూభాకాసురుల నుండి భద్రకాళి చెరువును రక్షించండి
- తొమ్మిదిన్నర సంవత్సరాల్లో ఏం అభివృద్ధి చేసారని దశాబ్ది ఉత్సవాలు
- ఏం సాధించారని ఆత్మీయ సమ్మేళనాలు.. నాయిని..



హన్మకొండ, జూన్ 12, మనం న్యూస్ : హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ప్రజలను మభ్యపెట్టి ఎన్నో హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కుతున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలపై ఎన్ని పోరాటాలు ఉద్యమాలు చేసిన కూడా దున్నపోతు మీద నీళ్ళు పోసిన చందంగా మారింది ఒకరిపై ఒకరు అభాండాలు వేసుకుంటూ ప్రజలకు జవాబు చెప్పకుండా కాలయాపన చేస్తున్నారు నిరుపేదలకు అందాల్సిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం కలగానే మిగిలింది ఒకొక్క డబల్ బెడ్ రూమ్ ఇంటికి పది మంది దగ్గరి నుండి డబ్బులు వసూలు చేసిన ఎమ్మెల్యే అనుచరులు తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు ఇవ్వడం లేదు ఎమ్మెల్యే జవాబు చెప్పాలి అంటే దానికి సమాధానం ఇవ్వకుండా తన దగ్గర ఉన్న తోత్తులతో ప్రెస్ మీట్ లు పెట్టి క్యారక్టర్ అస్సాసినేషణ్ చేస్తూ టాపిక్ డైవర్ట్ చేస్తున్నారు. మీరేం జవాబు చెబుతారు 500 ఇండ్ల గురించి చెప్పమంటే చెప్పలేదు కాజిపేట బస్టాండ్ గురించి చెప్పమంటే చెప్పలేదు, ఇక దీనికి ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఏం జవాబు చెపుతాడు, అతని దగ్గర దేనికి జవాబు లేదు. ప్రతి సోమవారం పోలీస్ గ్రీవన్ సెల్ లో చుడండి 100 లో 70 శాతం కంప్లైంట్లు బిఆర్ఎస్ నేతల కబ్జాలపైనే, ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ నాయకత్వంలో విజయ్ భాస్కర్, సోడా కిరణ్ లు, రంజిత్ రెడ్డి లు భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. పద్మాక్షిగుట్ట దగ్గర ఉన్న భద్రకాళి చెరువు దగ్గర ఉన్న ఎఫ్‌టిఎల్ లాండ్ లో రాత్రి పగలు మొరం మట్టిపోస్తూ చదును చేసి భూకబ్జాలకు పాల్పడటం లేదా ? హన్మకొండ పోచమ్మకుంట లోని హనుమాన్ టెంపుల్ భూమని వరంగల్ లోని వ్యాపరవేత్తలకు డబ్బులు తీసుకోని వాటాలు తీసుకున్నది నిం కాదా ? కబ్జాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ నాయకులపై ధైర్యంగా కంప్లైంట్ ఇవ్వండి బిఆర్ఎస్ నాయకులు భూకబ్జా వారికి కొత్తేమి కాదు, భూ కబ్జా అనేది వారి ఇంటి పేరు, అది వారి పట్టా, ప్రజలరా మీరు భయపడకుండా మీ భూములను ఆక్రమించిన బెదిరిస్తున్న బిఆర్ఎస్ నాయకులపై ధైర్యంగా డైరెక్ట్ గా పోలీసు కమీషనర్ ని సంప్రదించండి, కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉండి మీ పక్షాన పోరాడుతుంది. బిఆర్ ఎస్ నాయకులు దోచుక తినడానికి ఏమైనా లైసెన్స్ ల్డైరా ? కాంట్రాక్టు ల నుండి సంక్షేమ పథకాల వరకు అన్ని వాళ్లకే. తొమ్మిదిన్నర ఏండ్లలో ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ప్రజలకు ఏమి చేసారో జవాబు చెప్పాలి కలగానే మిగిలిన కాజిపేట బస్టాండ్ కాజిపేట్ బ్రిడ్జి నిర్మాణం, మోక్షం ఎప్పుడో తెలియని పరిస్థితి కాజిపేట వాసులకు అభివద్ధి ఫలాలు అందని ద్రాక్షలా తయారయింది. అందుబాటులోకి రాని నూతన కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, రింగ్ రోడ్ ఏది ? మాస్టర్ ప్లాన్ ఏది ? స్మార్ట్ సిటీ జాడ లేదు, 16 పార్కింగ్ స్టేషన్ ఎక్కడ ? 3 ప్రాజెక్ట్ ల క్రింద సెలెక్ట్ అయిన వరంగల్ నగరం ఇంకా ఎందుకు అభివద్ధి చెంద లేదు ఎమ్మెల్యే కు ప్రజలపట్ల అబివద్ధిపై చిత్త శుద్ధి లేదు. ఆర్భాటాలు, అబద్దాలు, మాయమాటలతో



ప్రజలను మోసం చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం, మంత్రులు ఎమ్మెల్యే లు పరిపాలన కొనసాగిస్తున్నారు. ఈ రెండు ప్రభుత్వాలు కూడా దేశ సంపదను చరిత్రను కొల్లగొట్టి ప్రజల సొమ్మును దోచుకోవడం తప్ప ప్రజలకు సేవ చేసేందుకు రాలేదు. పత్రికా విలేఖరుల సమావేశం అనంతరం ఆక్రమణకు గురవుతున్న పద్మక్షిగుట్ట వద్ద భద్రకాళి చెరువు ఎఫ్‌టిఎల్ లాండ్ ను సదర్శించారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న దుర్మార్గాలను ప్రజలకు చూపించడానికి ఇక్కడికి రావడం జరిగిందని అన్నారు. భూభాకాసురుల నుండి భద్రకాళి చెరువును రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, బిన్ని లక్ష్మణ్, పులి రాజు, అల్ ఇండియా ఎస్‌సి డిపార్టుమెంటు నేషనల్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, ఐఎన్‌టియుసి జిల్లా చైర్మన్ కూర వెంకట్, ఏఐయుడబ్ల్యూఈసి అధ్యక్షురాలు గుంటి స్వప్న, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అలువాల కార్తిక్ జిల్లా ఎన్‌ఎస్‌యుఐ చైర్మన్ పల్లకొండ సతీష్, సీనియర్ నాయకులు బిన్ని లక్ష్మణ్, పులి రాజు, తౌటం రవీందర్, నల్ల సత్యనారాయణ, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, బండారి జనార్ధన్ గౌడ్, బంక సంపత్ యాదవ్, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, డివిజన్ అద్యక్షులు అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు

- డాక్టర్ అనితా రెడ్డి

బాలసముద్రం, జూన్ 12, మనం న్యూస్ : జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్, సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ విజిలెన్స్ కమిటీ మెంబర్, అనురాగ్ సొసైటీ ప్రసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన హన్మకొండ లోని స్వధార్ మహిళల ఆశ్రమము లోని మహిళల సౌకర్యార్థం పడుకోవడం కోసం సాపలు (మాట్స్), బకెట్లు, మగ్స్, టైలరింగ్ శిక్షణ బుక్స్, పండ్లు, స్వీట్లు అందించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏది లేదని, స్వధార్ ఆశ్రయములో ఇస్తున్న స్వయం ఉపాధి శిక్షణలో రాణించి తమ కాళ్లపై తాము నిలబడే స్థాయిలో ఉండాలని అన్నారు వారికి కావాల్సిన అవసరాలని సమకూర్చడానికి తాను ఎప్పుడు సిద్ధమేనని అన్నారు తమ జీవితంలో జరిగిన చేదు అనుభవాలు మరచిపోయి పాజిటివ్ థింకింగ్ తో తమ జీవితాలని అందంగా మలచుకోవాలని ఓ అమ్మలా ఎప్పుడు చేయుతనీయడానికి తాను సిద్ధంగా, తోడుగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వధార్ నిర్వహకురాలు శైలజ, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ ఆధ్వర్యంలో 2కె రన్




బచ్చన్నపేట, జూన్ 12, మనం న్యూస్ : తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం జనగాం డివిజన్ స్థాయిలో పోలీసు వారు నిర్వహించిన 2కె రన్ లో జనగాం, నర్మెట, బచ్చన్నపేట, తరిగొప్పుల పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువత పాల్గొనగా అందులో బచ్చన్నపేట మండలంకు చెందిన రాయపురం కార్తీక్ ఇందిరానగర్ కాలనీ, మొదటి స్థానంలో రాగా, రాగిరు అజయ్ బీడీ కాలనీ, వల్లపు చంద్రకుమార్. నారాయణపూర్ వారు తతీయ స్థానంలో రాగా వారికి ప్రోత్సాహకంగా బచ్చన్నపేట ఎస్సై నవీన్ కుమార్ క్యాష్ ప్రైజ్ అందజేశారు. గెలిచిన వారిని వెస్ట్ జోన్ డిసిపి సీతారాం, జనగాం ఏసిపి దేవేందర్ రెడ్డి, సిఐ నర్మెట్ట నాగబాబు అభినందించారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ జమాల్, అనిల్, వైస్ ఎంపిపి కల్లూరి, అనిల్ రెడ్డి, దొంతుల ప్రణయ్, అజయ్ వున్నారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఇమానుయేల్ రాజ్



ధర్మసాగర్, జూన్ 12, మనం న్యూస్ : ధర్మసాగర్ గ్రామానికి చెందిన బొడ్డు స్వామి కొద్ది రోజుల క్రితం మరణించగా వారి కుమారులను కుటుంబ సభ్యులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్గన్పూర్ ఇంఛార్జి సింగపురం ఇందిర కుమారుడు ఇమానుయేల్ రాజు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు దుర్గయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ లెనిన్ , గ్రామ ఎంపీటీసి లు రాజు, వనమాల, మండల మహిళా అధ్యక్షురాలు యామిని, యువ నాయకులు వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఇమానుయేల్ రాజ్



స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 12, మనం న్యూస్ : ఫతేపూర్ గ్రామానికి చెందిన వడ్లూరి సుగుణమ్మ కొద్ది రోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్గన్పూర్ ఇంఛార్జి సింగపురం ఇందిర కుమారుడు ఇమానుయేల్ రాజ్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ భూముల నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రవి నాయక్, గారగడ్డ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, గ్రామ శాఖ కార్యకర్తలు కష్ణ, తిరుపతి, బాలు, బిక్షపతి, భాస్కర్ కుమార్, మహేష్ కుమార్, అనిల్, బుక్యా రాజు, దుబాయ్ రాజు, వీరన్న, గొల్లపల్లి రాజు, జీడి బిక్షపతి, బానోత్ హుస్సేన్, మారపక అరవింద్, వడ్లూరి రాజయ్య, ధరావత్ బాబురామ్ తదితరులు పాల్గొన్నారు.



## భర్త ఇంటి ముందు భార్య నిరాహార దీక్ష

మల్హార్, జూన్ 12, మనం న్యూస్ : భర్త కాపురానికి తీసుకెళ్లడం లేదని ఓ మహిళ ఆమె కుటుంబ సభ్యులతో కలసి భర్త ఇంటి ఎదుట ఆందోళనకు దిగింది. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచెర్ల లో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా బాధితురాలు నిహారిక కథనం ప్రకారం తాడిచర్ల గ్రామానికి చెందిన మాచర్ల సంతోష్ కు భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన నిహారికతో 2020 సంవత్సరంలో వివాహం అయ్యింది. మొదటి 7 నెలలు బాగానే చూసుకున్న భర్త, బార్య గర్భవతి కావడంతో పుట్టింటికి పంపించాడు. బాబు జన్మించిన అనం తరం మూడు సంవత్సరాలు అయినా కాపురానికి తీసుకెళ్లడం లేదని పలుమార్లు పెద్దమనుషులు సమక్షంలో పంచాయతీ పెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశా రు. దీంతో సోమవారం భర్త ఇంటి ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నిరసనకు దిగారు. హైదరాబాద్‌లో న్యాయవాది వత్తి కొనసాగిస్తున్న సంతోష్ పలుమార్లు అనుమానంతో దుషిస్తూ, బాబు నాకు పుట్టలేదని నన్ను హింసిస్తు కాపురానికి తీసుకెళ్లడం లేదని భార్య నిహారిక ఆవేదన వ్యక్తం చేసింది. తనకు, బిడ్డకు న్యాయం చేయాలని వేడుకుంటు ఇంటి ముందు నిరసనకు దిగింది.

## జలగం వెంగళరావు విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి టౌన్, జూన్ 12 (మనం న్యూస్) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ జలగం వెంగళరావు వర్థంతి సందర్భంగా సత్తుపల్లిలోని జేవిఆర్ పార్క్ నందు వెంగళరావు విగ్రహానికి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జడ్పిటిసిలు కూసంపూడి రామారావు, చెక్కిలాల మోహన్ రావు, వార్డు కౌన్సిలర్లు మట్టా ప్రసాదు, అద్దంకి అనిల్, షేక్ చాంద్ పాషా, దేవరపల్లి ప్రవీణ్, నాయకులు నరుకుల్ల శ్రీనివాసరావు, నాగళ్ళ ప్రసాదు, పెద్ద వెంకట్రావు, బోంతు మాధవరావు, బొంతు శ్రీను, బొంతు వేణు, నరుకుల్లా సత్యం, మరికంటి శీను, మిద్దె శీను, మదార్ తదితరులు ఉన్నారు.

# బిసిలకు అండగా కేసీఆర్

- కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు చేతి వృత్తులను ఎన్నడు గుర్తించలేదు
- జాతీయ బిసి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయగిరి సమ్మయ్య

మల్హార్, జూన్ 12, మనం న్యూస్ : సుదీర్ఘ పరిపాలన కొనసాగించిన కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు ఎప్పుడు కూడా బిసి వర్గంలోని చేతివత్తుల వారికి సహాయం అందించి ఆదుకోవాలని ఆలోచన చేయలేదని, కానీ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బిసి వర్గంలోని చేతివత్తుల వారికి పూర్తి సబ్సిడీపై లక్ష రూపాయలు అందించి బిసి లకు అండగా నిలిచారని జాతీయ బిసి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి విజయగిరి సమ్మయ్య అన్నారు. సోమవారం నాడు కొయ్యూరు ప్రెస్ క్లబ్ లో విజయగిరి సమ్మయ్య మాట్లాడుతూ గతంలో రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిసి కులస్తులను కేవలం ఓటు బ్యాంకుగానే పరిగ ణించాయి తప్ప కులవత్తుల కుటుంబాల ఆర్థిక అవసరా లను ఎన్నడూ పట్టిం చుకున్న పాపానపో లేదని విమ ర్శిం చారు. కేంద్ర బిజెపి ప్రభు త్వం పార్లమెంటులో బీసి బి ల్లు ప్రవేశపెటాలని, బిసి కు ల గనను వెంటనే చేపట్టా లని, బిసి లకు రిజర్వేషన్లను పెంచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రవేశపెట్టిన కులవ త్తుల వారికి పనిముట్ల కొను గోలుకై పూర్తి సబ్సిడీపై లక్ష రూపాయల ఆర్థిక సహాయం పొందడానికి బిసి కుల వత్తుల కుటుంబాలు ఆన్‌లైన్ లో 20 వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని విజయగిరి సమ్మయ్య కోరారు.




# మోడీ నిర్ణయాలతో రైతు ఆదాయం రెట్టింపు

- భూర్ల విష్ణు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 12, మనం న్యూస్ : భారత ప్రధాని మోడీ నిర్ణయాలతో రైతు ఆదాయం రెట్టింపు అవుతుందని బిజెపి మండల అధికార ప్రతినిధి శివునిపల్లి ఏకైక వార్డు సభ్యులు భూర్ల విష్ణు అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో విష్ణు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధరను పెంచుతూ కేంద్ర తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బిజెపి ఆధ్వర్యంలో కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పంటల కనీస మద్దతు ధర పెంచడంతో రైతులకు బహుశా ప్రయోజనాలు కలుగుతాయన్నారు. రైతులకు మోడీ ప్రధాన మంత్రి కిసాన్ యోజన ద్వారా రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు రూపంలో సహాయం చేయడమే కాకుండా మరింత లబ్ధి చేకూర్చే విధంగా పంటల కనీస మద్దతు ధరను పెంచడం హర్షదాయకం అని తెలిపారు. రైతుల రుణాలను మాఫీ చేయకుండా మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన గుణపాఠం చెప్పనున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని పంటలకు కనీస మద్దతు ధరలను ఇంత భారీ మొత్తంలో పెంచడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతుల వ్యవసాయ ప్రక్రియను లాభం చేకూర్చే విధంగా డాక్టర్ స్వామినాథన్ కమిషన్ చెప్పిన అనేక ప్రతిపాదనలు రైతుల శ్రేయస్సుకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం తీసుకుని వాటిలో బాగానే పంటల కనీస మద్దతు ధరను ఇంత భారీగా పెంచినట్లు తెలిపారు. కెసిఆర్ రైతులకు ప్రతి ఏటా బోనస్లు ప్రకటించి అటకెక్కించారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విత్తనాలు, పురుగుమందులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

- డీలర్లకు అవగాహన సదస్సు
- ఏఓ ముంజ మహేష్ యాదవ్

మల్హార్, జూన్ 12, మనం న్యూస్ : మండలంలోని విత్తనాలు, పురుగు మందుల డీలర్లు కత్తిమ కొరత సష్టించి అధిక ధరలకు అమ్మినట్లయితే వ్యవసాయ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ యాదవ్ అన్నారు. ఏఓ మహేష్ ఆధ్వర్యంలో మండలంలోని విత్తనాలు, పురుగుమందుల డీలర్లకు సోమవారం నాడు కొయ్యూరు రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ విత్తన వివరాలను స్టాక్ రిజిస్టర్డ్ లో తప్పనిసరిగా పొందుపరచాలని, విత్తన కంపెనీ యొక్క సోర్స్ సర్టిఫికేట్ వున్న వాటినే అమ్మకం చెయ్యాలని తెలిపినారు. విత్తనాలు పురుగు మందులు ఖరీదు చేసిన ప్రతి రైతు బాధ్యతగా బిల్లు తీసుకొని పంట కాలం అయిపోయే వరకు బిల్లు, విత్తన సంచులను భద్రపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ మొయినుద్దీన్, మండల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## 2కె రన్ ప్రారంభించి, పరుగు పందెంలో పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా



వరంగల్, జూన్ 12, మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పరకాల పోలీస్ ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ 2కె రన్ ని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి జెండా ఊపి, బెలూన్ లను గాలిలో వదిలి ప్రారంభించారు. యువత, నాయకులు, అధికారులతో కలిసి 2కె రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో పోలీసుల పాత్ర చాలా గొప్పదని దేశంలో ఎక్కడ లేని విధంగా పోలీసులకు సౌకర్యాలు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. యువత పోలీసులను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి పరకాల పోలీస్ శాఖ వారికి, పాల్గొన్న యువతకు, నాయకులకు, అధికారులకు, ఎమ్మెల్యే ప్రత్యేక కతజతలు తెలిపారు. ఈ సందర్భంగా 2కె రన్ లో ప్రథమ స్థానంలో ఉన్న పలువురికి ప్రైస్ మని అందచేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎసిపి శివరామయ్య, సిఐ పుల్యాల కిషన్ తోపాటు, ఉన్నత అధికారులు, పోలీసు అధికారులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సోదరుడికి అంతిమ నివాళి

- అంతిమ యాత్రలో పాల్గొన్న ములుగు ఎమ్మెల్యే సీతక్క
- ములుగు జడ్పీ చైర్మన్ "కుసుమ జగదీష్" అంతమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది దంపతులు నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు





నర్సంపేట/ములుగు, జూన్ 12, మనం న్యూస్ : ములుగు జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ అకాల మరణంతో జిల్లా అంత టా విషాదఛాయలు అలుము కున్నాయి. ఉద్యమ కుసుమం జగదీష్ పార్థివ దేహాన్ని బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సందర్శించి గులాబీ జెండాను కప్పి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఉద్యమ కాలంలో తనవెంట నడిచిన సహచరులు ఇక మీదట లేరనే ఆలో చనతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎంతో కంగిపోయా రు. నిన్నటి నుండి అక్కడే ఉంటూ అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ దగ్గరుండి చూసుకున్నారు. అంతిమ యాత్రలో పాల్గొని తుది నివాళులు అర్పించి, తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.జగదీశ్ అంతిమ యాత్రలో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఉమ్మడి వరంగల్ జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పి చైర్మన్లు, బిఆర్ఎస్ శ్రేణులతో పాటు పార్టీలకతీతంగా నాయకులు, ప్రజా ప్రతినిధులు, బంధు మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ పోటీలో యువత పాల్గొనాలి




ఖమ్మం, జూన్ 12(మనం న్యూస్) : రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్లో ఎక్కువ సంఖ్యలో యువత పాల్గొనకొనాలని ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరు వెంకట్ పేర్కొన్నారు. ఖమ్మంలోని సంజీవరెడ్డి భవన్లో ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు వేగినాటి ఉదయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వెంకట్ మాట్లాడుతూ 18వ తేదీన జరిగే ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్లో ఎక్కువ మొత్తంలో విద్యార్థులను యువకులను పాల్గొనే ఎన్ఎస్యుఐ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల సమస్యలపై పోరాడాలని, గ్రామ గ్రామాన ఎన్ఎస్యుఐని బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మనోజ్ వర్మ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్లపల్లి సంతోష్ జిల్లా ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షులు మోహన్ ప్రధాన కార్యదర్శి నవీన్ , ఆసిఫ్, ఆజాద్, సెక్రటరీ హరినాథ్ నాయక్, హరీష్, గోపి, ఆకాష్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు పెద్దపీట

- మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం అలుపెరగని పోరు
- మహిళాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు
- నేటి మహిళా సంక్షేమ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఎంపీ నామ

ఖమ్మం, జూన్ 12(ఖమ్మం బ్యూరో) : మహిళా సంక్షేమానికి , సాధి కారతకు తెలంగాణా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొ న్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా వాడవాడలా ఘనంగా నిర్వహించనున్న మహిళా సంక్షేమ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సోమవారం ఓ ప్రకటనలో ఎంపీ నామ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి లో మహిళలకు ఎంతో గొప్ప స్థాన ముందున్నారు. ఒక తల్లిగా, చెల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా , ఒక స్నేహితురాలిగా సమాజంలో ఎంతో ఉజ్వల మైన గొప్ప పాత్ర పోషిస్తు న్నారని అన్నారు. వారు తమ జీవితా న్ని కుటుంబం కోసం, సమా జం కోసం అంకితం ఇస్తున్నారని కొనియాడారు. అలాం టి మహిళలందరికి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు నామ పేర్కొ న్నారు. మహిళా సాధికారత కోసం తెలంగాణా ప్రభుత్వం చారిత్రాత్మమైన మహిళా రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదింప జేసేందుకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తోందని అన్నారు.



మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి, ఆమోదించాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద భారీ ఎత్తున నిరాహార దీక్ష చేపట్టిన విషయాన్ని నామ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కవితకు అనేక రాష్ట్రాల మహిళలు అండగా నిలిచారని అన్నారు. కవిత నిరాహార దీక్ష దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అనేక రాష్ట్రాలకు చెందిన మహిళా సంఘాలు కవిత పోరాటానికి అండగా నిలిచాయని పేర్కొన్నారు. మోదీ హామీ ఇచ్చి ఇన్నేళ్ల యినా పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి నోచుకోలే దన్నారు. దేశ సర్వోన్నత ముఖాభివృద్ధికి మహిళల భాగస్వామ్యం అవసరమన్నారు. పాలనలో మహిళలను భాగస్వామ్యం చేయడం ద్వారా దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తుందన్నారు మహిళలను అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పైకి తీసుకొచ్చేందుకు సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు.వాటిని వినియోగించుకుంటూ మహిళలు అద్భుత ప్రగతిని సాధిస్తున్నారని అన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో పెద్ద ఎత్తున జీవనోపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేయడం తో పాటు ఆసరా పింఛన్లు, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మీ, మహిళా భద్రతకు షీ టీమ్స్, గర్భిణీ లకు కేసీఆర్ కిట్స్, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. బడుగు బలహీన వర్గాల మహిళలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకాలు వరంగా మారాయన్నారు.మహిళలకు సాధికారత కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మహిళల పేరిట భూ పంపిణీ పట్టాలు అందజేస్తుందని ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మహిళల్ని సామాజిక, ఆర్థిక, సాంస్కృతికంగా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. ప్రతి రంగంలో మహిళలు సామాజిక, ఆర్థిక, సమాన అవకాశాలు సాధించేందుకు ప్రతి ఒక్కరం అండగా ఉండి, ప్రోత్సహాన్ని అందజేద్దామని నామ అన్నారు.

## తెలంగాణ 2కె రన్లో ఉత్సహంతో పాల్గొన్న యువత





వరంగల్, జూన్ 12, మనం న్యూస్ : తెలంగాణ 2కె రన్ లో హనుమకొండ ప్రాంతానికి యువత ఉత్సహంగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రఅవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో తెలంగాణ 2కె రన్ ను సోమవారం నిర్వహించారు. నగరంలోని విధ్యార్థులు, వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, డాక్టర్లు, నర్సింగ్ విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు స్థానిక యువతి, యువకలు స్వచ్ఛందంగా పాల్గొన్న ఈ పరుగులో వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మున్సిపల్ కమినషర్ రిజ్వాన్ బాషా షేక్ పచ్చ జెండా ఊపి పరుగును ప్రారంభించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్ వరకు నిర్వహించడిన పరుగులో అధికారులతో కలిసి యువతి, యువకులు, విద్యార్థులు ఉత్సహంగా పరిగెత్తారు. పబ్లిక్ గార్డెన్స్ ఏర్పా టు చేసిన పరుగు ముగింపు కార్యక్రమములో ఈ పరుగులో ప్రధ ములుగా నిలిచిన యువతి, యువకులకు అధికారులలో చేతుల మీదు నగదు పురస్కారాలను అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధు లుగా పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ యువతను ఉద్యేశిస్తూ మట్లాడుతూ తెలంగాణ ఏర్పాటయి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకోని పదవ వసంతంలోకి అడుగిడుతున్న ఈ వేళ ఈ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవారలను జరుపుకుంటున్నాం ఈ తొమ్మిది సంవత్సరాల కాలం మనం సాధించిన అభివద్ధితో పాటు ఇంకా ఏం సాధించాలనే దానిపై యువత తెలుసుకోవాలని. తెలంగాణ ఏర్పాటు అనంతరం దేశంలోనే తొలిసారిగా మహిళ భద్రత కోసం షీ టీం లను ఏర్పాటు చేయబడిందని, నేరాల నియంత్రణ కోసం దేశంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల్లో తెలంగాణ రాష్ట్రంలోనే 70 శాతం సిసి కెమెరా లను ఏర్పాటు చేసుకున్నామని, కార్పొ భవనాల స్థాయిలో పోలీస్ భవనాలు ఎర్పాటు చేసుకున్నామని, త్వరితగతిన పోలీస్ సహాయాన్ని పొందేందుకు డయల్ 100 ను వినియోగంలోకి తీసుకరావడం జరిగిందని, అలాగే 2014 ముందుగా డొక్కు పోలీసు వాహనాల్లో విధులు నిర్వహించిన పోలీసులకు తెలంగాణ ఏర్పాటు అనంతరం అధునా తమైన కార్లు అందజేయడంతో వారి పనితీరులో వేగం పెంచడంతో పాటు, నేరం జరిగిన క్షణాల్లో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని బాధితులకు సాయాన్ని అందిస్తోందని ముఖ్యంగా తెలంగాణ పోలీస్ విభాగంలో వస్తున్న మార్పులను చూసి నేటి యువత కార్పొరేట్ ఉద్యోగాలకు స్వస్తిపలికి పోలీసు కొలువుల కోసం పోటీపడుతున్నారని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ అవరతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగం 21 రోజుల పాటు వివిధ విభాగాల సంబంధించి ఉత్సవాలను నిర్వహించుకుంటున్నామని, ఇందులో భాగంగా తెలంగాణలోని యువత ఆరోగ్యం వుండాలనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు 2కె పరుగును ఏర్పాటు చేయడబడిందని, ఈ పరుగులో పాల్గొన్న యువతి యువకులకు అభినందనలని, దేశంలో కొత్తగా ఏర్పాటయి ఇతర రాష్ట్రాల వారికి 'ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివద్ధిని ప్రతిఒక్కరు తెలుసుకోవాలని, రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర అభివద్ధి భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమములో డిసిపిలు మురళీధర్, అబ్దుల్ బారీ, ట్రైనీ ఐపిఎస్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, సంజీవ్, ఏసిపిలు కిరణ్ కుమార్, శ్రీనివాస్, జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, నాగయ్య, అనంతయ్యతో పాటు ఇన్స్పెక్టర్లు, ఆర్ఐ లు ఎస్ఐ లు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది, ఇతర ప్రభుత్వ విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.





## రన్నింగ్తో శారీరక దృఢత్వం



ఖమ్మం, జూన్ 12(మనం బ్యూరో) : రన్నింగ్ తో యువతలో శారీరక దృఢత్వం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రన్ ను ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజలతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ రన్ సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం ట్యాంక్ బండ్ వరకు కొనసాగింది. రన్ అనంతరం కలెక్టర్, పోలీస్ కమీషనర్ లు అధికారులతో ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని రన్నింగ్ దానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రన్ పూర్తి చేసిన యువతకు మెడల్ ప్రదానం చేశారు. తెలంగాణ రన్ లో పెద్దఎత్తున యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం మునిసి పల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు రాధిక గుప్తా, మయాంక్ సింగ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ట్రెయిని ఐపీఎస్ అవినాష్ కుమార్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పరంధామ రెడ్డి, కార్పొరేటర్ కె. కృష్ణ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు మృతికి సిపిఐ నివాళి

ఖమ్మం రూరల్, జూన్ 12 (మనం న్యూస్) : ఖమ్మం రూరల్ మండలం నాయు డుపేట గ్రామానికి చెందిన మాజీ సిపిఐ నాయకులు స్వాతంత్ర సమర యోధుడు ఎర్రం శెట్టి సీతయ్య (80) గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ,రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా ,మృతదేహాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సిపిఐ పార్టీ బలోపేతానికి ఎర్రం శెట్టి చేసిన సేవలను కొనియాడారు. నిజాయితీ, నిబద్ధతకు నిలువుట ద్దంగా అభివర్ణించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎర్ర బాబు తదితరులు ఉన్నారు.



## తేలు కాటుకు వైద్యం అందించలేని ప్రభుత్వం

- వైష్ణవి మృతిపై విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేత కృష్ణ

చిల్పూర్, జూన్ 12, మనం న్యూస్ : నియోజకవర్గంలో తేలు కాటుకు కనీసం ప్రథమ చికిత్స చేయలేని దయనీయస్థితిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు బొల్లెపల్లి కష్ణ అన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని జఫర్గడ్ మండలం తీగారం గ్రామంలో చిన్నారి వైష్ణవి ఇటీవల కాలంలో తేలుకాటుకు గురై మతి చెందింది. విషయం తెలుసుకున్న కష్ణ సోమవారం తీగారం గ్రామానికి చేరుకొని మతురాలి కుటుంబాన్ని పరామర్శించి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివద్ధి పథలో దూసుకుపోతున్న తెలంగాణ ప్రభుత్వం అంటూ ప్రగల్భాలు పలుకుతున్న అధికార నాయకులు కనీసం తేలుకాటు కు కూడా చికిత్స అందించలేని దయనీయ దుస్థితిలో ఉందని ఆయన ఆరోపించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట కోట్లాది రూపాయల ఖర్చు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజానీకానికి ఏం వరుగపెట్టిందో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద





ప్రజలకు కనీస వైద్యం అందించలేని పరిస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని ఆయన ఆరోపించారు నియోజకవర్గానికి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తామని హామీలు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం ఏ మేరకు సాధించిందో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో కనీసం వైద్యం అందించేందుకు వైద్యులు లేరని ఆయన ఆరోపించారు. జఫర్గడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ సర్జన్ జనరల్ ఫిజీషియన్ గైనకాలజిస్ట్ వైద్యులు లేకుండా సంవత్సరాలకు కొద్ది నెట్టుకొస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఈ నియోజకవర్గ ప్రజలకు వైద్య పరంగా ఎలాంటి సహాయం అందించాడని ఆయన ప్రశ్నించాడు. తేలుకాటు గురై మతి చెందిన వైష్ణవి కుటుంబానికి ఎలాంటి సమాధానం చెప్తారని ఆయన అన్నారు. చిన్నారి వైష్ణవి మతికి నైతిక బాధ్యత వహిస్తూ డాక్టర్ రాజయ్య రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బేతి జయపాల్ రెడ్డి, జఫర్గడ్ మండల మాజీ జడ్పిటిసి పట్టపుర సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాలలో వినూత్న మార్పులు : మంత్రి

సూర్యాపేట జూన్ 12 మనం ప్రతనిధి : యువత వ్యసనాలకు బానిసలు కాకుండా విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాలలో ప్రభుత్వం వినూ త్న మార్పులు తీసుకొచ్చిందని, 2014కు ముందుతో పోలిస్తే గత తొమ్మిదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకశాలు మెరుగుపడ్డాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టూ2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... మన ఉద్యోగాలు మన వారికే దక్కాలనే లక్ష్యంతో సమైక్య రాష్ట్రంలో ఉన్న జోనల్ విధానంలో సిఎం కేసిఆర్ సమూలు మార్పులు తెచ్చారని, విధానంలో ఉన్న లోపాల వల్ల పలు క్యాడర్‌లోని పోస్టులను స్థానికేతరులు తన్నుకుపోయేవారని, అందులో ఉన్న లోపాలు, తద్వారా తెలంగాణ యువతకు జరుగుతున్న నష్టం, మారుమూల జిల్లాలు, మండలాల యువతకు ఉద్యోగ అవకాశాలు, దక్కక పోవడం, ఉద్యోగుల పదోన్నతులు, బదీల విషయంలో శాస్త్రీయత లోపించడం వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకున్న సిఎం కేసిఆర్ పాత జోనల్ విధానాన్ని సమూల ప్రక్షాళన చేశారని అన్నారు. 95 శాతం ఉద్యోగాలు ఈ ప్రాంత బిడ్డలకే దక్కాలన్న లక్ష్యంతో కొత్త జోనల్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ప్రజల కష్టాలు, కన్నీళ్ల నుండి పుట్టిందే తెలంగాణ ఉద్యమమని, ప్రస్తుత యువతకు రాష్ట్రం రాకముందు ఉన్న పరిస్థితుల గురించి అవగాహన లేకపోవ చ్చునని, కరెంటు కోతలు, కిరోసిన్ దీపాల మద్య చదువులు వెళ్ల తీయవలసిన దీన స్థితి ఆనాడు ఉండేదన్నారు. ఆకలికి అలమ టించేవా రిని, రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిన తర్వాత ఆ గడ్డు పరిస్థితులు లేవని అన్నారు.




ముఖ్యమంత్రి కేసిఆర్ తెచ్చిన కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పించన్లు వంటి ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి అన్ని వర్గాలలో ఆనందం నింపారని పేర్కొన్నారు. కేవలం సంక్షేమం కోసమే ఏటా రూ. 65వేల కోట్లు ఖర్చు పెడుతున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. యువతి యువకులు రాష్ట్రం అందజేస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, జడ్పీ వైస్ చైర్మన్ నారాయణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పేద విద్యార్థికి మంత్రి ఆపన్నహస్తం

పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన షేక్ నజీర్ చిన్నతనంలోనే తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నజీర్ తల్లి ఇళ్లలో పని చేస్తు ఇద్దరు కూమారులు, కూతురును చదివించుకుంది. తల్లికి చేదోడువాదోడుగా ఉంటు బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన పెద్ద కూమారుడు నజీర్‌కు ఇటివల లండన్‌లో ఐసియూ స్పెషలిస్ట్ గ్రేడ్-5 మేల్ నర్స్‌గా ఉద్యోగం సాధించడం జరిగింది. లండన్‌కు వెళ్లే స్తోమత లేక ఇబ్బంది పడుతున్న నజీర్ పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కుటుంబ నేపథ్యాన్ని తెలుసుకుని రవాణ ఖర్చులకు వెయ్యి ఫౌండ్ల(ఒక లక్ష రెండు వేల రూపాయలు)ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి నజీర్ కృతజ్ఞతలు తెలిపారు.

2కే రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

## అన్ని రంగాల్లో అభివృద్ధి..!



మిర్యాలగూడ టౌన్, జూన్ 12 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ఈ ప్రాంత ప్రజలకు సరైన ఉపాధి అవకాశాలను అందజేస్తోందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి జూనియర్ కాలేజీ వరకు టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన 2 కె రన్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు అవసరమైన పథకాలను అమలు చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.అనంతరం టుకే రన్ను టు కె రన్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన బాల, బాలికలు, ఆశ వర్కర్లు, పోలీసులకు మొత్తం 20 మందికి రూ.20 వేల నగదు నగదు పురస్కారాలను అంద జేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి,జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి,ఆర్డీవో చెన్నయ్య, డీఎస్పీ వెంకట గిరి, వన్ టౌన్ సిఐ రాఘవేందర్, టుటౌన్ సిఐ నరసిం హారా వు, మదార్ బాబా, హతీరాం, రవితేజ,సాధినేని శ్రీనివాస్ రావు, సాధినేని నాగేశ్వరరావు, బౌండ్ హజార్ సింగ్, మద్దిరాల సుధాకర్, సముద్రాల వినయ్ కుమార్ తదితరులున్నారు.

## పేదలకు చేయూతనే లక్ష్యం

- మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్

బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్ జూన్ 12 (మనం న్యూస్) : పేదలకు చేయూతను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.సోమవారం శ్రీ శ్రీనివాసా కల్యాణ శుభమస్తు స్కీంలో భాగంగా 50 నిరుపేద యువతులకు కల్యాణ శుభమస్తు కిట్లను ఆయన అందజేసింద్రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాపార రంగంలో ఆర్థికంగా స్థిరపడిన వ్యక్తులు నిరుపేదలకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ లీడర్లు తమ్మడబోయిన అర్జున్, శంకర్ రెడ్డి, అంజిరెడ్డి,సిద్దు నాయక్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవాలు



మఠంపల్లి,జూన్12,మనంన్యూస్ః మండల పరిధిలోని పాతదొన బండతండాలో విగ్రహాల, బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. వేధపండితుల ఆధ్వర్యంలో గ్రామంలో శ్రీ సీతారామ అభ యాంజనేయస్వామి, ముత్యాలమ్మతల్లి విగ్రహం, బొడ్రాయి ప్రతిష్టా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిగ్రామంలో బొడ్రాయి నూతన ఆలయాల, దేవత విగ్రహాల ప్రతిష్టా మహోత్సవం, పండుగ వాతావరణంలో జరుపుకోవడం శుభపరిణామన్నారు. తెలంగాణ ప్రభుత్వం హయంలో ప్రతిగ్రామం, పట్టణం అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముడావత్ పార్వతి కొండానాయక్, జెడ్పీటీసీ బానోతు జగన్‌నాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్తులు, భక్తులు అధికసంఖ్యలో హజరైనారు.

# రాష్ట్ర అవతరణ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ రన్

కోదాడ,జూన్ 12 (మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్ర అవతరణ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ 2కే రన్ ను నిర్వహించామని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. సోమవారం కోదాడ పట్టణంలో రంగా థియేటర్ చౌరస్తా నుండి ఖమ్మం ఎక్స్ రోడ్ వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు కోదాడ పోలీసు వారి ఆద్వర్యంలో కోదాడ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ 2ఓ రన్ ను ప్రారంభించి,రన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రన్ ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం ఉంటుందని, ఈనాడు యువత మన సంప్రదాయాలు,సంస్కృతిని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.యువత చెడు మార్గాల్లో పయనించకుండా మంచి మార్గాల్లో నడిచి భవిష్యత్కు బంగా రు బాటలు వేసుకోవాలని సూచించారు.ఆరోగ్య రక్షణ కోసం అనేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఫ్యాషన్ పేరుత ఆరోగ్యానికి కీడు చేసుకుం టున్నామని, ప్రతి విషయాన్ని అవగతం చేసుకుని మార్గ దర్శకులుగా నిలువాలని ఆయన అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలు,ఆకాంక్షలను నెర వేర్చే విధంగా ప్రతి యువత ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని, చదువు భవిష్యత్కు,సమాజహితం కోసం ఉపయోగపడే విధం గా ఉండాలే కానీ ఉద్యోగాల కోసమే ఉండకూడదని,పొంచి ఉన్న ప్రమాదాలను గుర్తించి మంచి మార్గాలను ఎంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామీణ క్రీడా కారులను ప్రోత్సహిం చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు.గ్రామీణ క్రీడలు, క్రీడాకారులను గత ప్రభుత్వాలు విస్మరించాయన్నారు.ఎంతో ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించకపోవడంతో క్రీడల పట్ల ఆసక్తి తగ్గిపోయిందన్నారు.




కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ క్రీడాకారులతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధా న్యత ఇస్తూ ప్రోత్సహం అందిస్తున్నారని ఆయన తెలిపారు. క్రీడాకా రుల్లోని క్రీడానైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది అని ఆయన అన్నారు. ప్రతిభను గుర్తించి ప్రాధాన్యత ఇవ్వడం బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేలా క్రీడాకారు లకు ఎల్లప్పుడు అండగా ఉంటామని,వారికి సంపూర్ణ సహకారం అంది స్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కిషోర్ కుమార్,డీఎస్పీ వెంకటేశ్వర రెడ్డి,ఎంపీపీ కవిత రెడ్డి, సిఐలు ఆంజనేయు లు,రామ కృష్ణారెడ్డి, ఎస్సైలు,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, అధికారులు ప్రజాప్రతి నిధులు,పట్టణ కౌన్సిలర్లు, పుర ప్రముఖులు, విద్యార్థులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడులో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల ఏర్పాటు

- పర్మిషన్ ఏడో తరగతికే - అడ్మిషన్లు 10 వరకు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు







నల్గొండ, జూన్ 12 (మనం న్యూస్) ః గుర్రంపోడు మండల కేంద్రంలో ప్రభుత్వానిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలను నిర్వహిస్తున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం మూతపడిన ఉషోదయ స్కూల్ పేరును గౌతమి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పేరుతో మళ్లీ ప్రారంభించడానికి యజమాన్యం ప్రయత్నాలు ప్రారంభించింది. స్కూల్ పర్మిషన్ ఏడవ తరగతి వరకు మాత్రమే ఉంటే పదవ తరగతి వరకు అడ్మిషన్లు తీసుకుంటున్నారు. గౌతమి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పేరు మీదుగా బ్రోచర్లు, పోస్టర్లు ముద్రించారు. గుర్రంపోడు నాంపల్లి చండూరు మండలాల్లో స్కూల్ యజమాన్యం ఎంపిక చేసిన పిఆర్వోలు ఇంటింటికి తిరుగుతూ బ్రౌచర్లు అందజేస్తున్నారు. ప్రధానమైన ప్రాంతలలో పోస్టర్స్ అంటి స్తున్నారు. గత సంవత్సరము లేని పాఠశాల ను ఉన్నట్టు క్రియేట్ చేస్తున్నారు. గత సంవత్సరంతో పాఠశాలలోని విద్యార్థులకు టెన్ జీపీఏ మార్కులు వచ్చాయని ఆ పాఠశాల యజమాని ప్రచారం చేసుకుంటుంది. గత సంవత్సరము లేని పాఠశాలలో 10 జిపిఏ మార్కు లు ఎలా వచ్చాయి అని తల్లిదండ్రులు అడుగు తున్నారు. ఈ పాఠశాల కు సంబందించిన వివరాలు విద్యాశాఖ అధికారులను అడిగిన సమాధానం లేదు. పాఠశాల భవనం కూడా శిథిలావస్థకు చేరి ఉంది. గాలి దుమారానికి రేకులు కొన్ని ఎగిరిపోయాయి. గోడలకూడా ఎప్పుడో కట్టినవి కాబట్టి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. ఆ మైదానంలో నడిచిన నవోదయ పాఠశాల పైననే అనేక అభియోగాలు వచ్చాయి. మళ్లీ ఇప్పుడు గౌతమి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పేరుతో తీసుకొ చ్చిన ఈ పాఠశాల పరిస్థితి కూడా అదే విధంగా ఉందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

### శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

# మహోత్సవంలో పాల్గొన్న ఎంఎల్ఏ



కోదాడ, జూన్ 12 (మనం న్యూస్) ః తెలంగాణ సంస్కతి సాంప్ర దాయాలకు జాతరలు నిదర్శనం అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం కోదాడలోని కొమరబండ గ్రామంలో శ్రీ శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందని ఆయన అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ప్రాంతాలు, వర్గాల వారీగా జరిగే జాతర లకు ప్రభుత్వ ప్రాధాన్యత లభించింది అన్నారు.మతాలకు అతీతంగా ప్రభు త్వమే కార్యక్రమాలు నిర్వహించడం అనేది తెలంగాణ లో మినహా మరెక్కడా లేదన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు.దేవాలయాల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంపేట ఉపేందర్ గౌడ్,మామిడి రామారావు, సీతయ్య, వీరబాబు,బత్తుల కిట్టు, నాగేశ్వరావు, సర్వయ్య, వెంకన్న,కొర్ర పిడతల నాగరాజు, అఖిల్,లిం గరాజు, సైదులు,యాదవ కుల పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

- తెలంగాణ పోలీసు సేవలు బేష్
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2కే రన్





హుజూర్‌నగర్,జూన్12, మనంన్యూస్ః తెలంగాణ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2కేర న్ ప్రొగ్రాం స్థానిక ఇందిరా చౌరస్తా నుండి గాంధీపార్క్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శానం పూడి సైదిరెడ్డి పాల్గొని మాటాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ రాష్ట్రం అవతరించి 9సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికి తెలియబరుస్తూ నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలంగాణ పోలీసు శాఖ సేవలు బేష్ అని రాష్ట్రంలో ఎక్కడ ఏ మారుమూల ప్రాంతంలో క్రైమ్ జరిగిన తక్షణమే గుర్తించే అత్యాధునిక టెక్నాలజీ, సీసీ కెమెరాలు ఏర్పాటు, తెలంగాణ రాష్ట్రంలో అన్ని పోలీసు స్టేషన్‌ల్లో ఏర్పాటు చేసి కేసులను సత్వరంగా పరిష్కరిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ లేవన్నారు. పోలీసు శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌లో ప్రజాప్రతినిధులు, యువతి యువకులు, అధికారులు పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం గాందీపార్క్ సెంటర్‌లో నిర్వహించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో దశాబ్ది ఉత్సవాల కన్వీనర్ డీపీవో యాదయ్య, సీఐ రామలింగారెడ్డి, 7మండలాల ఎస్ఐలు, మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపీడీవోలు, తహశీల్దార్‌లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల నిర్వహకులు పాల్గొన్నారు.

## 2కె రన్ విజయవంతం





హాలియా, జూన్ 12(మనం న్యూస్)ః తెలం గాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవా ల్లో భాగంగా పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న తెలంగాణ 2ఓ రన్ ని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ప్రారం భించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ గడిచిన తొమ్మిది సంవత్సరాలలో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ గారికి ప్రతి ఒక్కరూ వెన్నుదన్నుగా నిలిచి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఎంతో ఉందని కష్టపడే వారికి వెన్నుదన్నుగా నిలిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టించే విధంగా దోహదపడుతుందని అన్నారు. అనంతరం 2కే రన్‌లో పాల్గొని విజేతలైన వారికి మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, మార్కెట్ చైర్మన్లు జవాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, వివిధ మండలాల మండల అధ్యక్షు లు, కార్యదర్శులు, పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు, మార్కెట్ డైరెక్ట ర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు,కౌన్సిలర్లు,కో ఆప్షన్ నెంబర్లు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు,ఎంపీటీసీలు, సర్పంచులు, యువతి, యువకులు, విద్యార్థులు, పోలీస్ శాఖ సిబ్బంది, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, సిఐ లు గాంధీ నాయక్, బిసన్న తోపాటు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



నాగార్జునసాగర్, జూన్ 12 (మనం న్యూస్) ః పాలిటెక్నిక్ కళాశా లల్లో ఈ నెల 14 నుంచి అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించనున్నట్లు నాగార్జునసాగర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 14 నుంచి 29 వరకు మొదటి విడుత, జూలై 1 నుంచి 10 వరకు రెండో విడుత, జూలై 7 నుంచి 15 వరకు స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అడ్మిషన్ ప్రక్రియ విధానంపై ఈ నెల 13 నుంచి 7వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఉత్సాహభరితంగా తెలంగాణ రన్



సిరిసిల్ల టౌన్, జూన్ 12 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రన్ కార్యక్రమం జిల్లా కేంద్రంలో ఉత్సాహభరితంగా సాగింది. సోమవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం నేతన్న చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు తెలంగాణ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అతిథులతో కలిసి నేతన్న చౌరస్తా వద్ద జెండాను ఊపి ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువతీ, యువకులు, పోలీస్ సిబ్బంది, 17 వ బెటాలియన్ సిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలుపు రంగు టీ షర్టులను ధరించి, పెద్ద ఎత్తులో తెలంగాణ రన్ లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గత పదేండ్లలో సాధించిన ప్రగతిని దేశ నలుమూలలా తెలియజేసేలా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య రక్షణకు వ్యాయామం చేయడం ముఖ్యమని, యువత మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండడానికి వాకింగ్, వ్యాయామం, యోగ ప్రతి నిత్యం చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. యువత చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. తెలంగాణ రన్ లో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ వ్యాయామం, క్రీడల ద్వారా మానసికోల్లాసం కలుగుతుందన్నారు. అందరికీ ఫిట్ నెస్ చాలా ముఖ్యమని, తెలంగాణ రన్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీస్ శాఖకు, భారీ సంఖ్యలో వచ్చిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 22 వ తేదీ వరకు రోజుకో కార్యక్రమం నిర్వహిం చుకుంటున్నా మన్నారు. దశాబ్ది వేడుకల స్ఫూర్తితో మరో దశాబ్ద కాలానికి ప్రణాళిక వేసుకోవచ్చని తెలిపారు. వ్యాయామం చేయడం ద్వారా ప్రతీ ఒక్కరికీ మానసిక, శారీరక ఫిట్ నెస్ కలుగుతుందన్నారు. రాష్ట్ర టెక్స్ టైల్, పవర్ లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు, అభివృద్ధి ప్రదాత కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని, ప్రగతి ప్రస్థానాన్ని ప్రజలందరికీ క్షేత్ర స్థాయిలో తెలియజేయాలని అన్నారు. ఈరోజు నిర్వహించిన తెలంగాణ రన్ లో పాల్గొన్న సందర్భంగా రాష్ట్ర ఉద్యమ సమయంలో నిర్వహించిన రన్ ఫర్ తెలంగాణ అనే కార్యక్రమం గుర్తుకు వచ్చిందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అకునూరి శంకరయ్య మాట్లాడుతూ జరిగిన అభివృద్ధిని క్షేత్రస్థాయిలో తెలిపేలా, దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతీ మనిషికి శారీరక శ్రమ తప్పనిసరి అని, ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం ఖచ్చితంగా చేయాల్సిందే అని అన్నారు. ఇనుప కండలు ఉన్న వారు వంద మంది ఉంటే దేశం యొక్క రూపు రేఖలు మార్చవచ్చని స్వామీ వివేకానంద ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించాలనే కాంక్షతో ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఫ్రెండ్లీ గవర్నమెంట్, ఫ్రెండ్లీ పోలీసింగ్ రాష్ట్రంలో కొనసాగుతుందని ఆయన అన్నారు. అనంతరం రన్ లో పాల్గొన్న వారందరికీ మెడల్స్ అందజేశారు.

**: ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్లకార్డులు :**

తెలంగాణ రన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో మహిళల రక్షణకు, మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలియజేస్తూ, వినూత్నంగా రూపొందించిన ప్లకార్డులు తెలంగాణ రన్ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, 17 వ బెటాలియన్ ఇంఛార్జి కమాండెంట్ జయరాజు, జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఉపేందర్ రావు, అసిస్టెంట్ కమాండెంట్ పార్థసారథి రెడ్డి, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, మొగిలి, వెంకటేష్, రజినికాంత్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## కమిషన్ కోసమే బండి సంజయ్ స్మార్ట్ సిటీ పనుల పరిశీలన

- సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్

కరీంనగర్, జూన్ 12 (మనం న్యూస్): కమిషన్లు రాబట్టుకోవడానికే కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ సోమవారం స్మార్ట్ సిటీ పనులను పరిశీలించారని సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. ఎంపీగా గెలిచిన నాలుగు సంవత్సరాల తర్వాత స్మార్ట్ సిటీ పనులు ఆయనకు గుర్తుకొచ్చాయని, ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని బండి సంజయ్ స్మార్ట్ సిటీ పనుల బాట పట్టారని, స్మార్ట్ సిటీ పనులు జరుగుతున్న ఇన్ని రోజులు ఎందుకు బండి సంజయ్ ఎందుకు సందర్శించలేదని ప్రశ్నించారు. నగరంలోని 51 డివిజన్‌లో డ్రైనేజీ నుండి మురికి నీరు రోడ్డు పైకి రావడాన్ని రవీందర్ సింగ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పనుల్లో డ్రైనేజీల నిర్మాణం ప్రణాళిక బద్ధంగా జరగలేదని. డ్రైనేజీలు కట్టకుండానే రోడ్లను నిర్మాణం చేయడం వలన డ్రైనేజీలన్నీ కూడా పొంగి పొర్లుతున్నాయన్నారు. దాని ద్వారా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్ మాత్రం నాణ్యత లేకుండా స్మార్ట్ సిటీ పనులను చేపట్టి బిల్లులు తీసుకున్నారన్నారు. నగరంలో స్మార్ట్ సిటీ పనుల్లో ఎక్కడ కూడ నాణ్యత లేదని, ఎసిబి అధికారులు కానీ ఇతర దర్యాప్తు సంస్థలు గాని ఈ స్మార్ట్ సిటీ పనుల మీద విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా నాయకులు పెండ్యాల మహేష్, కేమసారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డికి తప్పిన ప్రమాదం

- బైక్ ను తప్పించబోయి చెట్టును ఢీ కొన్న వాహనం



శంకరపట్నం, జూన్ 12 (మనం న్యూస్): రాష్ట్ర శాసన మండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న 2కె రన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కు వెళ్తుండగా శంకరపట్నం మండలం తాడికల్ శివారులోని జాతీయ రహదారి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కౌశిక్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనానికి సమీపంలోకి బైక్ రావడంతో కౌషిక్‌రెడ్డి ప్రయాణిస్తున్న ఫార్చునర్ వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టింది. వాహనంలో బెలూన్లు ఓపెన్ కావడంతో ఆయనతో పాటు అందులో ప్రయాణిస్తున్న వారికి ప్రమాదం తప్పినట్టయింది. అక్కడి నుండి ఎమ్మెల్సీ మరో కారులో హుజురాబాద్ కు బయలుదేరారు. స్వల్ప గాయాలైన బైక్ మీద ప్రయాణిస్తున్న రైతును 108లో హుజురాబాద్ ఆసుపత్రికి తరలించారు.

## జూన్ 19వరకు ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

- ఐటిఐ ప్రిన్సిపాల్ నరసింహచారి



పెద్దపల్లి, జూన్ 12 (మనంప్రతినిధి): ఐటిఐలో ప్రవేశాలకు దర ఖాస్తు చేసుకునే గడువు తేదీ జూన్ 19వరకు పొడిగించినట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ నరసింహచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థ లలో ఆగష్టు 2023-24 విద్యా సంవత్సరం మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తు తేదీ జూన్ 19వరకు పొడగిం చామని, అభ్యర్థులు ఆన్‌లైన్ లో ఐటిఐ.తెలంగాణ.జీవోవీ.ఇన్ వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకో వాలని అన్నారు. ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకో వాలని ఐటిఐ ప్రిన్సిపాల్ నరసిం హచారి ఆప్రకటనలో పేర్కొన్నారు.

## తాడికల్‌లో మూడు కాళ్లతో వింత కోడి లభ్యం



శంకరపట్నం, జూన్ 12 (మనం న్యూస్): శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో మదీనా చికెన్ సెంటర్‌లో వింత కోడి మూడు కాళ్లతో కనువిందు చేస్తుంది. తాడికల్ మదీనా చికెన్ సెంటర్ నడిపిస్తున్న మొహమ్మద్ ఇజాజ్ షాప్‌కు మూడు కాళ్ల కోడి రావడంతో ఆశ్చర్యాన్ని గురయ్యారు. ఆ వింతను చూడడానికి చాలామంది తరలివచ్చారు.

## కరీంనగర్ అభివృద్ధి పనుల నిర్వహణలో అనుమానాలను నివృత్తి చేయాలి

- కొందరు అధికారులు అధికార బిఆర్ఎస్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు
- బిజెపి కార్పొరేటర్ల పట్ల వివక్ష తగదు
- కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్



కరీంనగర్ బ్యూరో, జూన్ 12 (మనం న్యూస్):''రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలకు తావులేకుండా కరీంనగర్ ను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మేము సహకరిస్తుంటే...మీరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఎలా? అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు నిస్వార్థంగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందనే విషయాన్ని గుర్తుంచుకుని వ్యవహరించాలి. అభివృద్ధి పనుల విషయంలో ప్రజల్లో అనేక అనుమానాలున్నాయి. వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ కుమార్ అన్నారు. మహజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా సోమవారం కరీంనగర్ లోని టవర్ సర్కిల్ వద్ద వికాస్ తీర్థ్ స్కీం కింద జరుగుతున్న స్మార్ట్ సిటీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు పలు ఫిర్యాదులు చేశారు. లైట్లు వెలగడం లేదని, వర్షం వస్తే నీళ్లు నిల్వ ఉండి పోతున్నాయని, డ్రైనేజీ పొంగుతోందని పలువురు సమస్యలను ఎంపి దృష్టికి తీసుకువచ్చారు. పనులు సరిగా జరగడం లేదని, నాణ్యత లేదని పేర్కొన్నారు. దీంతో అక్కడే ఉన్న అధికారులను పిలిచి వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని సంజయ్ సూచించారు. స్మార్ట్ సిటీ పనుల్లో జాప్యం, నాణ్యత లోపించడం వంటి అంశాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలకు తావులేకుండా కరీంనగర్ ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో తాము సహకరిస్తుంటే.. మీరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తారా?''అని ప్రశ్నించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు నిస్వార్థంగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందనే విషయాన్ని గుర్తుంచుకుని వ్యవహరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం బిజెపి కార్పొరేటర్ల విషయంలో వివక్ష చూపుతోందని, నిధులివ్వడం లేదన్నారు. చాలా మంది అధికారులు కష్టపడి చేస్తున్నారని, కానీ కొందరు అధికారుల తీరు సరిగా లేదన్నారు. రాష్ట్రంలోని పలువురు అధికారులు అధికార బిఆర్ఎస్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని బండి ఆరోపించారు. బిజెపి కార్పొరేటర్లు ప్రజా పనుల కోసం వెళ్తే పట్టించుకోవడం లేదన్నారు. తాను ఇప్పటికే ఈ విషయంపై కలెక్టర్ సహా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ట్లు, మరోసారి ఇట్లా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదంటూ మండిపడ్డారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేసే మేధావులను కలవడం, కేంద్ర అభివృద్ధి పనులను పరిశీలించడం, వివిధ మోర్చాలతో సమావేశం నిర్వహించడం, మోదీ 9 ఏళ్ల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మహజన్ సంపర్క్ అభియాన్ ముఖ్య ఉద్దేశమన్నారు. అందులో భాగంగానే టవర్ సర్కిల్ లో స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించినట్లు చెప్పారు. పార్టీలతో సంబంధం లేకుండా అన్ని రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం నిధులిస్తోందన్నారు. అందులో భాగంగానే కరీంనగర్, వరంగల్ నగరాలను స్మార్ట్ సిటీ పథకం కింద నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.




## దశాబ్ది ఉత్సవాల పేరిట ఆర్భాటాలెందుకు ?

- ఉద్యమ ఆకాంక్షలు ఏం నెరవేర్చారో మొదట ఆత్మవిమర్శ చేసుకోండి..
- స్తంభంపల్లిలో విత్తనాల ఫ్యాక్టరీ పెట్టి ప్రజల ప్రాణాలతో ఆటలాడుతారా..?
- ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలి
- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, జూన్ 12 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాటాలెందుకు చేస్తోందని. ఉద్యమ ఆకాంక్షలు ఏమేరకు నెరవేర్చారో బిఆర్ఎస్ నాయకులు మొదట ఆత్మ విమర్శ చేసుకోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పేరిట సంబరాలు చేసుకోవడం కాకుండా, ప్రభుత్వాన్ని స్థబ్దతతో నడిపే ప్రయత్నం చేయాలని సూచించారు. ధర్మారం మండలం స్తంభంపల్లిలో విత్తనాలు ఫ్యాక్టరీ ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలతో ఆడుకునే యత్నాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం యత్నాలు సాగిస్తోందని ఆరోపించారు. ఇదే ప్రాంతంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ప్రారంభించే యత్నాలు సాగిస్తోన్న ప్రభుత్వం మొదటగా స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించాలని సూచించారు. స్తంభంపల్లి ప్రాంతంలో ఇతర ఫ్యాక్టరీల స్థాపన గురించి ఆలోచించకుండా చక్కెర ఫ్యాక్టరీ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 60 వేల కోట్ల రూపాయలున్న అప్పు, ఇప్పుడు 5లక్షల60వేల కోట్లకు చేరిందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దళితులకు 15వేల700 కోట్ల రూపాయల బడ్జెట్ కు శాసనసభలో ఆమోదం లభించినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల్లో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు ఇవ్వని రాష్ట్రము దేశంలో తెలంగాణ ఒక్కటేనన్నారు. సర్వం వైఫల్యాలమయమైన బిఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు ఎవరి కోసం చేస్తుందో. ఏం సాధించిందో ప్రజలకు తెలియపర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## శారీరక ధృడత్వంతో మానసిక ప్రశాంతత..



- శాంతి భద్రతల పరిరక్షణతో రాష్ట్రానికి అధిక పెట్టుబడులు..
- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, జూన్ 12 (మనంప్రతినిధి): యువత శారీరక ధృడత్వం సాధించగలిగితే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఫిట్‌గా ఆరోగ్యంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పెద్దపల్లి ఐటిఐ నుండి జెండా కూడలి, కమాన్ కూడలి నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు సోమవారం తెలంగాన 2కే రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యేదాసరి మనోహర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ, పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్‌లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి 9ఏళ్లు పూర్తి చేసుకొని 10వ సంవత్సరంలో అడుగు పెడుతున్న నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఉత్సవాలలో భాగంగా యువతను భాగస్వామ్యం చేస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ 2కే రన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో అనేక అవరోధాలు, అవమానాలు ఎదురైనప్పటికి దృఢ సంకల్పంతో లక్ష్యం దిశగా ప్రణాలు పనంగా పెట్టి నిరహార దీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మన పోలీసు వ్యవస్థను అగ్రగామిగా తీర్చిదిద్దిందని ఎమ్మెల్యే అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధించామని, గ్రామల స్వరూపం మారిపోయిందని, నీటి కష్టాలు తొలగిపోయాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం సాధించిన అభివృద్ధి ఫలాలు అందుకునే దిశగా యువత ధృఢంగా, ఆరోగ్యవంతంగా ఉండాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని, హెల్తీ బాడి హెల్తీ మైండ్ ఉంటుందని దీనివలన నిర్దేశించుకున్న లక్ష్యసాధన సులువుఅవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనా రాయణ మాట్లాడుతూ తెలంగాణ 2కే రన్ కార్యక్రమం ద్వారా యువత కు ఫిట్‌నేస్ పై దృష్టి సారించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దృడత్వంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, దీని వలన మన జీవితంలో ఏర్పాటు చేసుకున్న లక్ష్యసాధనకు ఉపయోగ పడుతుందని ఆయన తెలిపారు. పెద్దపల్లి ఏసీపి ఎడ్ల మహేష్ మాట్లాడు తూ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ 2కేరన్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్క యువకులు చివరి వరకు తెలంగాణ రన్ పూర్తి చేసి జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద రన్ పూర్తిచేసినట్లు సెల్ఫీ తీసుకోవాలని ఆయన సూచిం చారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి, సీఐ ప్రదీప్ కుమార్, ఎస్సై మహేందర్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి జే.భాస్కర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మనం కావలెను
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో స్టాఫ్ రిపోర్టర్లు & రిపోర్టర్లు గా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగు భాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
1. ఆదిలాబాద్
2. మంచిర్యాల
3. కొమురం భీం ఆసిఫాబాద్
4. నిర్మల్
5. నిజామాబాద్
6. కామారెడ్డి
పైన పేర్కొన్న జిల్లాలలో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు రిపోర్టర్లు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
మనం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
ఇ.నెం. 1-6-169, మమత థియేటర్ ప్రక్కన, కలెక్టరేట్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకు సంప్రదించగలరు
కె. తిరుపతి రెడ్డి
సెల్ : 83339 98076

# బంగారు తెలంగాణ సాధించాలంటే ఆరోగ్యవంతులుగా ఉండాలి

- నడక అన్ని విధాలుగా మేలు : కలెక్టర్



మహబూబాబాద్, జూన్, 12 (మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బంగారు తెలంగాణ సాధించేందుకు మన మందరం ఆరోగ్య వంతులుగా అన్ని రంగాలలో ఉన్న అన్ని వర్గాల వారిని కలుపుకొని పోయే విధంగా ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ 2కె రన్‌లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. సోమవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం నుండి మదర్ థెరిస్సా విగ్రహం వరకు నిర్వహించిన తెలంగాణ రన్ ను జిల్లా కలెక్టర్ శశాంక, జడ్పి చైర్మ న్ అంగోత్ బిందు , ఎస్పీ శరద్ చంద్ర పవార్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే బాణోత్ శంకర్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా రన్ లో పాల్గొన్న వారిచే జంబా డాన్స్ చేయించి రన్ లో పాల్గొన్న వారికి ఉత్సాహాన్ని అందించారు.నడక అన్నివిధాల మేలు చేస్తుందని, దైనందిన కార్య క్రమాలతో వత్తిడి పెంచుకొని ఆరోగ్యం అశ్రద్ధ చేయడం తగదన్నారు. నడకతో మానసిక ఉల్లాసాన్ని పెంచుకొని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యా లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. జడ్పి చైర్మన్ అంగోత్ బిందు మాట్లాడుతూ...తెలంగాణ అన్ని రంగాలలో దేశంలోనే ఆదర్శం గా నిలిచిందన్నారు. మరింత ముందుకు పోతూ ఆరోగ్యంతో జీవన ప్రమాణాలను పెంచుకోవాలన్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లా డుతూ...ఫిట్ నెస్ వలన ఉల్లాసంగా ఉంటామని మానసికంగా, శారీర కంగా ఆరోగ్యంగా ఉండి ఎక్కువ కాలం మనుగడ సాధిస్తామన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ... ఫ్రెండ్లి పోలీస్ పేరుతో ప్రజలకు దగ్గరవ్వడమే గాక ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని ప్రజా సేవలో భాగస్వామ్యం అంది స్తున్నద న్నారు. యువతను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు పలు కార్యక్ర మాలు నిర్వహిస్తూ మానసికంగా శారీరకంగా ఉత్తజపరుస్తూ ఉండడం అభినందించాల్సిన విషయమన్నారు. యువతకు డప్పులతో , డి.జె. సౌండ్ సిస్టంతో ఊపు నివ్వగా కోలాటంతో ర్యాలీకి ఊపు నిచ్చారు. నర్సింగ్ కళాశాల విద్యార్థినులు పాల్గొని ర్యాలీని ఉత్తేజపరచారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కొమరయ్య, మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి అనిల్, క్రీడాకారుల అసోసి యేషన్‌లు , పట్టణ, నియోజక వర్గ ప్రజలు, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 14 నుండి పోలీస్ ఉద్యోగార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్

- ఎస్పీ శరత్ చంద్ర పవార్



మహబూబాబాద్ జూన్ 12(మనం ప్రతినిధి): పోలీస్ ఉద్యోగాల కోసం రాత పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయుట కోసం రాష్ట్ర పోలీస్ రిక్రూటమెంట్ బోర్డ్ వారు మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు సంబంధించి 7034 మంది ఉద్యోగార్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ జూన్ 14వ తేది నుండి 26వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జూన్ 14వ తేది నుండి 26వ తేదీ వరకు 11 రోజుల పని దినములలో ప్రతిరోజూ 600 మంది ఉద్యోగా ర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయుటకు జిల్లా పోలీస్ యంత్రాంగం సంసిద్ధంగా ఉందన్నారు. వెరిఫికేషన్ కోసం వచ్చే అభ్యర్థులు తమకు నిర్దేశించిన తేదీలలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 9:00 లకు హాజరు కావాలని ఎస్‌పి తెలిపారు. అభ్యర్థులు తమ వద్ద ఉన్న అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్స్ అయిన కులధృవీకరణ, సర్టిఫికేట్ ఇడబల్యూఎస్,ఏజెన్సీ ఏరియా సర్టిఫికేట్లు,ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్స్, జనన ధృవీకరణ పత్రం, బోనఫైడ్ పత్రం,లోకల్/ నాన్ లోకల్ రెసిడెన్షియల్ సర్టిఫికేట్ నాన్ క్రిమిలయర్ సర్టిఫికేట్,ఎక్స్ సర్వీస్ మెన్ సర్టిఫికేట్, ఎంఎస్పి సర్టిఫికెట్, స్పోర్ట్స్ సర్టిఫికేట్, ఎన్ సిసి,సర్వీస్ సర్టిఫికేట్ డ్రైవింగ్ లైసెన్స్ అప్లికేషన్ ఫార్మ్ లో జత పరిచిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తోపాటు వాటి జీరాక్స్ కాపీలు తీసుకొని సకాల ములో హాజరు కావాలని ఎస్పీ కోరారు. ఉదయం పూట 300 మంది మధ్యాహ్నం 300 మంది మొత్తం రోజుకు 600 మందికి గాను ఏర్పాటు చేసిన 10 కౌంటర్లలో 11 రోజులపాటు తమకు నిర్దేశించిన తేదీలలో అద్యర్తులకు వెరిఫికేషన్ చేయబడుతుందని అన్నారు.అభ్యర్థులు అంద రూ సకాలంలో అన్ని పత్రములతో వచ్చి జిల్లా పోలీస్ సిబ్బందికి సహకరించాలని మ ఎస్పీ కోరారు.

## సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి చిత్రపటాలకు పాలాభిషేకం



తొర్రూరు, జూన్12 ( మనం న్యూస్): జర్నలిస్టుల సొంతింటి కల ను నెరవేర్చిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావుకు రుణపడి ఉంటామని ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీని వాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్, జలగం శేఖర్ లు పేర్కొన్నారు.తొర్రూరు లో జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడాన్ని హర్షిస్తూ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సోమ వారం డివిజన్ కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రివర్యులు దయాకర్ రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల స్థితిగతులు గుర్తించి, వారి బతుకులు బాగుపడాలని మనస్ఫూర్తిగా కోరుకున్న ఏకైక వ్యక్తి మంత్రి దయాకర్ రావు అని తెలిపారు. జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన సొంతింటి కలను సాకారం చేసిన మనసున్న మనిషి మంత్రి దయన్న అని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జర్నలిస్టులకు ఇండ్లు కేటాయించిన ఘనత మంత్రి దయన్నకే దక్కిందన్నారు. నియోజకవర్గంలోని ముఖ్య మండల కేంద్రమైన తొర్రూరులోని పాత్రికేయులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి ఇచ్చిన మాటకు మంత్రి కట్టుబడ్డారని గుర్తు చేశారు. తొలి దశలో 40 మందికి కేటాయించగా, రెండవ విడతలో మరికొంతమందికి ఇండ్లు రానున్నాయని, ఎవరు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆరోగ్యకార్డు ద్వారా కార్పొరేట్ దవాఖానల్లో చికిత్స సౌకర్యం కల్పిస్తున్నదని, అక్రెడిటెడ్ జర్నలిస్టులకు బస్ పాస్, రూ.5లక్షల బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందని చెప్పారు...హెచ్ఎంటీవీ ఛానల్ లో పనిచేసి అకాల మరణం చెందిన సుదగాని.సుధాకర్ కు గతంలో జర్నలిస్టుల పక్షాన ఆర్థిక సాయం అందించామని, జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు మంత్రి దయాకర్ రావు సుధాకర్ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించి మానవత్వం చాటుకున్నాడని గుర్తు చేశారు......కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు దేవరకొండ కృష్ణ ప్రసాద్, బిజ్జాల వెంకటరమణ, మేరుగు రమేష్ గౌడ్, కృష్ణ. లకావత్ యాదగిరి నాయక్, తాటికొండ సదాశివరావు, కొయ్యడ సాంబశివ. గిరి కత్తుల శ్రీనివాస్, చౌడవరపు రాము, నారాయణ రాజు, కృష్ణ, ఆకుతోట యాకన్న, ఇమ్మడి రాంబాబు, పంజాల శ్రీకాంత్,, శంకర్, పల్లె ఏకాంతం, పంజాల శ్రీకాంత్, భాస్కర్, నిమ్మల రవి, ఎడ్ల మహేష్, రామ్మూర్తి, వీరన్న తో పాటు 40 మంది జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

## అమిత్ షా బహిరంగ సభను జయప్రదం చేయండి



తొర్రూర్ ,జూన్ 12 (మనం న్యూస్) : ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన 9 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజేపీ చేపట్టిన మహాజన్ సంపర్క అభియాన్ లో బాగంగా ఈ నెల 15వ తేదీన ఖమ్మం లో జరిగే అమిత్ షా సభకు బీజేపీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందు పట్ల సత్యపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూర్ లో తొర్రూరు అర్బన్, రూరల్ ,పెదవంగర ,రాయపర్తి మండలాల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సత్యపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచం నలుమూలల వ్యాపింపజేస్తూ భారత్‌ను విశ్వ గురువు స్థానంలో నిలిపేందుకు అహ ర్నిశలు కృషి చేస్తున్నారు అని తెలిపారు. నరేంద్ర మోడీ సమర్ధ నాయ కత్వంలో భారత్ ప్రపంచంలో అగ్రగామిగా నిలిచింది అని తెలిపారు. కరోనా విపత్తుతో ప్రపంచ వ్యాప్తంగా అనేక అగ్ర దేశాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో అతలాకుతలం అవుతుంటే నరేంద్ర మోడీ నాయకత్వం లో భారత్ మాత్రం సురక్షితంగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉండడం వారి నిబద్ధతతకు నిదర్శనం అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుంది అని తెలిపారు. తెలంగాణ సమగ్రా భివృద్ధి కోసం ఎలాంటి వివక్ష లేకుండా అధిక శాతం నిధులు మంజూరు చేసి అందుకుంటున్నారు అని తెలిపారు. తెలంగాణకు ఇటీవలే 12 మెడికల్ కళాశాలలు మంజూరీ చేయడం తెలంగాణ అభివృద్ధి పట్ల తమ చిత్త శుద్ధికి నిదర్శనం అని తెలిపారు. లక్ష మందితో అమిత్ షా బహిరంగ సభ కు తరలించడానికి ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఖమ్మం సభ రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు సంభవించే అవకాశం ఉందని, రాష్ట్రంలో బీజేపీ నివురుగప్పిన నిప్పులా ఉందని ఖచ్చితంగా రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లా శిక్షణా తరగతుల కన్వీనర్ పాకనాటి ధామోధర్ రెడ్డి, తొర్రూరు అర్బన్ ,రూరల్, రాయపర్తి మండలాల అధ్యక్షులు పల్లె కుమార్, బొచ్చు సురేష్,వడ్లకొండ రవి, జిల్లా నాయకులు రంగు రాములు,పరుపాటి రాం మోహన్ రెడ్డి,గడ్డం నరేందర్, అలిసేరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, నూనె అనిల్, ఎనగందుల శ్రవన్, వినయ్ శర్మ, సాయిని రవి, నవీన్, శివ, సంతోష్, యాకన్న, సురేష్, సాయి, శ్రీరాములు, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌లో దరఖాస్తుల స్వీకరణ



మహబూబాబాద్, జూన్ 12 (మనం ప్రతినిధి) : ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కె శశాంక అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, డేవిడ్ ల తో కలిసి ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో వచ్చిన ప్రజల దరఖాస్తులను వెంటనే పరి ష్కరించాలని సంబంధిత అధికారులనుఆదేశించారు. సోమవారంనాడు నిర్వహించిన గ్రీవెన్స్ లో వచ్చిన 97 దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికై కలెక్టర్ ఆదేశించారు.

## గౌడ కులస్తులకు బిసి రుణాల సౌకర్యం కల్పించాలి



గార్ల జూన్ 12(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ ఋణాలలో గౌడ కులస్తులను విస్మరించిందని తక్షణమే గౌడ కులస్తులకు బిసి ఋణ సౌకర్యం కల్పించాలని గార్ల గౌడ సంఘం అధ్యక్షులుగ మండ రవి గౌడ్ కోల కుమార్ గౌడ్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారంనాడు గౌడ కులస్తులకు బిసి ఋణ సౌకర్యం కల్పించాలని కోరుతూ గౌడ కులస్తులు స్థానిక నెహ్రూ సెంటర్ నుండి బయలుదేరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఎంపిడిఓ రవీందర్, డిప్యూటీ తహశీల్దారు వీరన్నలకు వినతిపత్రం అందించారు. అనంతరం గౌడ పెద్దలు మాట్లాడుతూ గౌడ కులస్తులకు బీసీ రుణాలతో పాటు ఏజెన్సీ ఏరియాలో నివసిస్తున్న కల్లుగీత కార్మికులకు గీత బీమా సౌకర్యం ,గతంలో సొసైటీలు ఉన్నట్లుగా ఏజెన్సీ ఏరియాలో కూడా సొసైటీలను పునరుద్ధరించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో గౌడులందరికి ఇచ్చినట్లు 50 సంవత్సరాలు పైబడిన వారికి ఏజెన్సీ ఏరియాలో పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు మండా రవి గౌడ్, కోల కుమార్ గౌడ్, సంఘం నాయకులు తోడేటి శ్రీనివాస్ గౌడ్, కత్తి సత్యం గౌడ్, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, కందు నూరి శ్రీను గౌడ్, మోతుకూరి సమ్మయ్య గౌడ్, బూర్న సతీష్ గౌడ్ , గార్ల ఉపసర్పంచ్ కందునూరి మహేశ్వరరావు గౌడ్, తోడేటి సత్యానారాయణ గౌడ్, కందునురి ఈశ్వర్ లింగం గౌడ్, నాని గౌడ్ నాగరాజు గౌడ్, అంబటి సమ్మయ్య గౌడ్, మోటపోతుల రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థకు మద్దతు ఇవ్వాలి



హుజూర్‌నగర్, జూన్ 12,మనం న్యూస్ : మహిళల హక్కుల పరిరక్షణకై పనిచేస్తున్న విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థకు మద్దతు ఇవ్వాలని విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు. హైదారాబాద్ బొరబండలో కీర్తిరెడ్డి ఫౌండేషన్, రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగాహెల్త్ క్యాంపు ఆమె పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులు తెలంగాణ గవర్నర్ తమిళసై, కేంద్రహోం శాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి ఏబీవీ ఫౌండేషన్ కార్యదర్శి కావ్యకిషన్‌రెడ్డిలకు విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా మహిళలకు పీరియడ్స్ సమయంలో అవసరమై కెమికల్స్ రహిత శానిటరీ న్యాప్‌కిన్స్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే విధంగా తమ సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటి చైర్మన్ భీమిరెడ్డి హైదారాబాద్ విన్నపం ఒక పోరాటం అధ్యక్షురాలు కల్పన, డా. శ్రీదేవి ఎస్ఎస్ చారిటబుల్ ట్రస్ట్, స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షురాలు జ్యోతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహంపై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించిన కేటీఆర్



ములుగు, జూన్ 12, మనం న్యూస్ : ములుగు జిల్లా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ పార్థివ దేహంపై రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను కప్పి నివాళులు అర్పించి, వారి అకాల మరణం పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

- మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామ చంద్రయ్య....వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి



తొర్రూర్, జూన్ 12 (మనం న్యూస్): దశాబ్ది ఉత్సవాల్లో భాగం గా తొర్రూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం కమిషనర్ సింగారపు కుమార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 13న మహిళా సంక్షేమం రామ ఉపేందర్ గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని అలాగే ఈనెల 16న పట్టణ ప్రగతిలో భాగంగా ఎల్ వై ఆర్ గార్డెన్లో నిర్వహించే సభకు పంచాయతీరాజ్ మరియు నీటిపారుదల శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరవుతారని కావున ఇట్టి కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంత చేయగలరని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, వార్డ్ కౌన్సిలర్లు గుగులోతు శంకర్, నాయకులు దొంగరి శంకర్, బిజ్జాల అనిల్,రవి, జంపా, సీనియర్ అసిస్టెంట్ కట్ట స్వామి తదితరులు పాల్గొన్నారు

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

- దివ్యాంగులకు ఆర్థిక భరోసా



పెద్దవంగర, జూన్ 12, (మనం న్యూస్) : వికలాంగులకు 3016 నుండి 4016 రూపాయల ఆసరా పెన్షన్ ను పెంచడం హర్షించదగ్గ విషయమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు. సోమవారం రోజున మండల కేంద్రంలో మండలంలో ఉన్నటువంటి వికలాంగులు కేసీఆర్, దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐలయ్య మాట్లాడుతూ వికలాంగులకు వెయ్యి రూపాయల పెన్షన్ పెంచిన ఘనత దేశంలో ఒక్క కేసీఆర్ కే దక్కుతుందని, ఏ రాష్ట్రంలో కూడా వికలాంగులకు 4016 రూపాయలు ఇవ్వట్లేదని, ఒక్క తెలంగాణలో మాత్రమే ఇస్తున్నామని కొనియాడారు, ఈ సందర్భంగా వికలాంగులతో కలిసి కేక్ కట్ చేశారు, వికలాంగులకు వెయ్యి రూపాయలు అదనంగా పెంచిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు దుంపల సమ్మయ్య, కోఆప్షన్ సభ్యులు ముజీబ్, కూకట్ల వీరన్న, జాటోత్ శ్రీనివాస్, ధరావత్ దేవేందర్, వికలాంగులు పంతులు, కాసాని అశోక్, శివరాత్రి సుగుణమ్మ, చింతల ఎల్లమ్మ, కందుల పద్మ, రాంపాక యాదయ్య, చిలుక సోమశేఖర్, జాటోత్ సీతారాం, జలగం సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో బహుజన్ వాలంటరీ ఫోర్స్ (బివిఎఫ్) శిక్షణా తరగతులు



గార్ల , జూన్ 12(మనం న్యూస్): ఇల్లందు నియోజకవర్గంలోని గార్ల మండలంలో బహుజన్ వాలంటరీ ఫోర్స్ (బివిఎఫ్) శిక్షణ తరగతులను బీఎస్పీ పార్టీ గార్ల మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. సోమవారంనాడు బివిఎఫ్ రాష్ట్ర కన్వినర్ రాకెష్ సమక్షంలో ఈ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఎస్పి ఇల్లందు ఇంచార్జ్ బాదావత్ ప్రతాప్ హాజరయి మాట్లాడుతూ బివిఎఫ్ సంస్థ ధూమపానం, మద్యపానం నుండి యువత దూరంగా ఉండాలని,యువతకు దశా దిశా నిర్దేశం చేస్తుందన్నారు. ఈ సంస్థ యువతి యువతులకు శిక్షణ తరగతులు, శరీరదృఢ్యం, వివిధ కాంపిటేటివ్ ఎగ్జామ్ ల ఫిజికల్ ఫిట్నెస్ కొరకు బాగా ఉపయోగపడుతుందన్నారు. నియోజకవర్గంలోని యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ గార్ల మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న, ఇస్లావత్ చిన్న, గాంధీ, జీవన్, వాసు, రామ్ కుమార్, వాగ్య, నరేష్ , సంపత్, మళ్లీ, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కవి సత్యనారాయణకు సత్కారం



ఖమ్మం కల్చరల్, జూన్ 12(మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో కవి సత్యనారాయణ కు సత్కారం లభించింది. ఆదివారం రాత్రి ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై జరిగిన కవి సమ్మే ళనం లో తెలంగాణ సాధన అమరుల త్యాగాలు గత తొమ్మిది సంవ త్సరాల కె సి ఆర్ పాలనలో ప్రగతిని కవి బుక్కా సత్యనారాయణ ఆలపించి అధికారుల ప్రశంసలు పొందారు. జిల్లా కలెక్టర్,విద్యాశాఖ అధికారి,పర్యాటక అభివృద్ధి అధికారుల చే నగదు ఘన సత్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కవులు సాధనాల వేంకట స్వామి నాయుడు,ప్రజాకవి లెనిన్ శ్రీనివాస్, రెంటాల చిన్న హుస్సేన్, శైలజ, భారతి,వసంత ,పుల్లయ్య,శంకర్ రెడ్డి,కాంతేశ్వర రావు తదితరులు సత్యనారాయణ ను అభినందించారు.

# భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం 3కే రన్ : ఐటీడీఏ పిఓ

భద్రాచలం, జూన్ 12(మనం న్యూస్): భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా అందరం కలిసికట్టుగా ఐకమత్యంగా ఉన్నారని, తెలియజేసేదే 3కే రన్ అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ అన్నారు. సోమవారం ఉదయం భద్రాచలంలోని జూనియర్ కాలేజీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 3కే రన్ లో ఏఎస్పీ పారితోష్ పంకజ్ , సిఆర్పిఎఫ్ కమాండెంట్ 141 బెటాలియన్ ప్రశాంత్ ధర్, ఇతర శాఖల ఉద్యోగులు ,అధికారులు,స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థిని, విద్యార్థులతో కలిసి 3కే రన్ ను ప్రారంభించి రన్ లో పాల్గొన్నారు. జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమై సాయిబాబా గుడి నుండి తిరిగి బ్రిడ్జి సెంటర్ వరకు 3కె రన్ చేసిన అనంతరం బ్రిడ్జి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పిఓ మాట్లాడుతూ ఈ రన్ వల్ల మనుషుల ఆరోగ్య స్థితిగతులు ఏ విధంగా ఉంటాయో తెలిసిపోతుందని, వయసు పైబడిన వృద్ధుల నుండి మొదలుకొని విద్యార్థినీ ,విద్యార్థుల వరకు ప్రతిరోజు వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం ఏ ఎస్ పి పారితోస్ పంకజ్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ద్వారా 3కే రన్ ప్రారంభించామని, ప్రతి రోజూ వ్యాయామం చేయాలన్నారు. త్రీ కే రన్ ముగింపు కార్యక్రమం సందర్భంగా బెలూన్లు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి ,అసిస్టెంట్ జుడిషియల్ మెజిస్ట్రేట్ సాంబ దుర్గ,141 సెకండ్ బెటాలియన్ కమాండెంట్ కమల్ వీర్ యాదవ్,సింగరాహవులు, సంజీవ్ భగత్, కృష్ణారెడ్డి, ఇంటిలిజెంట్ ఎస్ఐ యాకూబ్ ,మునికృష్ణ ,శ్రీనివాస్ ,స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ ,జేడీఎం హరికృష్ణ మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న తాటి

దమ్మపేట, జూన్ 12(మనం న్యూస్) : మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలందరూ నిత్య సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో జష్ట సత్యనారాయణ చౌదరి సుంకవల్లి వీరభద్రరావు





బండారి శ్రీను తదితరులు పాల్గొన్నారు. పుష్పాలంకరణ వేడుక లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటిమండలంలోని మల్కారం గ్రామంలో నూతలపాటి శివకుమార్ రమ్య దంపతుల కుమార్తె పుష్పాలంకరణ వేడుకలో పంచ కట్టు వేడుకలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాటి వెంట ప్రసాద్ ఉన్నారు.

## వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణకై దరఖాస్తుల ఆహ్వానం

- సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్




మణుగూరు జూన్ 12 (మనం న్యూస్) : సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణకై ప్రత్యేకించి ఓసిలలోడం' ఎర్ ఆపరేటర్లుగా ట్రైనింగ్ ఇచ్చేందుకు శిక్షణ తరగతులు నిర్వహించాలని నిర్ణయించామని సింగరేణి మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక త్రైమాసికంలో 50 మంది అభ్యర్థులతో ఒక బ్యాచ్ కు ప్రాథమిక శిక్షణ తరగతులను నిర్వహించనున్నామని, శిక్షణ పొందుటకు కావలసిన అర్హతలు కనీస విద్యార్హత 10వ తరగతి చదివి ఉండాలని, అభ్యర్థుల వయస్సు 18-35 సం. రాల మధ్య ఉండాలి.(పై అర్హతలో ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు సడలింపులు ఉంటాయి). హెవి గూడ్స్ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. శిక్షణకు ఎంపికైన అభ్యర్థులు ఆపరేటర్ ట్రైనింగ్ శిక్షణ కాలంలో ఎలాంటి జీతభత్యాలు చెల్లించబడవని, ఎటువంటి గాయం/ప్రమాదం జరిగినను సింగరేణి ద్వారా నష్ట పరిహారం కోరడం జరుగదని, అలాగే శిక్షణ తరువాత సింగరేణిలో ఉద్యోగ అవకాశాలకై క్లెయిమ్ చెయ్యమని బాండ్ ను సిద్ధపర్చి, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తుతో పాటు జత చేసి పంపాలని తెలిపారు. గుర్తింపు పొందిన వైద్యులచే ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికేట్ ను జత చెయ్యాలి. (సివిల్ అస్సిస్టెంట్ సర్జన్ ) ఫిజికల్ ఫిట్నెస్ పొందిన అభ్యర్థులకు మాత్రమే వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ కు సంబంధించిన ప్రాథమిక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హతగల అభ్యర్థులు నిర్ణీత నమూన ఫారంను ఎంవిటిసి మణుగూరు నందు తీసుకొని ఎస్ఎస్సి, హెవి గూడ్స్.వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్, ఆధర్ కార్డ్, కుల ధృవీకరణ పత్రము, పిడిఎఫ్/సివిఎసి ధృవీకరణ పత్రము, 2 పాస్పోర్ట్ సైజు ఫోటోలు జం చేసి మణుగూరు ఏరియా పైలట్ కాలనీ ఎంవిటిసి కార్యలయం నందు 15 జూన్ 2023 లోపు అందజేయాలని తెలిపారు. మణుగూరు ప్రాంత ప్రాజెక్ట్ ప్రభావిత, పునరావాస కుటుంబాల నిరుద్యోగ యువత, సింగరేణి ఉద్యోగుల పిల్లలు, మాజీ ఉద్యోగుల పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు.

## బీసీలపై వివక్ష తగదు : నారాయణవరపు శ్రీనివాస్




సత్తుపల్లి టౌన్, జూన్ 12 ( మనం న్యూస్ ):తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలపై వివక్ష చూపుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం నాడు స్థానిక సత్తుపల్లిలోని సంఘ కార్యాలయంలో ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాని ఉద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ రుణాల కోసం 2014-15 నాడు దరఖాస్తు చేసుకున్నటువంటి తొమ్మిది లక్షల మంది లబ్దిదారులకు నేటి వరకు రుణాలను మంజూరి చేయకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని అదేవిధంగా 12 బీసీ ఫెడరేషన్ లో ఒక్క రూపాయి కూడా నిధుల కేటాయించని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఇప్పుడు ఎన్నికల సమీపిస్తున్నటువంటి సమయంలో ఈనాడు బీసీ కులాలకు లక్ష రూపాయల రుణాలను అందిస్తున్నాం అని మరోసారి బీసీలను మోసం చేసే దానికోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రంలో 130 బీసీ కులాలు ఉండగా దాన్లో కేవలం 14 కులాలకు మాత్రమే రుణాలు ఇస్తానని చెప్పటం దుర్మార్గమైనటువంటి చర్య అని ఆయన తెలిపారు. బీసీలకు కూడా బీసీ బందు పథకాన్ని అమలు చేస్తామని ప్రకటన చేశారో ఆ మాటకు కట్టుబడి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి బీసీ కుటుంబానికీ 10 లక్షల రూపాయలు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు చిల్లపల్లి మాధవ,జిల్లా కార్యదర్శి గుడిధా రామకృష్ణ,నియోజకవర్గ కార్యదర్శి వీరవాడ నాగభూషణం, నియోజకవర్గ గౌరవ సలహాదారులు చిల్లగుల్ల వెంకటేశ్వరరావు,యువజన సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెజవాడ సాయి శేషు,యువజన సంఘం సత్తుపల్లి నియోజకవర్గం కార్యదర్శి కోమటి తిరుమలరావు,మట్టా చెన్నారావు,పంతంగి మారుతి, మోతె రవి,ఇలాసరపు విజయబాబు,రామాచారి తో పాటుగా వివిధ మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పెన్షన్ పెంపు పట్ల హర్షం

- ఆర్ఎస్ మండల అధ్యక్షులు బాష బోయిన వీరన్న

తిరుమలాయపాలెం జూన్ 12 ( మనం న్యూస్) : చరిత్రలో మిగిలిపోయే నిర్ణయం తీసు కున్న కేసీఆర్ కు దివ్యాంగులు రుణపడి ఉంటారని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న అన్నారు. దివ్యాంగులకు వెయ్యి రూపాయల పెన్షన్ పెంచుతూ కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్య మంత్రి కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గడచిన తొమ్మిది నెలలో దివ్యాంగుల కోసం పదివేల రూపాయలు ఖర్చు చేసి అనుక్షణం వారి సంక్షేమం కోసం పాటు పడుతున్న ఏకైక వ్యక్తి కేసీఆర్ అనికొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,40,000 మంది దివ్యాంగులకు పెంచిన పెన్షన్ అందబోతుందని పేర్కొన్నారు. సంవత్సరానికి 1800 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. పెన్షన్ ఒకటే కాదు వారి సంక్షేమం కోసం దివ్యాంగుల ' సహకార సంస్థ ద్వారా అనేక సహాయ ఉపకరణాలు ఉచితంగా అందిస్తూ వారి అభివృద్ధిలో భాగస్వాములు అవుతు న్నారని అన్నారు. దేశంలోని 28 రాష్ట్రాలలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద మొత్తం ఇవ్వడం లేదన్నారు. మోడీ సొంత రాష్ట్రంలో కూడా 1000 రూపాయల పెన్షన్ కంటే ఎక్కువ ఇవ్వడం లేదని, విమర్శలు మానుకొని ప్రభుత్వానికి అండగా ఉంటేనే ప్రతిపక్ష పార్టీలను ప్రజలు క్షమిస్తారని పేర్కొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- సత్తుపల్లి తహసిల్దార్ తేళ్ల శ్రీనివాసరావు



సత్తుపల్లి టౌన్, జూన్ 12 (మనం న్యూస్) : పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పాత సెంటర్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తల్లిదండ్రులను నమ్మకాన్ని కూడగట్టుకోవడం అభినందనీయమని సత్తుపల్లి తహశీల్దార్ తేళ్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం పాఠశాలలో ప్రారంభ సందర్భంగా వచ్చిన చిన్నారులకు గులాబీలు ఇచ్చి ఉపాధ్యాయ బృందం స్వాగతించింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు చిత్తలూరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన పాఠ్యపుస్తకములను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం జిల్లాలోనే ప్రాథమిక పాఠశాల విభాగంలో బడిబాటలో పాఠశాల పక్షాన పాఠశాల ప్రత్యేకతలు తెలిపారు. పాఠశాల ఆవాస ప్రాంతంలో రికార్డు స్థాయిలో పాఠశాలలో 114 నూతన ప్రవేశాలకు సహకరించిన విద్యార్థుల మాతృమూర్తులు కవిత, అశ్రిఫూన్, శ్రీలక్ష్మి, సునీత, ఏసుమణి, లక్ష్మి లను ఘనంగా సన్మానించారు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అమ్మ జన్మనిస్తే - రక్తదానం పునర్జన్మ

- ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణ
- మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



భద్రాచలం, జూన్ 12(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం కొరత ఉన్న సమయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన ట్రస్ట్ నిర్వహకులను అభినందించారు. అలాగే ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని, రక్త దానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందన్నారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు మరువలేని అని అన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో 15 మందితో రక్తదానం చేయించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఓ వై. రాజశేఖర్ రెడ్డి, ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి , సభ్యులు కుంట. శివరామ కృష్ణా, కుంట.శ్రీకాంత్, బాలకృష్ణ , జయరామ్,ప్రసాద్, ఏకేష్, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రభుత్వం అడుగులు

- తెలంగాణ 2కె రన్ సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్



వైరా టౌన్, జూన్ 12(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ వైరా కమిషనరేట్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ హాజరై ప్రారంభించారు. వందలాదిగా తరలివచ్చిన వివిధ మండలాల గ్రామాల ప్రజలతో కలసి ఎంఎల్ఏ ఉత్సాహంగా, ఉత్తేజపరుస్తూ తెలంగాణ టూ కే రన్ పూర్తి చేశారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఆరోగ్యవంతమైనటు వంటి కార్యక్రమాలు చేపడుతూ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే ముందు వరుసలో ఉంచారని తెలిపారు. ఆరోగ్య మహిళ, కెసిఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్టు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఆరోగ్యకరమైన పథకాలు ప్రవేశపెట్టి చిన్న పిల్లలు దగ్గర నుంచి పెద్దవాళ్లు ,మహిళలు వరకు ఆరోగ్యంగా ఉండే విధంగా చూస్తున్నారని అన్నారు. ఇలాంటి పరుగు వల్ల యువకులు ,పెద్దలు ,చిన్నలు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా వారి నిజ జీవితంలో ఇది ఎంతగానో మేలు చేస్తుందని కొనియాడారు .ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి రెహమాన్, సిఐ సురేష్, కొనిజర్ల ఎస్ఐ శంకర్రావు, వైరా ఎస్ఐ వీరప్రసాద్, కారేపల్లి, చింతకాని, తల్లాడ ఎస్ఐలు, వివిధ మండలాల గౌరవ ప్రజాప్రతినిధులు, సర్పంచులు ఎంపీటీసీలు , కౌన్సిలర్స్, పాల్గొన్నారు.



## మాజీ సీఎం జలగం వర్ధంతి

- వెంగళరావు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాను : తాటి

దమ్మపేట, జూన్ 12 (మనం న్యూస్) : మండలంలోని మందలపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు వర్ధంతిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాటి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం జిల్లాను జలగం వెంగళరావు హయాంలో చాలా అభివృద్ధి చేశారని అలాంటి మహోన్నతమైన వ్యక్తికి నియోజకవర్గంలో ఎక్కడ ఆయన విగ్రహం లేకపోవడంతో చాలా బాధ కలిగించిందని ఆయన అన్నారు. అశ్వారావు పేట నియోజకవర్గంలో వచ్చే వర్ధంతికల్ల జలగం వెంగళరావు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, మురహరి రాంబాబు, చెవ్వ పోలయ్య, పగడాల కృష్ణ, చిన్న శెట్టి చిట్టిబాబు, పసుమర్తి బాబు, పెరుమాళ్ళ కృష్ణ, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## త్వరలోనే దెందుకూరు రైతుల సమస్యను పరిష్కరిస్తాం: ఆర్డీవో



మధిర, జూన్ 12 (మనం న్యూస్) : మధిర మండలం దెందుకూరు గ్రామంలో రైల్వేట్రాక్ కు రెండు వైపులా ఉన్న పొలాలకు రహదారి సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు గురవుతున్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ గౌతమ్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన విచారణ నిమిత్తం రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. సోమవారం ఆర్డిఓ రవీంధ్రనాద్ దెందుకూరు గ్రామం వచ్చి రైతులు పడుతున్న ఇబ్బందులు పరిశీలించారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ త్వరలోనే మీ సమస్యను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులందరూ పాల్గొన్నారు.

## భద్రాద్రి రామాలయంలో కవి సమ్మేళనం

- ఈఓ చేతుల మీదుగా కవయిత్రి చిట్టే లలితకు సన్మానం

భద్రాచలం, జూన్ 12( మనం న్యూస్ ): కళలను, సాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ భద్రాద్రి రామాలయ కార్య నిర్వహణా ధికారిణి ఎల్. రమాదేవి, అర్చకులు గుదిమెళ్ళ కృష్ణమాచార్యుల వారు ఆలయ ప్రాంగణంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఆహ్వానాన్ని అందుకుని రాముని సన్నిధిలో కవితా గానం చేయడం, సన్మానం పొందడం, సీతారాములవారిని దర్శించడం గొప్ప విషయమని భద్రాద్రి వాసి అయిన కవయిత్రి చిట్టే లలిత హర్షాన్ని వ్యక్తం చేసారు. ఈ కవి సమ్మేళనంలోప్రముఖ కవులు డాక్టర్ వీధుల రాంబాబు, అభినవ మొల్ల చక్రవర్తుల లక్ష్మి నరసమ్మ, తులసీదాస్, సాయి పాల్గొన్నారు. అలనాడు రామదాసు కట్టించిన ఆలయంలో, శ్రీరాముని సన్నిధిలో కవితా గానం చేయడంతో జన్మ ధన్యమైనదని లలిత తెలిపారు.



# ప్రజావాణిలో భూ సమస్యలే అధికం

- సత్వర పరిష్కారానికి చర్యలుః కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 12 (మనం ప్రతినిధి) : ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజల నుండి సమస్యల ధరఖాస్తులు స్వీకరించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తును పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు:- పాల్వంచ మండలం, గుడి పా డు గ్రామానికి చెందిన సోడే చుక్కమ్మ పాతా సూరారం గ్రామ పరిధిలోనున్న సర్వే నెం .117 / 28 కేటిపిఎస్ 7 వ దశ నిర్మాణంలో 6.18 ఎకరాలు భూమిని కోల్పోయామని , ఆ భూమి తప్ప జీవనాధారం లేదని , భూమి కోల్పోయినందున ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు కొరకు భూ సేకరణ విభాగం పర్యవేక్షకులకు ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం, మాణిక్యారం గ్రామానికి చెందిన రామటెంకి అశోక్ కుమార్ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ ఉమ్మడి ఖమ్మం జిల్లా తొలి అమరుడు రాటేంకి శ్రీకాంత్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఓఎస్డీకి ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం, కొత్తతండా గ్రామానికి చెందిన బానోత్ రమేష్ బాబు, జూలూరుపాడు మండలం, బేతాలపాడు పంచాయతీ పరిధిలోని టాక్యాతండా గ్రామంలో 01.1 ఎకరం భూమి కొనుగోలు చేశామని, పట్టా చేపించుకోవడానికి కొందరు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తగు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేపించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని జూలూరుపాడు తహసిల్దార్కు ఎండార్స్ చేశారు. దమ్మపేట మండలం, జమేదార్ బంజర గ్రామానికి చెందిన కుంజా వెంకటేశ్వరావు సర్వే నెంబర్ 720 లో ఉన్న 2.38 ఎకరాల భూమిని కొర్సా శ్రీను అక్రమంగా జారీ చేసిన ఖాతా నెం. 60593 టీ 27 10010156 నెంబరు గల తెలంగాణ కం టైటిల్ పాస్ పుస్తకము రద్దు చేయుటకు చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ధరణి కో ఆర్డినేటర్కు ఎండార్స్ చేశారు . పాతగుండాలపాడు గ్రామ పంచాయతి, చలమన్ననగర్ గ్రామానికి చెందిన 104 కుటుంబాల గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని, సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు జారీ చేయాలని, రేషన్కార్డులు మంజూరు చేయాలని, పింఛన్లు రాని వారికి పింఛన్లు, విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం సంక్షేమ, విద్యాశాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం, పాండురంగాపురం తండాకు చెందిన సర్పంచ్ అజ్మీర జగదీష్ కుమార్ పంచాయతీ భవనం నిర్మాణానికి పాండురంగాపురం తండా అని ఇచ్చామని, మంజూరు జాబితాలో పాండురంగాపురం అని ఇచ్చారని , పాండురంగాపురం తండాగా మార్చాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం



దమ్మపేట, జూన్ 12( మనం న్యూస్) : దమ్మపేట గ్రామంలో నాయుడు చెన్నారావు నివాసంలో దమ్మపేట గ్రామ తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కట్రం స్వామి దొర విచ్చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడం అలాగే ఇంటింటి తెలుగుదేశం పార్టీ వేగవంతం చేయాలని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కట్రం స్వామి దొర పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడిగా దమ్మపేట గ్రామానికి చెందిన అబ్దుల్ హకీంని నియమించడం జరిగినది ఈ సమావేశంలో దమ్మపేట మండల పార్టీ అధ్యక్షులు ఎండి వలీ పాషా గడ్డిపాటి సత్యం నాయుడు వీరస్వామి నాయుడు బాబురావు భోగి సత్యం బాబురావు కనితి లక్ష్మణరావు చిర్ర ధర్మారావు పానుగంటి మహాలక్ష్మయ్య పారుపల్లి భద్రం ఇతర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పోస్ట్‌మెట్రిక్ హాస్టల్‌లో కార్మికులకు వేతనాలు రూ.15,500 ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు కె సత్య , దొడ్డ రవి కుమార్



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 12 (మనంప్రతినిధి) : క్యాటరింగ్ విధానాలు రద్దు చేసి, రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జీవో 60 ప్రకారం 15 వేల 500 లేదా జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్కులర్ ప్రకారం రోజుకు 723 వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలనీ, గుర్తింపు కార్డులు, యూనిఫామ్ ఇవ్వాలనీ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు కే సత్య, దొడ్డ రవికుమార్ కలిసి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఆరు సంవత్సరాలుగా సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని కళాశాలల అనుబంధం పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్లకు చాలా తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. వాచ్మెన్ కి 10 వేలు, స్వీపర్ కి 3 వేలు స్కావెంజర్ కి 5 వేలు, వంట చేస్తున్న వారికి 7 వేలు చెల్లిస్తున్నారనీ, పెరుగుతున్న నిత్యవసర వస్తు ధరలకు పోలిస్తే ఇస్తున్న వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాటరింగ్ విధానం వల్ల తీవ్రంగా నష్టపోతునారునీ, ఆ పని భారం పెరుగుతుంది తప్ప వేతనాలు పెరగట్లేదని, కాబట్టి క్యాటరింగ్ విధానాన్ని రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ సోర్సింగ్ జీవో 60 ప్రకారం 15 వేల 500 లేదా కలెక్టర్ కనీస వేతనాలు జీవో ప్రకారం రోజుకు 723 చొప్పున వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీ లత సిహెచ్ రాధ నరసింహారావు యశోద చంద్రయ్య సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- క్షేత్రస్థాయిలోని కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి
- టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



ఎలిగేడు, జూన్ 12 మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎలిగేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ,యూత్ కమిటీ,మహిళా కమిటీ,వార్డు కమిటీల నియామకాలను చేపట్టారు. ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలోని కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు గ్రామ అధ్యక్షునిగా సింగిరెడ్డి రాంచంద్రారెడ్డి,ఉపాధ్యక్షులుగా కవ్వంపల్లి స్వామి,ముంజంపల్లి మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా బండ రమేష్,ప్రచార కార్యదర్శిగా భోగే సతీష్, కార్యదర్శిగా బుర్ర గణేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కోటా శ్రీకాంత్,ఉపాధ్యక్షులుగా బుర్ర అజయ్,యశల శివ,ప్రధాన కార్యదర్శిగా ఎండి షకీల్,ప్రచార కార్యదర్శిగా కోడూరి సాయి,కార్యదర్శిగా ముంజంపల్లి మల్లేష్,మహిళా గ్రామకమిటీ అధ్యక్షురాలుగా వెంగళదాస్ మమత,ఉపాధ్యక్షురాలుగా ముంజంపల్లి మంగ,ప్రధాన కార్యదర్శిగా ముంజంపల్లి కనుకమ్మ,సభ్యులు కోడూరు ఆంజనేయులు,న్యాతరి భూమయ్య, ముంజంపల్లి చంద్రయ్య, ముంజంపల్లి సాయిలు, కుడుదల తిరుపతి,బండ అశోక్,బావు సంపత్,మండల చిన్న గట్టయ్య, సత్తు రఘు,ముంజం ముత్యాలు,కవ్వంపల్లి రమణయ్య, అడ్డగుంట సంపత్‌లను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ రాజేశ్వర్‌రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు కోరుకంటి వెంకటేశ్వరరావు,అమ్ముల శ్రీనివాస్, అమ్ముల రమేష్,పాల్గొన్నారు.

# అమిత్ షా సభను జయప్రదం చేయండి

- బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ (చిన్ని)



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 12 (మనం ప్రతినిధి) : ఖమ్మంలో జరగబోయే అమిత్ షా సభను జయప్రదం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) కార్యకర్తలను కోరారు. సోమవారం కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనా రాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోనేరు సత్యనారాయణ, ఆకుల నాగేశ్వర గౌడ్ మాట్లాడుతూ, 15 తారీకు జరగబోయే అమీత్ షా భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, మాహాజన్ సంపర్క్ అభి యాన్ భాగముగా నరేంద్ర మోడీ అభివృద్ధి కార్యక్రమాలను వివరిం చడానికి ఖమ్మం విచ్చేయుచున్న కేంద్ర హోం శాఖ మంత్రి అమీత్ షా బహిరంగ సభను ఈ జిల్లా నుంచి నియోజకవర్గానికి 10 వేల మంది చొప్పున హాజరయ్యేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీసీ సోద రులారా ఆలోచించాలని, ఈ కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన బీసీలకు లక్ష సబ్సిడీ రుణం అనేది బీసీలను మోసం చేయటానికి మాత్రమేనని జరగబోయే ఆరు నెలల ఎన్నికలలో ఓట్లు వేయించుకోవటానికి వేసిన ఎత్తుగడ ఇంత ముందు దళిత బంధువు అని మూడు ఎకరాల భూమి అని డబల్ బెడ్ రూమ్ అని అందరికీ న్యాయం చేసినాడు ఇప్పుడు కూ డా నియోజకవర్గ స్థాయిలో గ్రామానికి ఒకటి రెండు ఎరవేసి రాబోయే ఎలక్షన్లలో బీసీ ఓటర్లను మాయ చేయుట మాత్రమేనని, ఇప్పుడున్న బీసీ సోదరులకు కొన్ని కులాల వారికి మాత్రమే ఇస్తానని చెప్పి కుల వృత్తుల వారిని మోసం చేస్తున్నారని, చేతివృత్తుల వారికి ఇస్తున్నాడా? లేక వెనకబడిన కులాల వారికి ఇస్తున్నాడా ? మనమే ఆలోచించాలని, బీసీ కులాల మధ్య గొడవలు పెట్టి బిసిల మధ్య ఐక్యత లేకుండా చేస్తున్నాడని, ఇచ్చే లక్ష రూపాయల రుణం ఏ షరతులు లేకుండా ఇవ్వాలి కానీ, దానికొక టైం పెట్టి ఆదాయము కుల ధ్రువీకరణ పత్రాలని పెట్టి ఒక్కొక్క బీసీ సోదరుల దగ్గర వందల రూపాయలు ఖర్చు చేయిస్తున్నాడని, మరి నియోజకవర్గస్థాయిలో లక్ష మంది బీసీ సోదరులు ఉన్న బిసిల దగ్గర నుంచి ఎంత వసూలు చేస్తుండో అర్థం చేసుకోవాలని, మన ద్వార వచ్చే డబ్బులే ఒకరిద్దరికీ ఇస్తే, ఇంకా లక్షలు వారి ఖజానాకి చేరుతున్నాయని, ఆ ఋణం కూడా పక్కా ఇస్తాడని గ్యారెంటీ లేదు ఈ లోపు ఎన్నికల కోడ్ వస్తది మన నెత్తిన భారం మోపటమే తప్ప మనల్ని బాగు చేయాలనే ఆలోచన లేదు కావున ఈ కేసీఆర్ మాయ మాటలు ఎలక్షన్ల ఓట్లు వేయించుకోవటానికి మాత్రమే తప్ప బిసిలను మూడవసారి కూడా మోసం చేయటానికి చూస్తున్నాడని, ఓబిసి మోర్చాజిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు గంధం నాగేంద్రప్రసాద్, లక్ష్మీ దేవి పల్లి మండల అధ్యక్షులు పైడిపాటి రవీందర్, బీజేవైఎం వంశీ, బిఎంసీ నాయకుడు సువర్ణ కంటి మోహన్ రావు గౌడ్, ఓబిసి వె ళ్లపు సాయిరాం, ఓబిసి జిల్లా సెక్రెటరీ జటంగి కృష్ణ, భోగి కృష్ణ, ఓబిసి మండల ప్రెసిడెంట్ ఉబ్బనపల్లి వినీల్ కుమార్, రమేష్ ,భాస్కర్, శంక ర్, విజయ్ , లిక్కి, శివ, ప్రకాష్ పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో త్రీకే రన్ విజయవంతం

- డీఎస్పీ రాఘవేంద్రరావు




మణుగూరు, జూన్ 12(మనం న్యూస్) : మణుగూరు మండలంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో డీఎస్పీ రాఘవేంద్రరావు నిర్వహించిన త్రి కే రన్ హనుమాన్ టెంపుల్ వద్ద నుండి సురక్ష బస్టాండ్ వరకు జరిగిన ఈ రన్ లో ఇతర శాఖల ఉద్యోగులు,అధికారులు,స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థిని, విద్యార్థులతో కలిసి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు 3కే రన్ ప్రారంభించి డీఎస్పీ రాఘవేంద్రరావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ద్వారా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 2 నుండి 22 జూన్ వరకు ఒక్కొక్క శాఖ 9 సంవత్సరాలలో వారు చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియడానికి ఈ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. సీఐ ముత్యం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ద్వారా 3కే రన్ ప్రారంభించారని తెలిపారు. నిర్వహణకు సహకరించిన వివిధ శాఖల అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులకు ,విద్యార్థినీ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సీఐ రాజగోపాల్, అశ్వాపురం సిఐ శ్రీనివాస్, ఎస్సైలు రాజ్ కుమార్, బట్ట పురుషోత్తం, నాగుల మీరా జితేందర్, ఇంకా టిఆర్ఎస్ పార్టీ నాయకులు జెడ్పిటిసి పోశం నరసింహారావు, అడపా అప్పారావు ఇంకా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ '2కె' రన్ విజయవంతం

- ఉల్లాసంగా పాల్గొన్న యువత



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 12(మనం ప్రతినిధి) : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, అశ్వారావుపేట, ఇల్లందు, కొత్తగూడెం పట్టణాలలో 'తెలంగాణ 2కె రన్' ను నిర్వహించారు. అన్ని చోట్ల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2కె రన్ లో జిల్లా జడ్జి పాటిల్ వసంత్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిసెట్టి, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి లు పాల్గొన్నారు. కొత్తగూడెం పట్టణంలో లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రకాశం స్టేడియం వరకు నిర్వహించిన '2కె' రన్ లో, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రకాశం స్టేడియం వద్ద 2కె రన్ ముగిసిన అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 2కె రన్ లో స్వచ్ఛందంగా పాల్గొన్న స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు యువతీ యువకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రతీ కార్యక్రమంలో



భాగస్వాములవుతూ విజయవంతం చేస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా జడ్జి పాటిల్ వసంత్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు జరిగిన పరుగు పందెంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీల సారధ్యంలో జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం తీసుకొస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, సాధిస్తున్న అభివృద్ధిలో భాగం కావడం ఆనందంగా ఉందని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, సమర్థవంతమైన జిల్లా అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న దశాబ్ది ఉత్సవాలలో ప్రజలు, యువతీయువకులు ఎంత ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా ప్రతి రోజు పండగ వాతావరణం కనపడుతుందని అన్నారు.ముగింపు సందర్భంగా గాల్లోకి బెలూన్ వదిలేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. తెలంగాణ 2కె రన్‌లో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, విద్యార్థులకు, యువతీ యువకులకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు



ఎర్రుపాలెం, జూన్12(మనం న్యూస్): శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు స్వామివారికి ప్రత్యేక పూజలు, ఉచిత ప్రసాద వినియోగము నిర్వహించారు. సాయంత్రం 6-30 నుండి శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, వేద పండితులు, ఆలయ ముఖ్య అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, ఉప్పల సుదర్శనశాస్త్రి, అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కే.విజయ కుమారి, జూనియర్ అసిస్టెంట్ డి. సోమయ్య, మరియు అర్చకులు,సిబ్బంది, భక్తులు, జమలాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీస్ 2కె రన్‌కు విశేష స్పందన



రామగిరి,జూన్ 12 మనం న్యూస్ : తెలంగాణ పోలీస్ 2 - రన్ మంథని, రామగిరి, ముత్తారం పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంథని,రామగిరి,ముత్తారం పోలీసులు ఏర్పాటు చేసి 2- కే రన్‌కు విశేష స్పందన లభించింది. మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ గడిగొప్పుల సతీష్,ఎస్సైలు కటికే రవి ప్రసాద్,వెంకటేశ్వర్లు,బేతి రాములు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఓసిపి-2 ప్రాజెక్టు ఆఫీసర్ మత్స్యగిరి నరేందర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇనుగాల లక్ష్మీనారా యణ, డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్‌గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్,సర్పంచ్‌లు పల్లె ప్రతిమ పీవీరావు, పాశం ఓదెలు,మైదం కుమార్,బుర్ర పద్మ శంకర్,ఎంపిటిసి దర్ముల రాజుసంపత్, ఆర్ఎంపి ల సంఘం అధ్యక్షుడు బుద్ధల జగన్,చి ట్టవేన తిరుపతి, బుడిగే శ్రీధర్, బర్ల శ్రీకాంత్, పర్శవేన సమ్మయ్య, బుద్ధుల రవి, ప్రణయ్, కేశవేన శ్రీకాంత్, డా.బ్రహ్మామ్, తన్నీరు ప్రదీప్,హెడ్ కానిస్టే బుల్ సాధినేని రాజు,ఏఎస్ చారి, బొట్ల చేరాలు, కానిస్టేబుల్ చిప్ప సదానందం, టి.రవీందర్, గుర్రాల ఓదెలు, కందుల నర్సయ్య, పూల శరత్‌బా బు,మర్రి శ్రీనివాస్, మధునయ్య, చుంచు రాంబాబు, వై.చెన్నయ్య, తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా టూకే రన్



ధర్మపురి,జూన్ 12 మనం న్యూస్ : మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో జెండా ఊపి ఘనంగా ప్రారంభించి,2 కే రన్‌లో పాల్గొన్న సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్,జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా,అదనపు కలెక్టర్ మంద మకరంద్,జెడ్పిటిసి లు,సర్పం చులు, ఎంపిటిసిలు,ఎస్పీ భాస్కర్,డిఎస్పి ప్రకాష్,ప్రజాప్రతినిధు లు, నాయ కులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో.. చేసింది తక్కువ చేతివాటం ఎక్కువ



కోహెడ, జూన్ 12, మనం న్యూస్ : కాంగ్రెస్ హయంలో జాతీయ రహదారులన్నీ క్వాలిటీ తక్కువ..కరెప్షన్ ఎక్కువ అన్న చందంగా ఉండేవని మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యుడు ప్రకాశ్ కేశవ్ జవదేకర్ అన్నారు. మండలంలోని సముద్రాల గ్రామంలో ఎల్కతుర్తి-సిద్దిపేట జాతీయ రహదారి పనులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్‌తో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ మాట్లాడుతూ తెలంగాణలో బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రతో మార్పు వస్తుందన్నారు. బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందన్న విశ్వాసం తనకు ఉందన్నారు. మోడీ తొమ్మిదేండ్ల పాలనలో ఎన్నో పనులు చేసామన్నారు. 765డిఎల్ జాతీయ రహదారి పనులు ఎలా కొనసాగుతున్నాయో పరిశీలించడానికి రావడం జరిగిందన్నారు. 765డిఎల్ జాతీయ రహదారి అంతకు ముందు పిడబ్ల్యూ రోడ్డుగా ఉండేదన్నారు. బండి సంజయ్ కుమార్ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి జాతీయ రహదారిగా తీర్చిదిద్దాలని కోరిన వెంటనే నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఎల్కతుర్తి-హుస్నాబాద్-సిద్దిపేట జాతీయ రహదారిని అతి సుందరంగా నిర్మించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వేసిన జాతీయ రోడ్డులు కేవలం రెండు సంవత్సరాలలోనే ధ్వంసం అయ్యేవన్నారు. గ్రామ సడక్ యోజన పథకాన్ని మాజీ ప్రధానమంత్రి ఆటల్ బీహర్ వాజ్‌పేయి తీసుకొచ్చి జాతీయ రోడ్డులో నాణ్యత, రోడ్డు గ్యారంటీ, మెయింటనెన్స్ అంతా కాంట్రాక్టర్ బాధ్యతనే అనే విధంగా ఒక జీవో తీసుకురావడం జరిగిందన్నారు. ఆనాడు జీవో తీసుకొచ్చినప్పుడు వెంకయ్యనాయుడు సైతం మంత్రిగా ఉన్నారని ఆయన గుర్తు చేసారు. రోడ్డు ధ్వంసం అయితే ఐదు సంవత్సరాలు కాంట్రాక్టర్ బాధ్యతనే అన్నారు. కాంగ్రెస్‌తో ఐదు సంవత్సరాలు కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు క్వాలిటీ తక్కువ..కరెప్షన్ ఎక్కువ అనే విధంగా ఉండేదన్నారు. మోడీ సర్కార్ వచ్చిన తర్వాత ఇలాంటి రోడ్లను నేషనల్ హైవే రోడ్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. 1948 నుండి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 2500 కి.మీ.జాతీయ రహదారులను నిర్మిస్తే మోడీ సర్కార్ కేవలం తొమ్మిది సంవత్సరాలలోనే 2500 కి.మీ. రోడ్డునే వేసామన్నారు. మోడీ సర్కార్ కరెప్షన్ లేని సర్కార్ అన్నారు. మోడీ సర్కార్ వచ్చి తొమ్మిదేండ్లు గడుస్తున్న ఏ ఒక్క ఎంపీ, మంత్రి పైన కూడా అవినీతి ఆరోపణలు రాలేదన్నారు. 1.90 లక్షల కోట్లు తెలంగాణ జాతీయ రహదారుల నిర్మాణం కోసం మోడీ సర్కార్ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ 66 ఏండ్లలో 2500 కిలోమీటర్లు జాతీయ రోడ్డులను నిర్మిస్తే మోడీ సర్కార్ కేవలం తొమ్మిందేళ్లలోనే 2500 కిలోమీటర్లను నిర్మించిన ఘనత మోడీ సర్కార్‌ది అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇంచార్జీగా నేనే ఉన్నానని తెలంగాణ పోరాటంలో సైతం ఉన్నానని ఆయన తెలిపారు. తొమ్మిదేండ్లలో తెలంగాణ భ్రష్టు పట్టిందన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. 130 కోట్ల మంది ప్రజలే మోడీ కుటుంబం అన్నారు. మోడీకీ కేసీఆర్‌కు ఉన్న తేడా ఇదేనన్నారు. సంవత్సరంలోనే జాతీర రహదారి పనులు పూర్తవుతాయని, 2025 లో ఇదే రోడ్డు పై బండి సంజయ్‌కుమార్ నన్ను తీసుకొని వస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగిడి కృష్ణారెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పద్మ, రాష్ట్రహౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, నియోజకవర్గ పాలక్ డా.సంతోష్, ప్రభారి గుజ్జు సత్యనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, కో-కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, నియోజకవర్గ నాయకుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, సెన్సార్ బోర్డ్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, హుస్నాబాద్ కౌన్సిలర్‌లు కోమటి స్వర్ణలత, దొడ్డి శ్రీనివాస్, మ్యాదరబోయిన వేణుయాదవ్, ఎంపీటీసీ ఖమ్మం స్వరూప, పందిళ్ళ ఎంపీటీసీ బాణాల జయక్క, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి విజయ్‌పాల్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, బీజేపీ కార్యకర్తలు, నాయకులు, తదితరులున్నారు.

### సెల్ఫీ వీడియోలు పెట్టాలె..

మోడీ సర్కార్ ద్వారా లబ్ధి పొందిన వారంతా సెల్ఫీ వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ కేశవ్ జవదేకర్ పిలుపునిచ్చారు. కరోనా సమయంలో ప్రజలను కాపాడేందుకు మోడీ కరోనా వ్యాక్సిన్ అందించారని ఆయన తెలిపారు. అదే మస్కట్‌లో కోవిడ్ వ్యాక్సిన్ డోస్ తీసుకుంటే రూ.8 వేలు అని రెండు డోసులు తీసుకుంటే 16 వేలు ఖర్చు అయ్యిందన్నారు. అదే మన మోడీ ఉచితంగా కొవిడ్ వ్యాక్సిన్‌ను అందించారని ఆయన గుర్తు చేసారు. ఆత్మనిర్భర్ భారత్ పేరిట రూ.20 లక్షల కోట్ల ప్యాకేజీని ప్రకటించిందన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన కింద ప్రతి రైతు అకౌంట్‌లో ఏటా రూ.6 వేలు జమ చేస్తోందన్నారు. ఒక్కో ఎకరాకు రూ.24 వేలు ఎరువుల సబ్సిడీని భరిస్తోందన్నారు. ముద్ర లోన్లు, స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయన్నారు. కరోనా కాలం నుండి మోడీ సర్కార్ ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని అందజేసిందన్నారు. కేసీఆర్ సర్కార్ డబుల్ బెడ్‌రూమ్‌లు అందజేసారా అంటూ ఆయన ప్రశ్నించారు. మోడీ డబుల్ బెడ్‌రూమ్‌ల కోసం నిధులు కేటాయించిన కేసీఆర్ మాత్రం డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వలేదన్నారు. కేంద్ర పథకాలు లబ్ధి పొందిన వారు మోడీకి కృతజ్ఞతలు తెలిపేందుకు ప్రతి రోజు ముగ్గురిని కలిసి ముగ్గురితో సెల్ఫీ వీడియోలు పెట్టించాలని ఆయన కోరారు.



## గౌడ కులస్తులకు సబ్సిడీ రుణాలివ్వాలి

- గౌడ సంఘం మండలాధ్యక్షులు తిరుపతి గౌడ్

చిగురుమామిడి, జూన్ 12 (మనం న్యూస్): బిసి సామాజిక వర్గానికి చెందిన కులాల వృత్తుల రక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో లక్ష రూపాయల రుణం ఇవ్వడం సంతోషమే కానీ గౌడ సామాజిక వర్గాన్ని అందులో చేర్చకపోవడం బాధాకరమని గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌడ కులాన్ని కూడా లక్ష రూపాయల రుణ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. నిత్యం ప్రమాదంతో కూడిన కల్లు గీత వృత్తిని కొనసాగిస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. వృత్తిలో భాగంగా చనిపోయిన కుటుంబాల ఆర్థిక పరిస్థితి చాలా దీనంగా ఉందని తెలిపారు. బీసీ సామాజిక వర్గంలో ఉన్న గౌడ కులస్తులకు ఇప్పటివరకు ఎలాంటి రుణ సదుపాయం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు ఇచ్చే లక్ష రూపాయల సబ్సిడీ రుణాన్ని మిగతా వర్గాలతో పాటు గౌడ సామాజిక వర్గానికి ఇవ్వడంతో పాటు ఆర్థికంగా ఎదగడానికి గౌడ కార్పొరేషన్ ద్వారా రుణ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో గౌడ సంఘం మండల ఉపాధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్ సంఘం మండల నాయకులు బూరుగు రాజయ్య గౌడ్ ఏడుకొండ రమేష్ గౌడ్ గోపగోని తిరుపతి గౌడ్ దేశిని రాజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

- పట్టించుకోని అధికారులు



హుజురాబాద్ రూరల్, జూన్ 12 (మనం న్యూస్): పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న రోడ్డుపైన గత నెల రోజులుగా మిషన్ భగీరథకు నీళ్ల వృధాగా పోతున్నా మున్సిపల్ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్డు వెంట వరదలా నీరు వృధాగా పోతున్నప్పటికీ స్థానిక కౌన్సిలర్ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణాధ్యక్షులు ఎండి.అప్సర్, సీనియర్ నాయకులు అప్పల రఘుపతి, మాల మహానాడు నాయకుడు స్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సొల్లు బాబు తదితరులు నీరు వృధాగా పోతున్న ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజులుగా తాగునీరు వృధాగా పోతున్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధులు గానీ, మున్సిపల్ అధికారులు గానీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు వెచ్చించి చేపట్టిన మిషన్ భగీరథ నీరు ప్రజలకు అందకుండా రోడ్డు పాలవుతున్నా కనీస స్పందన లేకపోవడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ ఈ విషయమై దృష్టి సారించి నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## కిరాణా వర్తక సంఘు లెక్కలు కొత్త కమిటీకి అప్పగించాలి




హుజురాబాద్ రూరల్, జూన్ 12 (మనం న్యూస్): హుజురాబాద్ కిరాణా వర్గక సంఘం లెక్కలు, బాధ్యతలు వెంటనే కొత్త కమిటీకి అప్పగించాలని అధ్యక్షుడు శీల రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కిరాణా వర్తక సంఘానికి ఎన్నికలు జరిగి చాలా కాలమైనప్పటికీ పాత అధ్యక్షుడైన చందా గాంధి సంఘం లెక్కలను అందులోని డబ్బులను, బాధ్యతలను తమకు ఇప్పటివరకు అప్పగించలేదన్నారు. ఈ విషయమై పలు సార్లు అడిగినప్పటికీ పట్టించుకోవడం లేదని, తానే అధ్యక్షుడినని చెప్తున్నారని, కొత్త కమిటీ ఎన్నిక చెల్లదని అంటున్నారని తెలిపారు. కిరాణా వర్తక సంఘానికి డిసిఎమ్మెస్ కాంప్లెక్సులో షెట్టర్లు ఉన్నాయని, వీటికి సంబంధించిన 6 లక్షల రూపాయల లెక్క చెప్పాల్సి ఉందని, సంబంధించిన ఆదాయం ఏం చేసారో చెప్పాల్సి ఉందన్నారు. చందా గాంధీ రాజీనామా చేసి తనకు రాజీనామా పత్రం కూడా సమర్పించారని, కొత్త కమిటీ ఎన్నికలో తనను బలపర్చారని, ఎన్నికలో ఓటు చేసారని తదనంతరమే కొత్త కమిటీ ఎన్నిక జరిగిందని స్పష్టం చేసారు. గాంధీ కంటే ముందు పనిచేసిన అధ్యక్షులు కూడా కొత్త కమిటీకి లెక్కలు, బాధ్యతలు అప్పగించారని వెల్లడించారు. కానీ చందా గాంధీ తానే అధ్యక్షుడినని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ఈ విషయమై హుజురాబాద్ సి ఐ కూర్చుని మాట్లాడుకోవాలని చెప్పారని అయినా పట్టించుకోకపోగా తమను దుర్భాషలాడారని వివరించారు. వెంటనే చందా గాంధి బేషరతుగా తమకు క్షమాపణలు చెప్పాలని, కొత్త కమిటీకి లెక్కలు, బాధ్యతలు అప్పగించాలని అయన డిమాండ్ చేసారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం కార్యదర్శి శశిధర్, సభ్యులు కృష్ణమూర్తి, ప్రభాకర్, మహేష్ శ్రవణ్, సాగర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఈవిఎం యంత్రాల నిర్వహణ

- ఈవిఎం యంత్రాల ఎఫ్.ఎల్.సి ప్రారంభం
- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, జూన్ 12 (మనంప్రతినిధి): జిల్లాలో పారదర్శకంగా ఈవిఎం ఎఫ్.ఎల్.సి (ఫస్ట్ లేవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవిఎం మిషన్‌ల ఫస్ట్ లేవల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈవీఎం యంత్రాల చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు వచ్చిన ప్రతి ఈవీఎం యంత్రంలోని బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల పనితీరు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈవిఎం ఎఫ్.ఎల్.సిపై మూడు రోజుల క్రితం అన్ని రాజకీయ పక్షాలకు సమాచారం అందించామని, సీజ్ చేసిన ఈవిఎం గోదాంను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో తెరిచామని కలెక్టర్ వివరించారు. 1509 బ్యాలెట్ యూనిట్‌లను, 1179కంట్రోల్ యూనిట్‌లను, 1270వివి ప్యాట్‌లను ఫస్ట్ లెవెల్ చెకింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చెక్ చేస్తామని అన్నారు. ఈవీఎంల ఎఫ్.ఎల్.సి. నిర్వహణ కోసం వ్యవసాయ మార్కెట్ యార్డులో 15మంది ఈసీఐఎల్ ఇంజనీర్లకు 15 టేబుల్ వేశామని, 40వీఆర్ఏలు, 30డిప్యూటీ తహశీల్దార్లు, ఎక్స్టెన్షన్ అధికారులు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఈవీఎం యంత్రాల ఫస్ట్ చెకింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా వీడియో కెమెరాలో రికార్డు చేస్తూ నిర్వహించడం జరుగుతుందని, ఈవీఎం యంత్రాలపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ప్రక్రియ జరుగుతుందని, ఈవీఎంల పనితీరుపై ఎటువంటి అపోహలు ఉండాల్సిన అవసరంలేదని, చెకింగ్ సమయంలో అనుమానాలు ఎదురైతే రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంటనే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి వెంకట మాధవరావు, ఈడియం కవిత,ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఇల్లంతకుంట, జూన్ 12 (మనం న్యూస్): ఇల్లంతకుంట మండలంలోని పలువురు లబ్ధిదారులకు వైస్ ఎంపిపి సుదగోని శ్రీనాథ్‌గౌడ్ సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంతడుపుల గ్రామానికి చెందిన దురుముట్ల నర్సయ్యకు 18వేల రూపాయలు, రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన భారతమ్మకు 18వేలు, సుధాకర్‌కు 30వేల రూపాయల విలువ చేసే చెక్కులను సర్పంచ్‌లు కట్ట వెంకట్ రెడ్డి, బిలవేణి పర్శరాములుతో కలిసి అందించా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కట్ట వెంకట్ రెడ్డి, బిలవేణి పర్శరాములు, ఉప సర్పంచ్ బత్తిని కావ్యస్వామి, వార్డు సభ్యులు అన్నాడి నవీన్‌రెడ్డి, దురుముట్ల శ్రీనివాస్, నరేష్, బుచ్చిరెడ్డి నాయకులు రవి, నర్సయ్య, శ్రీకర్, మల్లయ్యలు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌లో 2.5కె రన్ విజయవంతం

కొమురం భీమ్ ఆసిఫాబాద్, జూన్ 12 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం 2.5కెఫ్రీడం రన్ ను ఎస్పీ కె.సురేష్ కుమార్, కలెక్టర్ హేమంత్ బొర్కడేతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఆసిఫాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి ప్రారంభమైన ర్యాలీ, బస్టాండ్, కొమరం భీమ్ చౌక్, చిల్డ్రన్ పార్క్ మీదుగా తిరిగి పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు కొనసాగింది. పట్టణంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, పోలీస్ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా 2.5కె రన్‌లో విజేతలుగా నిలిచిన వారికి మెడల్స్ అందించి, అభినందిం చారు. పురుషుల విభాగంలో పిప్రె నాగార్జున, పిప్రే శ్రీనివాస్, కిరణ్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా, మహిళా విభాగంలో జంగు భాయ్, దివ్య జ్యోతి, పోలీస్ విభాగంలో తిర్యాని ఎస్ఐ చుంచు రమేశ్, జైనూరు సిఐ రామ కృష్ణలకు బహుమతులు అందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పోలీసులు శారీరకంగా ధృఢంగా ఉండడం ఎంతో ముఖ్యమని, మన జిల్లాలో ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు అందరూ ఫిట్ గా ఉన్నారన్నారు. ఇలాంటి పరుగుపందెంలో యువతను పాల్గొనేలా చేయడం గొప్ప విషయమన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పరుగు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, పరుగు జీవితంలో బాగా చేసుకోవాలన్నారు. జీవితంలో ఆస్తులు కన్నా మంచి ఆరోగ్యాన్ని సంపాదించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్ పాయ్, డీఎస్పీ శ్రీనివాస్, ఆసిఫాబాద్ పట్టణ సిఐ రాణా ప్రతాప్, ఆసిఫాబాద్ డివిజన్ లోని సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల వినతులను పరిష్కరించాలి : కలెక్టర్



ఖమ్మం, జూన్ 12(మనం బ్యూరో) : ప్రజల వినతులను వీలైనంత త్వరగా పరిష్కార మార్గం చూపి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు తగు చర్య నిమిత్తం ఫార్వర్డ్ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాపురం గ్రామం చింతకాని మండలంకు చెందిన రావుట్ల వెంకటాచారి తనకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామ పంచాయితీలో నిర్మించిన సిసి రోడ్లు నాణ్యత లేకుండా నిర్మించడం జరిగిందని అట్టి పనులపై విచారణ జరిపించగలరని గ్రామ ఉప సర్పంచ్ బానోతు బాబు సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజీనరుకు సూచించారు. తిరుమలాయపాలెం మండలం తాళ్ళచెర్వు గ్రామంకు చెందిన దొంతరబోయిన అచ్చయ్య తనకు తాళ్ళచెర్వు గ్రామంలో సర్వేనెం.39/అ1/1, 39/ఆ3/1లో ఎకరం 2.20 గుంటల భూమి కలదని తన భూమిని తన కుమారుడు సాగు చేయనివ్వకుండా, కౌలుకు ఇచ్చుకోకుండా తన కుమారుడు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, తన సమస్యను పరిష్కరించి న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. నేలకొండపల్లి మండలంకు చెందిన పి.రమేష్ మండలంలో నిబంధలకు విరుద్ధంగా వైన్స్ షాపు నడిపిస్తు అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకో గలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఎక్సైజ్ సూపరింటెండెంట్ను కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం తిరుమలపురం గ్రామానికి చెందిన రావుట్ల సురేష్ తనకు రేషన్ కార్డు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారికి సూచించారు. కూసుమంచి మండలం జుజ్జులరావుపేటకు చెందిన అట్టూరి శైలజ తాను మిస్సింగ్ సర్వేనెంబరు చేర్చుకొనుటకు దరఖాస్తు సమర్పించడం జరిగినదని సర్వేనెం.31అ నందు 0.14 గుంటల భూమిని చేర్చగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఓ.ఎస్.డి ధరణి విభాగంకు సూచించారు. కామేపల్లి మండలం రెవెన్యూ ముచ్చర్ల గ్రామం సాతానిగూడెం గ్రామ పరిధిలో సర్వే నెం.173లో 1.ఎబూ35 గుంటల భూమి తన స్వాధీనంలో కలదని అట్టి భూమికి పట్టాదారు పాసు పుస్తకము ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారును ఆదేశించారు. అదనపు స్థానిక సంస్థల అదనపు కలెక్టర స్నేహలత మొగలి, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ప్రజా వినతుల పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన

కొత్తపల్లి, జూన్ 12 (మనం న్యూస్): కొత్తపల్లి మండలం లోని ఆసిఫ్ నగర్‌లో స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తి, నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి రోజు విశ్వక్సేణ ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం, రక్షాబంధనం, ఋత్విక్ వరుణము మొదలగు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ నేటి నుంచి 14వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఉత్సవాలు కొ నసాగనున్నట్లు, చివరి రోజైన బుధవారం ఉదయం 6 గంటల కు శ్రీ లక్ష్మీనరసింహస్వామిస్వామి ప్రాణ ప్రతిష్ట, నవగ్రహ ప్ర తిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ మహో త్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారులు సత్య వర్ధన్, భాను వర్ధన్, సంతోష్, అనిల్ భక్తులు పాల్గొన్నారు.





# ఇది అన్యాయం..
# ఉప్పల్ వేదికగా ఒక్క మ్యాచ్ లేదు!

న్యూఢిల్లీ: క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో ఐసీసీ ప్రపంచకప్ సిద్ధమవుతోంది. భారత్ వేదికగా ఈ ఏడాది అక్టోబర్లో జరిగే వన్డే ప్రపంచ కప్కు సంబంధించిన పూర్తి షెడ్యూల్ మరికొద్ది గంటల్లో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రకటించనుంది. ఇప్పటికే ఈ మెగా టోర్నీకి సంబంధించిన డ్రాఫ్ట్ షెడ్యూల్ బయటకు వచ్చింది. ఐసీసీ ఆమోదం కోసం బీసీసీఐ వేచి చూస్తున్నట్లు బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే సోమవారం రాత్రిలోపు వన్డే ప్రపంచకప్ షెడ్యూల్ను బీసీసీఐ అధికారికంగా ప్రకటించనుంది. అక్టోబర్ 5న అహ్మదాబాద్ వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్ మధ్య జరిగే మ్యాచ్తో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. ఈ టోర్నీ కోసం బీసీసీఐ 15 వేదికలను ఎంచుకుంది. హైదరాబాద్లోని ఉప్పల్ స్టేడియంతో పాటు చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, ముంబై, నాగ్పూర్, ఢిల్లీ, లక్నో, గౌహతి, రాజ్కోట్, కోల్కతా, తిరువనంతపురం, ఇండోర్, ధర్మశాల, అహ్మదాబాద్ వేదికలు ప్రపంచకప్కు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అయితే హైదరాబాద్లోని ఉప్పల్ స్టేడియం వేదికగా ప్రపంచకప్ మ్యాచ్లు జరిగినా.. టీమిండియా మ్యాచ్ ఒక్కటి కూడా షెడ్యూల్ చేయలేదు. ఇప్పుడు ఇదే హైదరాబాద్ అభిమానుల ను నిరాశ పరుస్తోంది. లీగ్ దశలో టీమిండియా మొత్తం 9 మ్యాచ్లు ఆడనుండగా.. చెన్నై, ఢిల్లీ, అహ్మ దాబాద్, పుణే, ధర్మశాల, లక్నో, ముంబై, కోల్కతా, బెంగళూరు వేదికగా ఈ మ్యాచ్లు జరగనున్నాయి. హైదరాబాద్ వేదికగా అక్టోబర్ 6, 12 తేదీల్లో పాకిస్థాన్ జట్టు క్వాలిఫయర్ జట్లతో మ్యాచ్ ఆడనుంది. ఇతర దేశాల మ్యాచ్లను కూడా షెడ్యూల్ చేశారు. హైదరాబాద్లో భారత్కు సంబంధించిన మ్యాచ్ షెడ్యూల్ చేయకపోవడంపై నగర అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని హైదరాబాద్ వేదికగా భారత్ మ్యాచ్ జరిగేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. కొందరు నెటిజన్లు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్కు సోషల్ మీడియా వేదికగా స్పెషల్ రిక్వెస్ట్ చేస్తున్నారు. 2011 వన్డే ప్రపంచకప్ సమయంలోనూ హైదరాబాద్కు అన్యాయం చేశారని, అప్పుడు కూడా భారత్ మ్యాచ్లను కేటాయించలేదని ఫ్యాన్స్ మండిపడుతున్నారు.

# వన్డే ప్రపంచకప్‌లోనూ మూడు ఫైనల్స్ పెట్టమంటావా?

## రోహిత్ శర్మకు హర్భజన్ సింగ్ చురకలు!



న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్ బెస్టాఫ్ త్రీ ఫార్మాట్లో నిర్వహించాలని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చేసిన ప్రతిపాదనపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్తో పాటు భారత దిగ్గజ ఆటగాళ్లు హర్భజన్ సింగ్, సునీల్ గవాస్కర్ కూడా రోహిత్ ప్రతిపాదనను తప్పు బట్టారు. బెస్టాఫ్ త్రీ గురించి మాట్లాడేవారు భవిష్యత్తులో బెస్ట్ ఆఫ్ ఫైవ్ ఆడించాలని డిమాండ్ చేస్తారని సునీల్ గవాస్కర్ వ్యంగ్యాస్త్రాలు సంధించగా.. వన్డే ఫైనల్ను కూడా బెస్ట్ ఆఫ్ త్రీ ఫార్మాట్లో ఆడించాలా? అని హర్భజన్ సింగ్ ప్రశ్నించాడు. 'డబ్ల్యూటీసీ ఫైనల్ను బెస్ట్ ఆఫ్ త్రీ ఫార్మాట్లో ఆడించాలంటున్న రోహిత్కు నా సూటి ప్రశ్న ఏంటంటే..? వన్డే ప్రపంచకప్ ఫైనల్లో కూడా మూడు మ్యాచ్లు ఆడించాలా? ఐపీఎల్లో కూడా ఒక ఫైనలే ఉంటుంది కదా..? ఒకవేళ ఇప్పుడు టీమిండియా స్థానంలో న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లే ఉండి ఉంటే రోహిత్ శర్మ ఈ ప్రతిపాదన చేసేవాడా? నాకు తెలిసి ఇలా మాట్లాడేవాడు కాదు. అప్పుడు ఒక్క ఫైనల్ మాత్రమే చాలు అనేవాడు. 50 ఓవర్ల ఫార్మాట్తో పాటు టెస్ట్ ఛాంపియన్షిప్లోనూ ఒకటే ఫైనల్ ఉంటుంది. టెన్నిస్, ఫుట్బాల్ వంటి మెగా ఈవెంట్లలో కూడా ఒకటే ఫైనల్ ఆడిస్తారు. ద్వైపాక్షిక సిరీస్లో బెస్టాఫ్ త్రీ కాకపోతే బెస్టాఫ్ ఫైవ్ కూడా ఆడవచ్చు. కానీ ఐసీసీ ఫైనల్ అంటే ఒక్కటే ఉండాలి. ఒక్క టెస్టు మ్యాచ్ చూసేందుకే జనాలు ఆసక్తి చూపించడం లేదు. అలాంటిది మూడు మ్యాచ్లు ఎవరు చూస్తారు?'అని హర్భజన్ సింగ్ అన్నాడు. ప్యాట్ కమిన్స్ సైతం రోహిత్ ప్రతిపాదనపై వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. 'మేం ఇప్పటికే డబ్ల్యూటీసీ ట్రోఫీని గెలుచుకున్నాం. డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ను 3 మ్యాచ్ల సిరీస్తో కాకపోతే 16 మ్యాచ్ల సిరీస్తో నిర్వహించమనండి. ఒలింపిక్స్ ఫైనల్లో కూడా ఒకే మ్యాచ్తోనే ఆటగాళ్లు పతకాలు సాధిస్తారు. 'అని కమిన్స్ చెప్పుకొచ్చాడు. అయితే డబ్ల్యూటీసీ ఫైనల్ను మూడు మ్యాచ్ల సిరీస్ ఫార్మాట్లో నిర్వహించాలనే ప్రతిపాదన రావడం ఇదే తొలిసారి కాదు. డబ్ల్యూటీసీ 2019-21 ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో టీమిండియా ఓడిన తర్వాత అప్పటి కెప్టెన్ విరాట్ కోహ్లీ, రవి శాస్త్రి ఇవే వ్యాఖ్యలు చేశారు. కానీ ఐసీసీ పట్టించుకోలేదు. ఆ దిశగా బీసీసీఐ కూడా ఒత్తిడి చేయలేదు. దాంతో అంతా మరిచిపోయారు.

# హెడ్ కోచ్‌గా అలా మాట్లాడేందుకు సిగ్గుండాలి రాహుల్!

లండన్: టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్పై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. డబ్ల్యూటీసీ ఫైనల్లో భారత ఓటమికి బ్యాటింగ్ వైఫల్యమే కారణమని రాహుల్ ద్రవిడ్ వ్యాఖ్యానించడాన్ని గవాస్కర్ తప్పుబట్టాడు.జట్టు ప్రధాన కోచ్గా ఉండి ఇంత నిర్లక్ష్యంగా ఎలా మాట్లాడుతారని మండిపడ్డాడు.టీమిండియా వైఫల్యంలో హెడ్ కోచ్గా రాహుల్ ద్రవిడ్ పాత్ర కూడా ఉందని, ఇలా మాట్లాడేందుకు సిగ్గుండాలని గవాస్కర్ ఘాటుగా విమర్శించాడు.టీమిండియా ఓటమికి బ్యాటింగ్ వైఫల్యమే కారణమని, విదేశాల్లో భారత బ్యాటర్ల యావరేజ్ తగ్గడం కొత్తేం కాదని, ఇతర జట్ల బ్యాటర్లు కూడా ఇలానే విఫలమవుతున్నారని ద్రవిడ్ తెలిపాడు. మ్యాచ్ అనంతరం గంగూలీతో మాట్లాడుతూ ద్రవిడ్ ఓటమికి గల కారణాలు వెల్లడించాడు.
'ఫైనల్ మ్యాచ్లో వెనుకబడ్డాం. ఐదు రోజుల పాటు మా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చలేకపోయాం. ఓవల్లో భారీ లక్ష్యాన్ని చేధించడం కష్టం. బౌలింగ్ నిరాశ పరిచింది. పరుగులు ధారళంగా ఇచ్చేశాం. బ్యాటింగ్లో షాట్ సెలెక్షన్ సరిగ్గా లేదు. అనుభవం ఉన్న ఆటగాళ్లు కూడా రాణించలేకపోయారు.'అని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు.అయితే ఈ వ్యాఖ్యలపై గవాస్కర్ ఫైర్ అయ్యాడు. 'ఇతర దేశాల బ్యాటర్ల యావరేజ్ మనకు ఎందుకు? టీమిండియా గురించి మాట్లాడుకుంటున్నాం. విదేశాల్లో భారత బ్యాటర్లు దారుణంగా విఫలమవుతున్నారు. ఇది జట్టు ఓటమికి కారణం అవుతోంది. విదేశాల్లో బౌలర్లు సత్తా చాటినా బ్యాటర్లు మాత్రం విఫలమవుతున్నారు. భారత్లో చెలరేగుతున్న బ్యాటర్లు.. విదేశాల్లో మాత్రం పరుగులు చేయలేకపోతున్నారు.ఈ విషయాన్ని సీరియస్గా తీసుకోవాలి. లేకుంటే టీమిండియాకు తీరని నష్టం జరుగుతోంది. విమర్శలకు ఎవరూ అతీతులు కాదు. నేను ఆడుతున్న సమయంలోనూ విమర్శలను ఎదుర్కొన్నాను. వాటిని స్వీకరించే గుణం ఉండటం చాలా ముఖ్యం. టీమిండియా తాజా ఓటమితోనైనా హెడ్ కోచ్తో పాటు డ్రెస్సింగ్ రూమ్లో మార్పు రావాలి.

## మనం సినిమా
manamcinema

## 'గూఢచారి 2' తర్వాత అటువంటి మూవీ చేస్తున్నా - అడివి శేష్

ఐదేళ్ల క్రితం రిలీజ్ అయి సూపర్ హిట్ కొట్టిన స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ గూఢచారి. అడివిశేష్ కథానాయకుడిగా రూపొందిన ఆ మూవీకి సీక్వెల్ గా ప్రస్తుతం గూఢచారి 2 తెరకెక్కుతోంది. ఇటీవల ఈ మూవీ యొక్క ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేయగా అది అందరినీ ఆకట్టుకుంది. వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ పై అందరిలో మంచి అంచనాలు ఉన్నాయి. మొదటి భాగాన్ని మించేలా మరింత అద్భుతమైన యాక్షన్ థ్రిల్లింగ్ అంశాలతో ఈ మూవీ రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీకి అడివిశేష్ స్వయంగా కథని అందిస్తున్నారు. అయితే విషయం ఏమిటంటే, ఈ మూవీ అనంతరం తాను ఒక మంచి లవ్ స్టోరీ మూవీ చేయనున్నట్లు తాజాగా తన సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ప్రేక్షకాభిమానులకు తెలిపారు హీరో అడివి శేష్. మొత్తంగా తమ అభిమాన నటుడి నుండి తదుపరి లవ్ స్టోరీ మూవీ రానుండడంతో పలువురు అడివి శేష్ అభిమానులతో పాటు ఆడియన్స్ సైతం ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా లో కామెంట్స్ చేస్తున్నారు. కాగా ఈ మూవీ గురించిన వివరాలు త్వరలో అధికారికంగా తెలియచేస్తాను అంటూ అడివిశేష్ పోస్ట్ చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.





**టాలీవుడ్ పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ హీరోగా కృతి సనన్ హీరోయిన్ గా ఓం రౌత్ దర్శకతంలో తెరకెక్కిన లేటెస్ట్ భారీ మైథలాజికల్ జానర్ మూవీ ఆదిపురుష్. టి సిరీస్ ఫిలిమ్స్, రిట్రో ఫైల్స్ సంస్థల పై అత్యంత భారీ వ్యయంతో నిర్మితం అయిన ఈ మూవీ నుండి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు అన్ని కూడా ఆడియన్స్ని ప్రభాస్ ఫ్యాన్స్ని ఎంతో ఆకట్టుకుని మూవీ పై మంచి అంచనాలు ఏర్పరిచాయి. ప్రభాస్ రాఘవగా, కృతి జానకిగా అలానే సైఫ్ ఆలీ ఖాన్ లంకేశ్ గా నటిస్తున్న ఈ మూవీ జూన్ 16న గ్రాండ్ లెవెల్లో అత్యధిక థియేటర్స్ లో విడుదల కానుంది. విషయం ఏమిటంటే, ఇప్పటికే కొందరు సినీ ప్రముఖులు ఆదిపురుష్ మూవీ యొక్క కొన్ని వేల టికెట్స్ కొనుగోలు చేసి పలువురు ఆనాథలు, వృద్ధులు, స్కూల్ విద్యార్థులకు ఉచితంగా మూవీ చూసే అవకాశం కల్పించనున్నారు. తాజాగా టాలీవుడ్ యంగ్ హీరో మంచు మనోజ్ మరియు ఆయన సతీమణి భూమా మౌనికా రెడ్డి కలిసి రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు అనాధ శరణాలయాల్లోని 2500 మంది అనాధల కోసం టికెట్లు కొనుగోలు చేసి వారికి ఉచితంగా ఆదిపురుష్ మూవీని చూసే అవకాశం కల్పిస్తున్నట్లు కొద్దిసేపటి క్రితం అధికారికంగా ప్రకటించారు. కాగా ఇది మన అందరి సినిమా అని, ఇంతగొప్ప సినిమాని అందరికీ చేరువ చేయాలనేది తమ వంతు తపన అని అన్నారు మంచు మనోజ్.**



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో ఓ మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ టైటిల్ దేవర అంటూ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. దీంతో ఈ పై మరింత హైప్ క్రియేట్ అయ్యింది. సముద్రం మధ్యలో చేతిలో గొడ్డలి పట్టుకుని సీరియస్ లుక్‌లో కనిపిస్తున్న తారక్ లుక్ అంచనాలను తారాస్థాయికి చేర్చింది. ఇక ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానా యికగా నటిస్తోంది. ఈ తో తెలుగుతెరకు పరిచయం కాబోతుంది జాన్వీ. అలాగే ఈ లో ప్రతి నాయకుడిగా బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్నారు. ఇటీవలే సెట్ లో అడుగుపెట్టారు సైఫ్.ఈ కు సంబంధించిన అప్డేట్స్ ఎప్పటికప్పుడు నెట్టింట వైరలవుతుండగా.. తాజాగా ఇప్పుడు క్రేజీ న్యూస్ ఫిల్మ్ సర్కిల్లో వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఈ లో జాన్వీ కపూర్.. విలన్ పాత్రలో నటిస్తోన్న సైఫ్ అలీఖాన్ కు సవతి కూతురిగా నటిస్తోందని తెలుస్తోంది. పైగా జాన్వీ కపూర్, ఎన్టీఆర్ పాత్రను ట్రాప్ చేయడానికి ఆమె ఓ మత్స్య కారునిగా తారక్ కు దగ్గర అవుతుందని అంటున్నారు. మరీ ఇందులో ఎంతవరకు నిజముం దనేది చూడాలి. పాన్ ఇండియా లెవల్లో భారీ బడ్జెట్‌తో ఈ ను నిర్మిస్తున్నారు. ఇక ఎప్పటినుంచో తారక్ సరసన నటించాలని కలలు కన్న జాన్వీకి వరించిన ఈ అవకాశాన్ని ఆమె సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది. అందుకు ఈ కు జాన్వీ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ఈ కోసం లెంగ్తీ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు కొరటాల. అంతేకాకుండా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. అంతేకాకుండా ఇందులో తారక్ లుక్ అదిరిపోతుందని.. పూర్తిగా మాస్ లుక్ లో కనిపించను న్నట్లు టాక్. ఆచార్య డిజాస్టర్ తర్వాత తారక్ నటిస్తోన్న కావడంతో ఈసారి ఎలాగైనా హిట్టు కొట్టాలని భారీగానే ప్లాన్ చేస్తున్నారట కొరటాల.

## సైఫ్ అలీఖాన్ కూతురిగా జాన్వీ కపూర్ ?

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.